వరంగల్ వార్త



వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు


మంగళవారం 10, సెప్టెంబర్ 2024 | 16 పేజీలు


## అర్హత కలిగిన రైతులు ఎవరూ కూడా అధైర్యపడవద్దు..



16లో.. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

# ఓరుగల్లులో గల్లంతైన వందలాది చెరువులు



2లో..

- బీఆర్ఎస్ పదేండ్ల ఏలుబడిలో గుట్టలు, దేవాదాయ శాఖ భూములు, అసైన్డ్ భూములు స్వాహా
- అర్బన్‌లో సుమారు 200 చెరువులు, రూరల్‌లో 500కు పైగా గొలుసు కట్టు చెరువులు
- హైడ్రాను కోరుకుంటున్న ఓరుగల్లు ప్రజలు

**హన్మకొండ జిల్లాబ్యూరో- ప్రభాతవార్త:** గత బీఆర్ఎస్ పదేండ్ల ఏలుబడిలో తెలంగాణ రాష్ట్ర రాజదాని హైదరాబాద్ నగరంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న జిల్లా కేంద్రాలలో సహజ వనరులు విధ్వంసంతో పాటు వందల ఎకరాల భూములు కబ్జాదారుల చేతుల్లో మాయమైనాయని అక్రమ నిర్మాణాలతో పాటు చెరువులను, గుట్టలను దేవాదాయ శాఖ పరిధిలో ఉన్న భూములను గులాబీ లీడర్లు కాజేశారన్న ఆరోపణలు ఉన్నాయి.



## ప్రజాకవి కాళోజీ స్ఫూర్తి ప్రధాయులు

2లో..

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

**ములుగు జిల్లా, ప్రభాతవార్త :** సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కాళోజీ చిత్రపటానికి, పూల మాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రజాకవి కాళోజీ స్ఫూర్తి ప్రదాయులని, వారి రచనలు అనేక మందిని చైతన్యం వైపు నడిపించాయని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలను చైతన్యపరిచే విధంగా కాళోజీ అనేక రచనలు చేసారని, తెలంగాణ భాషయాసను వ్యాప్తి చెందే విధంగా ఆయన రచనలు ఉండేవని గుర్తు చేసారు.



16లో..

### భారీ వర్షాల నేపథ్యంలో పకడ్బందీ చర్యలు తీసుకోవాలి

జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

**మహబూబాబాద్, సెప్టెంబర్9, ప్రభాతవార్త** రానున్న రోజుల్లో భారీ వర్షాలు పడే సూచనలు ఉన్నందున ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని మహబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం మండలంలోని కంబాలపల్లి చెరువు మత్తడి..



16లో..

### సమస్యల సత్వర పరిష్కారానికి అధికారులు కృషిచేయాలి : కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** ప్రజావాణిలో అర్జీదారుల నుంచి వచ్చిన వివిధ సమస్యలను సత్వర పరిష్కారానికి అధికారులు కృషిచేయాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా ఆదేశించారు. సోమవారం జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో భాగంగా...



### ప్రభుత్వ యంత్రాంగం వరద పరిస్థితులను పర్యవేక్షణ చేయాలి..



16లో..

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహూల్ శర్మ

# ఓరుగల్లులో గల్లంతైన వందలాది చెరువులు

మొదటి పేజీ తరువాయి

ముఖ్యంగా హైదరాబాద్ రాష్ట్ర రాజదాని తర్వాత రెండో రాజదానిగా పిలువబడుతున్న ఓరుగల్లు నగరంతో పాటు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా భూముల ధరలు పెరగడంతో ఓరుగల్లులోని విలువైన భూములపై కబ్జాదారులు కన్నేసి మానం చేశారన్న ఆరోపణలు ఉన్నాయి ముఖ్యంగా ఓరుగల్లు మహానగర పరిధిలో సుమారు 200 చెరువులు, కుంటలు ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. ఓరుగల్లు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కాకతీయులు నిర్మించిన గొలుసుకట్టు చెరువులతో పాటు దేవాదాయ శాఖ పరిధిలో ఉన్న భూములు, గుట్టలను అసైన్డ్ ప్రభుత్వ భూములను సైతం గత బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేల, మంత్రుల అనుచరులు రెవిన్యూ అధికారుల సహకారంతో కబ్జా చేశారని, ఓరుగల్లు నగరంలోని అక్రమ నిర్మాణాలను తొలగించడానికి హైడ్రాలాంటి సంస్థను ఓరుగల్లు ఉమ్మడి జిల్లా ప్రజలు కోరుతున్న తరుణంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హైడ్రా తరహా సంస్థను ఓరుగల్లులో సైతం ఏర్పాటు చేయుటకు తెలంగాణ సర్కార్ సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఓరుగల్లు ఉమ్మడి జిల్లాకు చెందిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, మంత్రులు, ఇటీవలనే తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి ఓరుగల్లు చెరువుల కబ్జాల విషయం, నగరంలోని నాలాల అక్రమణ, అక్రమ నిర్మాణాలపై సీఎంకు ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. నాటి కాకతీయులు నిర్మించిన ఓరుగల్లు ఉమ్మడి జిల్లాలో గ్రామాలలోని చెరువులను సైతం బిఆర్ఎస్ ప్రభుత్వ పెద్దల సహకారంతో బినామీ పేర్లపైన రెవిన్యూ రికార్డులో తమ పేర్లను నమోదు చేసుకున్నట్లు తెలుస్తోంది. గ్రామ కంట్ల భూములను గుట్టలను సైతం మండల నియోజకవర్గ గులాబీ లీడర్లు కబ్జాచేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఓరుగల్లు హన్మకొండ జిల్లాల పరిధిలోని వందలాది చెరువులను అక్రమించుకున్నారని, దరణి ద్వారా , సాదాబైనామా ద్వారా భూకబ్జాదారులు ఆక్రమించినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా ఓరుగల్లు నగర పరిసర ప్రాంతాలలోని నగర శివార్లలోని విలీన గ్రామాలలో ఒక ఎకరా భూమికి మూడు కోట్ల నుండి నాలుగు కోట్ల రూపాయలు పలుకుతుండటంతో కాజిపేట, వరంగల్, హన్మకొండ, ట్రైసిటి పరిధిలోని దేవాదాయ శాఖ పరిధిలోని భూములను, గుట్ట భూములను సైతం కబ్జాదారులు గుట్టుక్కున మింగేశారని, దేవుని మాన్యాల క్రింద ఉన్న భూములను సైతం కబ్జాకోరులు వదల లేదని, అనేక భూములు ఆక్రమణకు గురయ్యాయని విలీన గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా వర్దన్నపేట నియోజకవర్గ పరిధిలోని హసన్‌పర్తి,కాజిపేట, ధర్మసాగర్, వేలేరు, దామెర, ఆత్మకూరు, గీసుగొండ, సంగెం, పరకాల, కిలో వరంగల్, ఐనవోలు, నడికూడ, ఎలకతూర్తి, బీమదేవరపల్లి ఆయా మండలాల పరిధిలోని వందలాది చెరవులు ఆక్రమణకు గురయ్యాయి. ప్రభుత్వ అసైన్డ్ భూములను ఆక్రమించుకొని సర్వే నెంబర్లను మార్చి కొంత ప్రైవేటు భూములను పట్టా భూములను కొనుగోలు చేసి వెంచర్లుగా మార్చి ప్లాట్లుగా అమ్మి కోట్ల రూపాయలను కొల్లగొట్టారని ఈ కబ్జాదారులంతా మంత్రుల, మాజీ ఎమ్మెల్యేల బినామీలేనని ఓరుగల్లు ప్రజలు బాహాటంగా చర్చించుకున్న సంఘటనలు కోకొల్లలు, కాగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో భూకబ్జాలు, సెటిల్మెంట్లు, పంచాయతీలు చేసిన నేతలే మళ్లీ కాంగ్రెస్‌లో చేరి గత పది నెలల నుండి అధికార కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలను అడ్డం పెట్టుకొని ఊసరవెల్లిలో రంగులు మార్చిన పార్టీ జెండాలు మార్చిన ప్రస్తుత కాంగ్రెస్ నేతలుగా చలామణి అవుతున్న వాల్లే మల్ల నగరంలో భూకబ్జాలకు యత్నిస్తున్నట్లు తెలుస్తోంది. గతంలో చేసిన భూకబ్జాలకు కాపాడుకోవడానికి అడుగులు వేస్తున్న నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం రేవంత్‌రెడ్డి హైడ్రా సంస్థను ఏర్పాటు చేయడం అన్ని జిల్లాలకు విస్తరిస్తామని సీఎం ఇటీవల ప్రకటించడంతో భూకబ్జాదారుల్లో వణుకు మొదలైంది. ఏదేమైనా ఓరుగల్లుకు హైడ్రా ఏర్పాటుపై ప్రభుత్వం కసరత్తు చేస్తుండటం శుభ పరిణామమని, హైడ్రాను ఏర్పాటు చేసి కాకతీయులు నిర్మించిన గొలుసు కట్టు భూములను కాపాడాలని, వివిధ గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ, దేవాదాయ, అసైన్డ్ భూములను కాపాడాలని ఓరుగల్లు ఉమ్మడి జిల్లా ప్రజలు సీఎం రేవంత్‌రెడ్డిని కోరుతున్నారు.

# అత్తింటి వేధింపులు తాళలేక వివాహిత ఆత్మహత్య.. కేసు నమోదు

**పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త**



వరంగల్ మండలంలోని పైడిపల్లి గ్రామానికి చెందిన రావిరాకుల నిరంజన్‌తో ఐదు సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వీరికి ఇద్దరు పిల్లలు ఒక పాప, బాబు ఉన్నారు. పెళ్లయిన తర్వాత నుంచి భర్త, అత్తమామలు కట్నం తీసుకు రమ్మని వేధించే వారు. ఈ క్రమంలో పెద్దమనుషుల సమక్షంలో పలుమార్లు పంచాయతీ జరిగినా భర్త నిరంజన్ వినకుండా వేధించడం మానకపోయే సరికి ఈనెల 5న స్వాతి గడ్డిమందు తాగడంతో కుటుంబ సభ్యులు ఎంజిఎం తరలించారు. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి సోమవారం మృతి చెందింది. ఆమె తల్లి తలకోట్ల యశోద ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎనుమాముల ఇన్స్ పెక్టర్ ఎ.రాఘవేందర్ తెలిపారు.

# గ్రామ గ్రామాన ఎంసిపిఐయు పార్టీని బలోపేతం చేయాలి



**దుగ్గొండి, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త**

గ్రామ గ్రామాన ఎంసిపిఐయు పార్టీని బలోపేతం చేసే విధంగా ప్రతి కార్యకర్త సైనికుడిలా నిరంతరం పాటుపడాలని ఎంసిపిఐయు కేంద్ర కమిటీ సభ్యులు గోనె కుమారస్వామి అన్నారు. మండలంలోని అడవిరంగాపురం గ్రామంలో సోమవారం సింగతి రాజమల్లు ఆరో వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ముందుగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే మద్దికాయల ఓంకార్ పేద ప్రజల కోసం నిరంతరం శ్రమించాడన్నారు. నిజాం రజాకారుల పటేల్ పట్వారీల దురాకార పోకడలను వ్యతిరేకిస్తూ ప్రజలను చైతన్య పరిచి ప్రజా ఉద్యమాల్లో కీలక పాత్ర పోషించారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్, రాష్ట్ర జిల్లా నాయకులు నాగెల్లి కొమురయ్య, నాయకులు నర్ర ప్రతాప్, కుసుంబ బాబురావు, కన్నెం వెంకన్న, వంగాల రాగసుధ, కనకం సంధ్య, రాజసాహెబ్, రాజమొగిళి, సదానందం, మల్లికార్జున్, జగదీశ్వర్, ఇస్మాయిల్, జన్ను రమేష్, నగేష్, వెంకటయ్య, సాంబయ్య, బుడిమె సురేందర్, కిరణ్ పాల్గొన్నారు.

# సీఎస్ఐ పాఠశాలను సందర్శించిన తహసిల్దార్

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

దుమ్ముగూడెం మండలంలోని లక్ష్మీనగరం గ్రామంలో ఉన్న సీఎస్ఐ ప్రాథమిక పాఠశాలను దుమ్ముగూడెం తహసిల్దార్ ఎం.అశోక్‌కుమార్ సోమవారం సందర్శించి పాఠశాల పరిసరాలను పరిశీలించారు. గత రెండు నెలలుగా సీఎస్ఐ పాఠశాల మూతపడడంతో పత్రికలో వచ్చిన కథనాలు గ్రామస్తులు, జిల్లా కలెక్టర్‌కు చేసుకున్న విజ్ఞప్తుల మేరకు సీఎస్ఐ పాఠశాలను జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్ ఆదేశాలతో పునఃప్రారంభించారు. కాగా పాఠశాలలో మౌళిక సదుపాయాలు సరిగా లేకపోవడం, పాఠశాల ఆవరణలో చెత్తా చెదారం, వర్షం వస్తే బురదమయంగా ఉండడంతో స్థానిక యువత తహసిల్దార్ దృష్టికి తీసుకుని వెళ్ళారు. దీంతో తహసిల్దార్ అశోక్‌కుమార్ గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి పాఠశాల ఆవరణను పరిశీలించారు. పాఠశాలను ఆవరణలో బురద లేకుండా గ్రావెల్ తోలుటకు సహకరిస్తామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. గ్రామస్తులు, యువకులు, పాఠశాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకుని, సక్రమంగా పాఠశాల నడిచేలా బాధ్యత తీసుకోవాలని, పేద విద్యార్థులు చదువుకునే పాఠశాల ఇకపై మూతపడకూడదని ఆయన గ్రామస్తులకు తెలిపారు. ఈ సందర్భంగా తహసిల్దార్ సూచనల మేరకు అనేకమంది గ్రామస్తులు, ట్రాక్టర్ యజమానులు స్పందించి పాఠశాల ఆవరణ బురదమయం లేకుండా గ్రావెల్ తోలుటకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు.



## ప్రజాకవి కాళోజీ

# స్పూర్తి ప్రధాయులు

మొదటి పేజీ తరువాయి

రాష్ట్ర సాధన ఉద్యమ సమయంలో కాళోజీ రచనలు ఎంతో దోహదపడ్డాయని, తెలంగాణ ప్రజల ప్రతీ ఉద్యమం యొక్క ప్రతిధ్వనిగా కాళోజిని కొనియాడతారని రాజకీయ చైతన్యాల సమాహారమని అన్నారు. తెలంగాణ ఉద్యమాన్ని నడిపిన ప్రజావాదిగా ఆయన గుర్తింపు సాధించుకున్నారని, ప్రజల ప్రతి పోరాటంలో సాహిత్యపరమైన సహకారం అందించారని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి దరఖాస్తును సత్వరమే పరిష్కరించాలి.. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి అధిక ప్రాధాన్యం ఇచ్చి సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అధికారులను ఆదేశించారు.

కలెక్టర్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్. మహేందర్ జి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జ్ సంపత్‌రావులతో కలసి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి, ప్రజాదర్బార్‌కు సంబంధించిన దరఖాస్తులను నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. ఆయా శాఖ అధికారులు ఎప్పటికప్పుడు వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తూ పరిష్కరించాలని పేర్కొన్నారు. వారం వారం వస్తున్న దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వివిధ కార్యాలయాలకు సంబంధించిన 21 దరఖాస్తులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు.

జిల్లాలో ఇప్పటి వరకు పెండింగ్‌లో ఉన్న ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారం అంశంపై శాఖలు, మండలాల వారీగా కలెక్టర్ సమీక్షించారు. ప్రతి మండలంలో పెండింగ్లో ఉన్న సమస్యలు, వాటికి గల కారణాలు, పరిష్కరించేందుకు సిద్దం చేసుకున్న ప్రణాళిక వివరాలను కలెక్టర్ తెలుసుకొని అధికారులకు పలు సూచనలు చేశారు. పెండింగ్ దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, డిఎం అండ్ హెచ్ఓ అప్పయ్య, డిసిఓ సర్దార్ సింగ్, ఎస్సీ కార్పొరేషన్ ఈడి తుల రవి, డి డబ్లుఓ స్వర్ణలత, లెనినా సిపిఓ ప్రకాష్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే ముఖ్య అనుచరుడిపై కేసు నమోదు

**పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, ప్రభాతవార్త**



వరంగల్ తూర్పు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే నన్నపునేనం నరేందర్ ప్రధాన అనుచరుడు మోడం ప్రవీణ్‌పై మిల్స్ కాలనీ ఠాణాలో పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళ్లితే.. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కూడా మాజీ డైరెక్టర్‌గా అలాగే మాజీ ఎమ్మెల్యే నరేందర్ ప్రధాన అనుచరుడిగా మోడం ప్రవీణ్ పేరు గడించారు. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను కొంతమందికి ఆశలు చూపించారని, అందులో భాగంగా వరంగల్ తూర్పులో డబుల్ బెడ్‌రూం ఇండ్లు, వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌లో జవాన్‌గా ఉద్యోగం ఇప్పిస్తానని రాంబాబు అనే వ్యక్తి దగ్గర ఐదు లక్షలు తీసుకున్నట్టు బాధితుడు మిల్స్ కాలనీ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అటు డబుల్ బెడ్‌రూం ఇండ్ల, ఇటు ఉద్యోగం రాకపోయేసరికి మోసపోయానని గ్రహించిన రాంబాబు తన డబ్బులు ఇవ్వాలని అడగ్గా ప్రవీణ్ చంపుతానని బెదిరించినట్టు బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అతని ఫిర్యాదు మేరకు మిల్స్ కాలనీ పోలీసులు 318 (4), 115 (2), 296, 351 (2) భారత న్యాయ సంహిత సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్టుగా సమాచారం.

ఈ లెక్కన చూసుకుంటే గత అసెంబ్లీ ఎన్నికల ముందు మాజీ ఎమ్మెల్యే పేరును వాడుకుని వరంగల్ తూర్పు నియోజకవర్గంలో కొంతమంది స్థానిక ప్రజాప్రతినిధుల నుంచి డివిజన్ నాయకుల వరకు ప్రభుత్వం ద్వారా ప్రజలకు అందే అనేక సంక్షేమ పథకాలను ఇప్పిస్తామంటూ వారి డివిజన్లలో ప్రజల వద్ద పెద్ద మొత్తంలో పైసలు దండుకున్నారని బాధితులు బహిరంగంగా చెప్పుకుంటున్నారు. కాని ఎవరు అధికార పక్షమో ఎవరు ప్రతిపక్షమో తెలియక బాధితులు ఎవరికి చెప్పుకోలేక లోలోపల మదన పడుతున్నారని తెలుస్తోంది.

# సావిత్రమ్మ మృతి మహిళా ఉద్యమానికి తీరని లోటు

**-ఎమ్మెల్యే మురళీనాయక్**

*మహబూబాబాద్,సెప్టెంబర్9,ప్రభాతవార్త*



సమాజంలో అన్యాయానికి గురైన మహిళలకు అండదండగా నిలిచిన సూర్ణపు సావిత్రమ్మ మరణం సిపియం పార్టీకి, మహిళా ఉద్యమానికి తీరని లోటని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ అన్నారు. సోమవారం వారి సంతాప సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సావిత్రమ్మ మృతి మహిళా లోకానికి తీరని లోటని, వారి కుటుంబంతో తమకు రెండు దశాబ్దాల అనుబంధం ఉందని గుర్తుచేసుకున్నారు. మున్సిపల్ పరిపాలన వ్యవహారంలో సలహాలు, సూచనలు ఇవ్వడంలో సోమయ్య కుటుంబం ముందుండెదన్నారు. తనకు ఎంతో సాన్నిహిత్యంగా ఉన్న ఆ కుటుంబానికి చేదోడువాదోడుగా ఉంటానన్నారు. సూర్నపు సోమయ్య గుండె నిబ్బరం చేసుకోవాలని తాము ఎల్లప్పుడు అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. సిపియం కేంద్రకమిటీ సభ్యుడు జి.నాగయ్య మాట్లాడుతూ మనుషుల చావు అనివార్యం అయినప్పటికీ సావిత్రమ్మ మృతి అనేకమంది ప్రజలను తీవ్రంగా కలచివేసిందన్నారు. పార్టీ పోరాటాల్లో మహిళలకు అండగా నిలుస్తూ ఉద్యమాల్లో తనను భాగస్వామ్యం చేయాలని ప్రతినిత్యం పార్టీలో చర్చించేదన్నారు. పార్టీ అన్నా, ప్రజా పోరాటాలు అన్నా ఆమెకు ఎనలేని గౌరవం అన్నారు. సావిత్రమ్మ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి, సంతాపం, జోహార్లు అర్పించారు. కాగా అంతిమ యాత్రలో సాదుల శ్రీనివాస్, రాజ్యలక్ష్మి, కవిత, ప్రమీల, సైలాబ్‌బాబు, చుక్కయ్య, రత్నమాల, ఉప్పలయ్య, ఆకుల రాజు, రాజన్న, అలువాల వీరన్న, శ్రీనివాస్, వెంకన్న, సీతారాంనాయక్, రాజమౌళి, రామ్మూర్తి, మహేష్, ఉపేందర్, కోటయ్య, హరినాయక్, అశోక్, రాజన్న వివిధ మండలాల సిపియం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో పేరుకపోయిన సమస్యలు పరిష్కరించాలి

**-ఎమ్మెల్యేను కలిసిన సీపీఎం ప్రతినిధి బృందం**

*పాలకుర్తి, సెప్టెంబరు 9 ప్రభాతవార్త :*



పాలకుర్తి నియోజకవర్గంలో పేరుకపోయిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్వినిరెడ్డిని సీపీఎం ప్రతినిధి బృందం సభ్యులు, సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య కోరారు. సోమవారం ఎమ్మెల్యేను స్వగృహంలో కలిసి పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. మండలకేంద్రంలో ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాల నిర్మించాలని, మంచుప్పులలో డబుల్‌బెడ్‌రూం ఇండ్లలో ఉన్నవారికి తాగునీటి సమస్య, కరెంటు సమస్య ఉందని తెలియచేశారు. అదేవిధంగా మండలంలోని తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ వర్ధంతికి రావాలని కోరారు. రిజర్వాయర్ పనులు పెండింగ్‌లో ఉన్నాయని రైతులు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే పూర్తి చేయాలని, అదేవిధంగా డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణం పనులు వెంటనే పూర్తిచేసి పేదలందరికి ఇవ్వాలని తెలిపారు.

## పీసీసీ చీఫ్‌ను కలిసిన యూత్‌కాంగ్రెస్‌నాయకులు

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

నూతనంగా టీపీసీసీ చీఫ్‌గా ఎన్నికైన బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్‌ను సోమవారం హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో ఉమ్మడి వరంగల్ జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈకార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కీసర దిలీప్‌రెడ్డి, ఉమ్మడి వరంగల్‌జిల్లా ఎన్ఎస్‌యుఐ మాజీ అధ్యక్షుడు బోనాసి క్రాంతికుమార్, ఎన్ఎస్‌యుఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మహేష్, రఘునాథపల్లి మండల అధ్యక్షులు కొమ్మగల రాకేష్, మండల యూత్‌కాంగ్రెస్ అధ్యక్షుడు గొల్లూరి పృథ్వి, లింగాలఘణపురం యూత్‌కాంగ్రెస్ అధ్యక్షుడు చీటకోరు సంపత్, స్టేషన్‌ఘన్‌పూర్ యూత్‌నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, లక్కిరెడ్డి ప్రశాంత్‌రెడ్డి, మహ్మద్ అబ్బాస్, విజయ డైరీ చైర్మన్ రాగం నారాయణ, జానీ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## లయన్స్‌క్లబ్ అధ్యక్షులుగా గంగం సతీష్‌రెడ్డి

*బచ్చన్నపేట, సెప్టెంబరు 9 ప్రభాతవార్త :*



బచ్చన్నపేట మండల లయన్స్‌క్లబ్ నూతన అధ్యక్షులుగా గంగం సతీష్‌రెడ్డి నియామకమయ్యారు. ఈసందర్భంగా నూతనంగా ఎన్నికైన సతీష్‌రెడ్డి మాట్లాడుతూ మండల లయన్స్‌క్లబ్ ఏర్పడిన కొన్ని సంవత్సరాల నుంచి అనేక సేవాకార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పెన్నులు, బ్యాగ్‌లు, పరీక్ష కిట్‌లు అందించడం, షుగర్ వ్యాధులకు టెస్టులను ఉచితంగా అందించడం, వృద్ధులకు చలికాలంలో దుప్పట్లు పంపిణీచేయడం, రక్తదాన శిబిరాలు, మెడికల్ వైద్యశిబిరాలు, నిరుపేదలకు ఆర్థికసాయం అందించడం లాంటి సేవాకార్యక్రమాలు అందించడమే లక్ష్యంగా లయన్స్‌క్లబ్ పనిచేస్తుందన్నారు. లయన్స్‌క్లబ్ ఆర్థిక లక్ష్యంగా సేవా కార్యక్రమాలు లక్ష్యంగా తమవంతు కృషిచేస్తామని వెల్లడించారు. కార్యక్రమంలో క్లబ్ నాయకులు కన్నాపరుశరాములు, బేజాడి సిద్దులు, నరెడ్ల బాల్‌రెడ్డి, ఆంజనేయులు, పులిగిల్ల పూర్ణచందర్, రవీందర్‌రెడ్డి, ముసినిరాజు, జిల్లారాజయ్య, మేకల రాంరెడ్డి, నరోత్తంరెడ్డి, సిద్ధి మల్లయ్య, మల్లేశం, మదన్, పలువురు సభ్యులు పాల్గొన్నారు.


## వరదబాధితులకు 10క్వింటాళ్ళ బియ్యం అందజేత

*గార్ల, సెప్టెంబర్9 ప్రభాతవార్త:*




ఇటీవల ఎడతెరిపి లేకుండా కురిసిన, కురుస్తున్న భారివర్షాలకు వరదతాకిడిలో సర్వం కోల్పోయిన ఖమ్మం పట్టణం లోని వరదబాధితులకు గార్ల ఫ్రెండ్స్ గ్రూప్ ఆద్వర్యంలో 10క్వింటాళ్ళ బియ్యంను అందజేయడానికి బయలుదేరారు. సోమవారం ఫ్రెండ్స్ గ్రూపు ఆద్వర్యంలో దాతల ద్వారా 10క్వింటాళ్ళ బియ్యంను సేకరించి ఖమ్మం పట్టణంలోని వరద బాధితులకు అందజేసినట్లు ఫ్రెండ్స్ గ్రూపు తెలిపింది. రాష్ట్రంలో వరదతాకిడికి గురైన కుటుంబాలకు ప్రభుత్వం నిత్యవసర వస్తువులు, దుస్తులు అందించడంతో పాటు ఆర్థికంగా చేయూత అందించి అండగా నిలవాలని వారు కోరారు. వరదబాధితులను ఆదుకోవడానికి దాతలు ముందుకు రావాలని కోరారు. వరదబాధితులను ఆదుకోవడాన్ని పలువురు అభినందించారు. ఫ్రెండ్స్ గ్రూపు సభ్యులు ఎండి షబ్బీర్‌ఖాన్, షేక్ అబ్జల్, ఆగాల రాములు, విజయసాయి, నరేష్‌రెడ్డి, అఖిల్, సద్దాం, మహరాజ్. సహకరించిన దాతలు సొసైటి ఉపాధ్యక్షులు మాజీసర్పంచ్ గంగావత్ లక్ష్మణ్‌నాయక్, ఫ్రూట్‌డిస్టిబూటర్ రహీంఖాన్, సైకిల్‌షాపు షఫియుద్దిన్, హత్తీరాంనాయక్, పర్చూరి కుటుంబరావు, రావూక ఆకాష్‌జైన్, పుల్లఖండం వేణుమాదవ్, ఆగాల రామయ్య, మూడ్ నందులాల్, మూడ్‌హరి, చిన్న, పుష్పఎలక్ట్రానిక్ మెరుగు దుర్గాప్రసాద్, వినాయక ఎంటర్‌ప్రైజెస్ పసుపులేటి వినయ్, తదితరులున్నారు.

# నేరాలు-దారుణాలు



## అనారోగ్య కారణాలతో ఒకరి మృతి

*భూపాలపల్లి, సెప్టెంబర్09, ప్రభాతవార్త*



భూపాలపల్లి పట్టణంలోని సుభాస్‌కాలనీకి చెందిన గుజ్జ రమేష్(54) అనారోగ్య కారణాలతో ఆదివారం రాత్రి మృతి చెందినట్లు సీఐ నరేష్‌కుమార్ తెలిపారు. పట్టణంలోని సుభాస్‌కాలనీలో నివాసం ఉంటున్న గుజ్జ రమేష్ టైలర్ వృత్తిని చేపట్టగా గత ఐదు మాసాల క్రితం తన పెద్ద కుమారుడు క్రాంతి అనారోగ్యంతో చనిపోవటం జరిగిందన్నారు. అట్టి భాదను మనసులో పెట్టుకొని గత కొన్ని నెలలుగా మద్యానికి బానిసై విపరీతంగా మద్యం తాగుతూ సరిగా బోజనం చేయకుండా ఆదివారం రాత్రి ప్రభుత్వ డిగ్రీ కాలేజి సమీపంలోని స్ట్రీట్ వెండర్ షాపు వద్ద చనిపోవటం జరిగిందన్నారు. ఈ మేరకు మృతుని కుమారుడు రాజేష్ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఉపాధ్యాయులకు అండగా పీఆర్టీయూటీఎస్

*తొర్రూరు,సెప్టెంబర్ 09,ప్రభాతవార్త*

ఉపాధ్యాయులకు అండగా పీఆర్టీయూటిఎస్ ఉంటుందని జిల్లా పీఆర్‌టీయు ప్రధాన కార్యదర్శి మిరియాల సతీష్ రెడ్డి అన్నారు.సోమవారం మండలంలోని అరిపిరాల పాఠశాలలో పీఆర్‌టీయు తొర్రూరు మండల సభ్యత్వ నమోదు ను ప్రారంభించారు.ఈ సందర్భంగా సతీష్‌రెడ్డి మాట్లాడుతూ సంఘం ద్వారానే ఉపాధ్యాయుల సమస్యలు తీరుతాయని,అతి త్వరలోనే ఉపాధ్యాయులకు సర్వీస్ రూల్స్ సాధించి ఎంఈవో,జేఎల్ తదితర పోస్టులలో ప్రమోషన్లు సాధించుకోవచ్చు అన్నారు.దసరా కానుకగా రెండు డీఏలను విడుదల చేస్తూ మంచి ఫిట్మెంట్లో పీఆర్సీ సాధించడానికి ముందున్నామన్నారు.రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికలలో పీఆర్టీయూకు సంబందించిన అభ్యర్థులను గెలిపించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు జినుగ విప్లవ్ రెడిడ,పులి ముత్తిలింగం,రాష్ట్ర బాధ్యులు ఎం.లింగమూర్తి,జిల్లా బాధ్యులు జి.శ్రీనివాస్,మరియు మండల నాయకులు ఎన్.రాజేందర్,సునీల్ కుమార్, రవీందర్, రంజాన్,కె.రాంమ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## సాంఘిక సంక్షేమ కళాశాలలో పిడి పర్యటన

*ఇనుగుర్తి,సెప్టెంబర్ 9, ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ కళాశాలలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం డిఆర్‌డిఏ పిడి మదుసూదన్‌రాజు పర్యటించి,రికార్డులను పరిశీలించి శానిటేషన్,పారిశుద్ధ్యం తదితర విషయాలను ప్రిన్సిపాల్ జయశ్రీని అడిగి తెలుసుకున్నారు.అనంతరం మండల కేంద్రంలోని బజారులను పరిశీలించి ముత్యాలమ్మ తల్లి ఆలయం వద్ద డా.సురేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్య శిభిరాన్ని పరిశీలించి,ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న నేపధ్యంలో తగు జాగ్రత్తలు తీసుకొవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ దామోదర్,ఎంపిడిఓ ఉదయశ్రీ,ఎంపిఓ హరిప్రసాద్,జిపి కార్యదర్శి లక్ష్మీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామిక పందాలో విప్లవాన్ని సాదించిన వ్యక్తి మావో

*దంతాలపల్లి,సెప్టెంబర్ 9, ప్రభాతవార్త*

ప్రజాస్వామిక పందాలో విప్లవాన్ని సాదించిన వ్యక్తి మావో అని,ఆయన ఆశయాలు మరువలేనివని కామ్రేడ్లు లింగన్న,యాకన్న అన్నారు.సోమవారం మావో 48వ వర్ధంతిని పురస్కరించుకుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళ్ళర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...కామ్రేడ్ మావో జెండాగ్ బాటలో భారతదేశంలో సమసమాజ స్ధాపనకై ముందకు రావాలని పిలుపునిచ్చారు.మోడీ ప్రభుత్వం వివిద సంస్కరణల పేరుతో ప్రజలైన,కార్మికులు,రైతుల పైన చేస్తున్న దాడికి వ్యతిరేఖంగా ఉద్యమించాలన్నారు.ఈ కార్యక్రమంలో వంశీ,బన్ని,రాజు,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేస్తుంది

**-తెలంగాణ రాష్ట్ర టీచర్ ఫెడరేషన్**

**రాష్ట్ర అధ్యక్షులు కటకం రమేష్**

*కాటారం, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త*



కాంగ్రెస్ ప్రభుత్వ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలకు పెద్దపీట వేస్తుందని, ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల పరిష్కారానికి వివిధ కమిటీలు, కమీషన్‌ల ద్వారా సమస్య పరిష్కారానికి చేస్తున్న చర్యలకు తెలంగాణ రాష్ట్ర టీచర్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు కటకం రమేష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. క్షేత్రస్థాయి సమస్యలు తెలుసుకోవడంలో భాగంగా కాటారం, మహాదేవపూర్ మండలాలలోని వివిధ పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయులతో మాట్లాడారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో విద్యాసంస్కరణల కమిటీ ఏర్పడడం ప్రభుత్వ చర్యలకు మరింత ఊతమిచ్చిందని పేర్కొన్నారు. 317బాధితుల పక్షాన కమిటీ సభ్యులుగా స్థానికులకు, స్పౌజ్ ఉపాధ్యాయులకు మంత్రివర్యులు హామీ ఇచ్చారని, త్వరలో ఉపాధ్యాయ సమస్యలన్నీ తీరుతాయని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. 25వేల పదోన్నతులు దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న బదిలీలు చేసిన ప్రభుత్వం, అదే స్ఫూర్తితో సర్వీసుల సమస్య పరిష్కరించి ప్రాథమిక పాఠశాల విద్యను కాపాడాలన్నారు. మండల విద్యాధికారులు లేని వ్యవస్థ, ప్రాథమిక పాఠశాలల గొడ్డలి పెట్టని పేర్కొన్నారు. ప్రాథమిక విద్యను బలోపేతం చేసి సర్వీసు రూల్స్ సమస్య గాడిలోపడుతుందని, చివరిగా ఉన్న స్థానం మొదటి స్థానానికి వస్తుందని, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరుగుతుందని, అందుకు అణుగుణంగా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. సమాజిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పెండం మధుసూదన్, కూచనపల్లి రవీందర్ ఆధ్వర్యంలో పర్యటన జరిగినట్లు పేర్కొన్నారు. సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బండ రాజిరెడ్డి, నామని శంకర్, జిల్లా కార్యవర్గ సభ్యులు హట్కర్ సమ్మయ్య, పరంసింగ్, అనిల్ నాయక్, బెజగం సతీష్, మనోజ్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.




**కాటారం,కాళేశ్వరం, మల్హర్‌రావు, మహాముత్తారం**

## పీసీసీ అధ్యక్షుడిని కలిసిన నాయకులు

*మొగుళ్లపల్లి, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త*



ఇటీవల రాష్ట్ర నూతన పీసీసీ అధ్యక్షుడిగా నియిమితులైన బొమ్మగాని మహేష్ కుమార్ గౌడ్‌ను మండలానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు సోమవారం హైదరాబాద్‌లోని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయనను కలిసిన వారిలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఎర్రబెల్లి పున్నం చందర్ రావు, పెద్ద కోమటిపల్లి మాజీ సర్పంచ్ మంద సునీల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఘనంగా మాతృభాష దినోత్సవ వేడుకలు

*కాటారం, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త*



కాటారం మండలకేంద్రంలోని గిరిజన బాలుర గురుకుల కళశాలలో సోమవారం ఘనంగా మాతృభాష దినోత్స వ వేడుకలను నిర్వహించారు. ఈసందర్భంగా కాళోజి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కళశాల కళశాల ప్రిన్సిపాల్ బట్టు.లాల్ మాట్లాడుతూ..కాళోజి నారాయణ రావు గొప్పతనాన్ని, జీవిత విశేషాలను తెలియజేశారు. వైస్ ప్రిన్సిపాల్ హెచ్ రాజేందర్, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ ఏ.మాధవి, తెలుగు ఉపాధ్యాయులు ఎం. వెంకటయ్య, వి.సంపత్, జె.వంశీకృష్ణ, ఎస్ సమ్మక్క, తదితరులు పాల్గొన్నారు.

## తమలపాకులతో వినాయకుడు

**-భక్తిని చాటుకున్న మహిళా**

*కాళేశ్వరం, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం కాళేశ్వరం గ్రామ పరిధిలో వాడవాడలో వినాయక విగ్రహ ప్రతిష్టలతో భక్తిశ్రద్ధలు, భజనలతో కలకలలాడుతున్నాయి. నవరాత్రులలో భాగంగా గ్రామానికి చెందిన చెమ్మాల మధుప్రియ తమలపాకులతో అచ్చం గణపతి విగ్రహంలానే తయారుచేసి భక్తిని చాటుకున్నారు. తమలపాకుల గణపతి చూపరులను ఎంతగానో ఆకట్టుకుంది.

## బాధిత కుటుంబాలకు మంత్రి శ్రీధర్‌బాబు పరామర్శ

*కాటారం, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని ధన్వాడ గ్రామంలో ఇటీవలె మరణించిన పల్లె రాజవ్వ, తుల్సే గారి లింగయ్య, తుల్సే గారి సమ్మయ్య, గంగారం గ్రామానికి చెందిని ముల్కల సమ్మక్క, ముల్కల మహేష్, తెప్పెల బాల్‌రెడ్డి, పోటు సమ్మయ్య కుటుంబ సభ్యులను సోమవారం రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పరామర్శించారు. మృతుల ఆత్మశాంతి చేకూరేలా ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తున్నట్లు ప్రకటించారు. అధైర్యపడవద్దని, అండగా ఉంటామని మంత్రి శ్రీధర్‌బాబు బాధిత కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. వారివెంట కాంగ్రెస్ పార్టీ కాటారం మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపిపి పంతకాని సమ్మయ్య, గంగారం మాజీ సర్పంచ్ తెప్పెల దేవేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహోన్నత వ్యక్తి ప్రజాకవి కాళోజి

**-కస్తూరిభా కాటారం ప్రిన్సిపాల్ చల్ల సునీత**

**-కేజీబివిలో ఘనంగా కాళోజి జయంతి వేడుకలు**

*కాటారం, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త*



కాటారం మండలకేంద్రంలోని కస్తూరిభా బాలికల విద్యాలయంలో సోమవారం కాళోజి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కాళోజి చిత్రపటానికి కస్తూరిభా ప్రిన్సిపాల్ చల్ల సునీత పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ చల్ల సునీత మాట్లాడుతూ..కాళోజి గొప్పదనాన్ని గురించి పుట్టుక నీది చావు నీది బతుకంతా దేశానిది అంటూ లక్షల మెదళ్లను కదిలించిన మహోన్నత వ్యక్తి ప్రజాకవి కాళోజి అంటూ వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సునీతతో పాటు ఉపాధ్యాయులు సరిత, కవిత, విజయ, అరుణ, రాజమణి, నళిని, లక్ష్మీ, సుజాత, శిరీష, మణిమాల, రాజేశ్వరి, విద్యార్థినీలు పాల్గొన్నారు.

## మేదరి కులస్థులను అన్ని విధాలుగా ఆదుకోవాలి

**-మంత్రి శ్రీధర్‌బాబుకు విన్నవించిన**

**హన్మకొండ జిల్లా అధ్యక్షులు ప్రతాపగిరి శ్రీనివాసు**

*కాటారం, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త*

మోస్ట్ బ్యాక్వార్డ్ కులాలకు చెందిన మేదరి కులస్థులను అన్ని విధాలుగా ఆదుకోవాలని హన్మకొండ జిల్లా మేదరి సంఘం అధ్యక్షులు ప్రతాపగిరి శ్రీనివాసు రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబును మర్యాదపూర్వకంగా కలుసుకొని విన్నవించారు. ఈసందర్భంగా వారు కాటారం మండలంలోని మంత్రి శ్రీధర్‌బాబు స్వగృహం ధన్వాడలో కలిసి మేదరి కులస్థుల స్థితిగతులను వివరించినట్లు తెలిపారు. ఈమేరకు మంత్రి శ్రీధర్‌బాబు సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు.



## మంత్రి శ్రీధర్‌బాబును కలిసిన ఆదర్శగనర్ కాలనీ కన్వీనర్ ఆత్మకూరి కుమార్ యాదవ్

*కాటారం, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త*



రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబును సోమవారం కాటారం మండలం ధన్వాడలో మాజీ ఎంపిపి పంతకాని సమ్మయ్యతో కలిసి ఆదర్శనగర్ కాలనీ కన్వీనర్ ఆత్మకూరి కుమార్ యాదవ్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఆదర్శనగర్ కాలనీకి సంబంధించిన పలు సమస్యలను మంత్రి శ్రీధర్‌బాబుకు వివరించినట్లు, సమస్యలు పరిష్కారం అయ్యేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈసందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబుకు ఆదర్శనగర్ కాలనీ వాసుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో వారితో పాటు చిదినేపల్లి మాజీ ఎంపిటీసీ మహేష్ రవీందర్ రావు, బెల్లంకొండ రామన్న, యూత్ కాంగ్రెస్ మంథని డివిజన్ అధ్యక్ష అభ్యర్థి చీమల సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సేవాలాల్ సేన ఆవిర్భావ వేడుకలు

*భూపాలపల్లి రూరల్, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లాకేంద్రంలోని ఆర్టీసీ బస్సు డిపో ఆవరణలో సేవాలాల్ సేన జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు భూక్య సురేష్ నాయక్, విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు గుగులోగ్ సంతోష్ నాయక్ ఆధ్వర్యంలో సేవాలాల్ సేన 10వ ఆవిర్భావ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు భూక్య సురేష్ నాయక్ సేవాలాల్ సేన జెండాను ఆవిష్కరించి, ఆవిర్భావ దినోత్స వ శుభాకాంక్షలను తెలియజేశారు. కార్యక్రమంలో సేవాలాల్ సేనా జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ భూక్య రూప్‌సింగ్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోతు వాలునాయక్, జిల్లా ఉపాధ్యక్షులు బోడ రామ్‌సింగ్ నాయక్, జిల్లాలోని ఆయా మండలాల అధ్యక్షులు భూక్య రాజు నాయక్, లావుడ్య రాజు నాయక్, లకావత్ తిరుపతి నాయక్, భూపాలపల్లి పట్టణ అధ్యక్షుడు నంగావత్ రాజేంద్రప్రసాద్, చిట్యాల మహిళా అధ్యక్షురాలు లావుడియా పార్వతి బాయి, పట్టన ప్రధాన కార్యదర్శి బానోతు సురేష్ నాయక్, అజ్మీర నవీన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# జీవితమే ఉద్యమంగా... ఉద్యమమే ఊపిరిగా బతికిన మహనీయుడు కాళోజి

**-వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్‌రెడ్డి**

హన్మకొండజిల్లాబ్యూరో- ప్రభాతవార్త

ప్రజాకవి కాళోజి నారాయణరావు జయంతి సందర్భంగా వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్‌రెడ్డి హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్యతో కలిసి నక్కలగుట్టలోని కాళోజి విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా కుడా చైర్మన్ మాట్లాడుతూ తెలంగాణ సాహిత్యాన్ని ప్రపంచానికి చాటిన ఆదర్శప్రాయుడు కాళోజీ అని కొనియాడారు. తెలంగాణ ప్రాంతంలోని ఎంతో మంది కవులకు స్ఫూర్తినిచ్చిన దార్శనీకుడు కాళోజీ నారాయణరావు అని చెప్పారు. తెలంగాణ బాషా పరిరక్షణకు కృషి చేయడంతో పాటు తన కవితల ద్వారా తెలంగాణ ప్రజల్లో ఉద్యమ చైతన్యం నింపిన మహనీయుడుగా అభివర్ణించారు. వారి రచనల స్ఫూర్తి తెలంగాణ సాధించడానికి మరింత దోహదం చేసిందని తెలిపారు. భారతదేశ అత్యున్నత పురస్కారం పద్మ విభూషణ్‌తో సన్మానింప బడిన ప్రజాకవి కాళోజి నారాయణరావు స్ఫూర్తిని ప్రజలు కొనసాగించాలని కోరారు. కాళోజి రచనలతోనే యువతను తెలంగాణ ఉద్యమం వైపు నడిపించాయని తన రచనల ద్వారా పెత్తందారీ వ్యవస్థ అన్యాయాలను ఎదిరించాడని ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కాళోజి రచనలు యువతలో స్ఫూర్తిని రగిలించినాయని, సామాజిక సమస్యలపై పోరాడిన మహనీయుడు కాళోజి అని స్మరించుకున్నారు.





**-కాళోజి రచనలు భావితరాలకు స్ఫూర్తిదాయకం....**
**-కలెక్టర్ పి.ప్రావీణ్య...**

కాళోజి రచనలు భావితరాలకు స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య పేర్కొన్నారు. కాళోజి జయంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాకవి కాళోజి నారాణరావు రచనల ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకురావడంలో కీలక పాత్ర పోషించిన కాళోజి చిరస్మరణీయులని అన్నారు. కాళోజి రచనలు ప్రతి ఒక్కరిని ఆలోచింపజేస్తాయని అన్నారు. కాలోజి నారాయణరావు జయంతి సందర్భంగా ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర బాషా సాంస్కృతిక దినోత్సవంగా ప్రకటించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి, జిల్లా అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ రిపోర్టర్ల పేరుతో పైసా వసూల్

ప్రభాతవార్త- సుబేదారి:

హంటర్‌రోడ్డు న్యూ శాయంపేటకి చెందిన వంగ సాయికృష్ణ ఎంబీఏ చదువుకొని ప్రస్తుతం బెంగళూరు కంపెనీ అయినా హ్యాండ్ డిజిటల్ అనే కంపెనీలో వర్క్ ఫ్రమ్ హోమ్ ద్వారా పనిచేస్తున్నాడు. సాఫ్ట్వేర్ ఉద్యోగం చేస్తున్నారు. ఇతనికి ఎంబీఏ లో క్లాస్మెట్ అయినా గుండాల గణేష్ వరంగల్ కాపు వాడకు చెందిన వ్యక్తి ఇతని స్నేహితులైన మహేష్(ప్రైవేటు ఉద్యోగి) సందీప్‌లు(సాఫ్ట్‌వేర్) ఉద్యోగి వరంగల్ కొత్తవాడ, ఆటోనగర్‌కు చెందినవారు. వీరికి ఆదివారం వీకెండ్ కావడంతో వీరందరు కలిసి సాయంత్రం ఏడు గంటల సమయంలో న్యూశాయంపేట శివారులో గల రైల్వే ట్రాక్ పక్కన కూర్చొని మధ్యం సేవిస్తుండగా వీరి ముందు నుండి టిప్పర్ వెహికల్స్ వెళుతుండగా వీరందరు కలిసి ఒంటరిగా వస్తున్న టిప్పర్‌ను ఆపి దాని డ్రైవర్‌తో మేము ప్రెస్ రిపోర్టర్లము, హ్యూమన్స్ రైట్స్ ఆఫీసర్లమని చెప్పి ఇంత రాత్రి ఏమి తీసుకుపోతున్నారు. అని బెదిరించి డ్రైవర్ వద్ద ఉన్న డబ్బులు ఇవ్వమని బెదిరించగా అతను ఇవ్వకపోవడంతో అతని జేబులో ఉన్న డబ్బులు 400 మాత్రమే ఉండటంతో బలవంతంగా తీసుకొని ఇంకా డబ్బులు ఇవ్వకపోతే నిన్ను ఇక్కడే చంపుతామని బెదిరించి తన ఫోన్లో ఉన్న ఫోన్‌పే చెక్ చేసి అందులో ఉన్న రూ.1500 సాయికృష్ణ యొక్క ఫోన్‌పేకు ట్రాన్సర్ చేయించుకొని ఇంకా వారి ఓనర్‌ని కూడా బెదిరిస్తే ఎక్కువ డబ్బులు ఇస్తారు. వాటితో జల్సాలు చేయవచ్చని అనుకొని టిప్పర్ డ్రైవర్‌ని టిప్పర్‌లో ఎక్కించుకొని వంగ సాయి కృష్ణ అనే వ్యక్తి టిప్పర్‌ను నడుపుకుంటూ వారి డంపింగ్ యార్డు వద్దకు వెళ్లి అక్క డున్న వారి సూపర్వైజర్‌తో మేము రిపోర్టర్లమని మీరు ఎలాంటి పర్మిషన్ లేకుండా నడుతపున్నారు. మాకు కొంత డబ్బులు ఇవ్వండి లేకుంటే మిమ్మల్ని చంపుతామని బెదిరించగా తన వద్ద ఉన్న డబ్బులు లేవు అని చెప్పండంతో అతనితో తన ఓనర్ అయిన నెమరి గొమ్ముల. సురేష్‌రావుకి ఫోన్ చేయించి మేము రిపోర్టము, హ్యూమన్ రైట్స్ ఆఫీసర్లమి మీ టిప్పర్లను పట్టుకున్నాము మీరు మాకు డబ్బులు ఇస్తే వదిలిపెడుతామని బెదిరించగా మీరు దంపు యార్డు వద్దనే ఉండండి మేము డబ్బులు తీసుకొని డబ్బులు తీసుకొని వస్తాము అని చెప్పి కొద్ది సేపటికే నెమరిగొమ్ముల సురేష్‌రావు ఎక్కువ మందితో కలిసి అక్కడికి చేరుకోగా అక్కడ ఉన్న నలుగురు 1 వంగ సాయికృష్ణ, 2 గుండాల సందీప్, 3.కోడెం గణేష్, 4. పెద్దురు మహేష్‌లు అక్కడ నుండి పారిపోవడంతో ఫిర్యాదుదారుడైన నెమరిగొమ్ముల సురేష్‌రావు ఫిర్యాదు మేరకు సుబేదారి ఎస్ఐ ఎండి గాలిబ్ కేసు నమోదు చేసి దర్యాప్తు అనంతరం నిందితులను పట్టుకొని రిమాండ్‌కి తరలించారు.



# కార్గో సేవలను సద్వినియోగ పర్చుకోవాలి

**-ఏపీఎం పవన్‌కుమార్**

సంగెం, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త




టిజిఎస్ ఆర్టీసి కార్గో సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ ఖమ్మం, ఉమ్మడి జిల్లాల టిజిఎస్ ఆర్టీసి రీజియన్ కార్గో మేనేజర్ పవన్‌కుమార్ కోరారు. సోమవారం వరంగల్ జిల్లా అర్బన్ ప్రాంతంలో గల కొత్తవాడ, కిలో వరంగల్ మండల పరిధిలోని బొల్లికుంట, సంగెం మండల పరిధిలోని తీగరాజుపల్లిలో ఈ మూడు సెంటర్లలో నూతనంగా టిజిఎస్ ఆర్టీసి కార్గో సేవలను ఏపిఎం పవన్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పవన్‌కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజల సౌకర్యార్థం కోసం వారి సరుకులను వ్యాపారస్తుల సరుకులను సుదూర ప్రాంతాలకు తీసుకుపోవడానికి, తీసుకరావడానికి టిఎస్‌ఆర్టీసి సంస్థ కార్గో సేవలను అందుబాటులోకి తెచ్చిందన్నారు. కస్టమర్ల సరుకులను సంస్థ అత్యంత భద్రంగా తరలించే బాధ్యత సంస్థ యజమాన్యం తీసుకుంటుందని ఎవరికైతే పంపిస్తున్నారో.. వారు వచ్చి తీసుకు వెళ్లేంత వరకు సంస్థ వారు కార్గో సెంటర్లలో సీసీ కెమెరాల మధ్య భద్రపరుస్తారని దీనికి నాలుగు రోజుల సమయం వరకు తీసుకుపోవచ్చుని ఈ సమయంలో సరుకులను ఒక వేళ తీసుకొని పోనియెడల అదనపు రోజులు గడిచినట్లయితే రోజుకు ఆ యొక్క ఏరియాల్లో ఏర్పాటు చేసిన కార్గో సంస్థ ఏజెంట్లు రోజుకు పది రూపాయల నుండి 20రూపాయల వరకు చార్జీలు వసూలు చేస్తారని ఆయన తెలిపారు. ఈ కార్గో సేవలు ఉదయం 7గంటల నుండి రాత్రి 8గంటల వరకు పనిచేస్తాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రం నుండి ఆంధ్రప్రదేశ్, కర్నాటక, మహారాష్ట్రాలకు సేవలందిస్తుందని ఇందులో ఇందులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనైతే అన్ని ప్రాంతాల్లో తెలంగాణ బ్రాంచి కార్గో ఏటిఎంలను ఏర్పాటు చేసిందని మిగతా కర్నాటక, మహారాష్ట్రల్లోనైతే కొన్ని ప్రాంతాల్లోనే టీజీఎస్ ఆర్టీసి కార్గో బ్రాంచి ఏటీఎంలను ఏర్పాటు చేసిందని రాబోయే భవిష్యత్‌లో ఇతర రాష్ట్రాల్లో కూడా టీజీఎస్ ఆర్టీసి బ్రాంచి ఏటీఎంలు ఏర్పాటు చేసే దిశగా ముందడుగు వేస్తుందని ఆయన అన్నారు. ప్రస్తుతం సరుకులు ప్యాసింజర్ కార్గో బస్సులు కాకుండా రాబోయే రోజుల్లో సంస్థ ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేస్తుందని ఆయన అన్నారు. ఇందుకు ప్రజలు టీజీఎస్ ఆర్టీసి కార్గో సంస్థకు సహకరిస్తూ సద్వినియోగం చేసుకొని తెలంగాణ రాష్ట్ర ఆర్టీసి లాభల బాటలో నడిపించాలని పవన్‌కుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో వరంగల్ రీజియన్ కార్గో సేల్స్ టీమ్ నుండి రామయ్య, నరేందర్, సతీష్, ఆయా కార్గో సెంటర్ల గ్రామాల్లోని నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




# ఐటిఐ ప్రవేశాలకు దరఖాస్తు ఆహ్వానం

హన్మకొండజిల్లాబ్యూరో- ప్రభాతవార్త:

రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఐటీఐల్లో ఇంజనీరింగ్ నాన్ ఇంజనీరింగ్ ట్రేడ్లలో శిక్షణ పొందేందుకు మూడవ దఫా భర్తీ అనంతరం మిగిలిన సీట్లను నాలుగో విడతలో భర్తీ చేయడం కోసం ఈ నెల 20వ తేది ఉదయం 11 గంటల లోగా డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ. ఐటిఐ.తెలంగాణ.గావ్.ఇన్ వెబ్‌సైట్‌లో ఆసక్తిగల అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని హన్మకొండ ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ సక్రు నెడోక ప్రకటనలో తెలిపారు.

# విద్యుత్ వినియోగదారులకు ఒక సువర్ణ అవకాశం

పర్వతగిరి, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త

పర్వతగిరి మండలంలోని కరెంటు మీటర్లు లేని వినియోగదారులకు విద్యుత్ శాఖ ఒక అవకాశాన్ని కల్పిస్తుందని తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరు సంబంధిత డాక్యుమెంట్స్ ఇంటి పన్ను రసీదు, ఆధార్‌కార్డు, రేషన్ కార్డు 938 రూపాయలు మీ యొక్క గ్రామానికి సంబంధించిన లైఫ్ ఇన్స్పెక్టర్, లైన్మెన్ ద్వారా అసిస్టెంట్ లైన్మెన్ మీ యొక్క గ్రామానికి వస్తారు కావున వారికి చెల్లిస్తే మీకు విద్యుత్ మీటర్ అమర్చడం జరుగుతుంది. ఈ రుసుము చెల్లించి రసీదు పొంది ఇట్టి అవకాశాన్ని వినియోగించుకోవాలని ఈ నెల 17వ తేదిన ప్రజాపాలన జరుగనుండి కావున వినియోగదారులు ఇట్టి అవకాశాన్ని వినియోగించుకొని అట్టి మీటరు గల నెంబరును ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకోవాలని 200 యూనిట్ల గృహ జ్యోతి పథకాన్ని వినియోగించుకోవాలని విద్యుత్ శాఖ ఏడీఈ ఒక ప్రకటణలో తెలిపారు.

# ఓరుగల్లు కళా శిఖరాల నూతన సంఘం కమిటి ఏర్పాటు

ప్రభాతవార్త- బాలసముద్రం:



కళలకు పుట్టినిల్లు, అనేక ఉద్యమాల సాంస్కృతిక పోరాట చరిత్ర కలిగిన ఒరుగల్లు జిల్లా అమర కళాకారులు శంకర్ సారంగ పాణిల వారస త్వాన్ని కొనసాగి ంపుగా, తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత కళాకారులు ఎవరికి వారు యమునా తీరే అన్న చందంగా ఉండి ఎవరికి కష్టం వచ్చినా నష్టం వచ్చినా ఐక్యత లేక మాట్లాడే దిక్కు లేక చాలా మంది కళాకారులు ఇబ్బందులు పడుతున్న క్రమంలో సకల కళలను కాపాడుతూ సీనియర్ కళాకారులను గౌరవిస్తూ నూతన యువ కవి గాయకులను ప్రోత్సహిస్తూ వారి సమస్యలు పరిష్కరించేందుకు వరంగల్ ఉమ్మడి జిల్లా తరుపున ఐక్యంగా ఉండడం కోసం ఈ యొక్క ఒరుగల్లు కళాశిఖరాలు అనే సంఘాన్ని నూతనంగా ఏర్పాటు చేసుకోవడం జరిగింది. అన్ని రకాల కళారూపాలు కలిగి కళాకారులను కలుపుకుంటూ నూతన కార్యక్రమాలు చేస్తూ ఈ సంఘం ముందుకెళ్తుందని 60మంది ఉమ్మడి వరంగల్ జిల్లా కళాకారుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్న ఒరుగల్లు కళ శిఖరాలు నూతన కమిటీ అధ్యక్షులుగా జూపాక శివ, ప్రధాన కార్యదర్శి వాంకుడోతు రమేష్‌లతో కలిపి పూర్తి కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాకారులు దార దేవేందర్, డా.వెన్నెల శ్రీనాథ్, వాజిద్‌హుస్సేన్, పులుకుర్తి రాజేందర్, తాళ్ల సునీల్, గొల్కొండ బుచ్చన్న, కొండ సారంగపాణి, దేవునూరి వేణు, ఇనుగుర్తి మధు తదితరులు పాల్గొన్నారు.

# కాళోజికి ఘన నివాళి

ప్రభాతవార్త- సుబేదారి:

హనుమకొండలో ప్రజాకవి రఘువీర్ నారాయణ్ లక్ష్మీకాంత్ శ్రీనివాసరావు రాజా కాళోజి 110వ జయంతి పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లర్పించిన ఉమ్మడి వరంగల్ జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు, హనుమకొండ జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ మహ్మద్ అజీజ్‌ఖాన్. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఫ్లోర్‌లీడర్ కార్పొరేటర్ తోట వెంకన్న, బంక సంపత్, సరళ, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# యన్.హెచ్. 163 పై వీధి కుక్కల స్వైర విహారం





**పసర చౌరస్తాలో వీధి కుక్కలతో ప్రజల పరేషాన్..**

**పాదచారులను, వాహన చోదకులను బెంబేలెత్తిస్తున్న కుక్కలు..**

**అధికారులు కుక్కల బెడదపై స్పందించాలని ప్రజలు వేడుకోలు..**

**గోవిందరావుపేట, సెప్టెంబర్ 09, ప్రభాతవార్త :** పసర చౌరస్తా 163వ జాతీయ రహదారిపై వీధి కుక్కలు రెచ్చిపోతున్నాయి. సోమవారం పసర గ్రామపంచాయితీ పరిధిలోని నిత్యం ఏదో ఒక చోట మహిళలు, వృద్ధులు, చిన్నారులపై వీధి కుక్కల స్వైర విహారం చేస్తున్నాయి. గత నాలుగు సంవత్సరాల నుంచి కుక్కలకు స్కిన్ ఎలర్జీ వ్యాధి విపరీతంగా వస్తుంది. వీధి కుక్కల బెడను నివారించేందుకు అధికారులు ఎలాంటి చర్యలు తీసు కోవడం లేదని పసర గ్రామస్తులు వాపోతున్నారు. వీధి కుక్కల గుంపులు ఉన్న ప్రాంతాల వైపుగా వెళ్లాలంటేనే మహిళలు హడలెత్తిపోతున్నారు. భయం గుప్పెట్లో పెట్టుకొని వెళ్లాల్సి వస్తోందని పసర, రాంపూర్, అభ్యుదయ కాలనీ మహిళలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పసర గ్రామపంచాయతీ పరిధిలోని మేడారం వెళ్లే రహదారిలో మహిళలు మంగళవారం నాడు కూరగాయల మార్కెట్‌కు వెళ్లాలంటే వీధిలో ఉన్న గుంపులు గుంపులుగా ఉన్న కుక్కలను చూసి మహిళలు భయపడుతున్నారు. రామాలయం గుడి ప్రాంతంలో పదుల సంఖ్యలలో గుంపులు గుంపులుగా వీధి కుక్కలు సంచరించడంతో హనుమకొండ నుంచి పసరకు వచ్చే నైట్ ఆల్‌ట్ బస్సు రాత్రి 12 గంటల సమయంలో వస్తుంది. ఆ సమయంలో పసర చౌరస్తా నుండి కాలినడకన వెళ్లే వారిని కుక్కలు మీద పడివిచక్షణ రహితంగా కరిసిన సందర్భాలు ఉన్నాయి. రామాలయం గుడి సమీపం నుంచి జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల వరకు ప్రాణాలను ఆరచేతిలో పెట్టుకొని వెళ్లే పరిస్థితి అని పలువురు వాపోతున్నారు. రామాలయం గుడి సమీపంలో చికెన్ సెంటర్‌ల యజమానులు చికెన్ వ్యర్థాలను రోడ్లమీద వేయడంతో, చికెన్ సెంటర్‌లను అడ్డాలుగా ఏర్పరచుకొని గుంపులు గుంపులుగా పదుల సంఖ్యలలో వీధి కుక్కలు సంచరిస్తున్నాయి. అదేవిధంగా స్కూల్‌కి వెళ్లే విద్యార్థిని, విద్యార్థులు, సైకిళ్లపై వెళ్లే వారిని చిన్న పిల్లలును మహిళలను, ద్విచక్రదార్లకు అడ్డు వచ్చి కింద పడిన సందర్భాలు కూడా ఉన్నాయి. వాహనదారులపై మీద పడి దాడుల్లో పలువురు గాయాల పాలయ్యారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆసుపత్రిలో ప్రతి నెల కుక్కల స్వైర విహారంలో పసర గ్రామం నుండి 40 నుంచి 50 కేసులు వస్తున్నాయని డాక్టర్ మధు చరవాణిలో తెలిపారు. చికిత్స పొందుతున్న సంఘటనలు వెలుగు చూస్తున్న అధికారులు మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పసర, మొద్దులగూడెం, రాంపూర్ కాలనీలో విచ్చలవిడిగా సంచరిస్తోన్న వీధి కుక్కల సమస్యను పరిష్కరించడంలో అధికారులు విఫలమైతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వీధికుక్కల బారి నుంచి ప్రజలను కాపాడలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# పేద ఆసరాపెన్షన్ భాధితులే టార్గెట్‌గా బడా వసూల్

**ఆసరాపెన్షన్స్,సదరం సర్టిఫికెట్ ఇప్పిస్తానని వేలల్లో వసూల్**

**టార్గెట్‌గా పేద,అమాయక వృద్దులు,వితంతువులు,వికలాంగులు**

**అసరా భాధిలునమ్మెలా మండలఅధికారులతో అంటాకాగుతున్నా వైనం**

**ప్రభాతవార్త కన్నాయిగూడెం** చూస్తే పేదకుటుంబం వికలాంగుడే,అసరా పెన్షన్ తీసుకుంటాడు,అసరా పెన్షన్‌దాలుకు అండగా ఉంటానంటాడు కాని అసరా పెన్షన్ భాధితుల నుండి వేలల్లో వసూల్‌కు పాల్పడతాడటా,లక్షల్లో కూడ పెట్టుతాడటా,తర్వాత ప్రభుత్వం అసరా పెన్షన్ కొత్త పేర్లను విడుదల చేసినప్పుడు వస్తాయని హూకుం పలుకుతాడటా.కన్నాయిగూడెం మండలం లో ఓ గ్రామనికి చెందిన వికలాంగ యువకుడు సదరం సర్టిఫికెట్స్, ఆసరా పెన్షన్స్, ఇప్పిస్తానని అసరా పెన్షన్స్ భాధితుల నుండి వేలల్లో రుపాయలు వసూల్‌కు పాల్పడుతున్నాడని మండల వ్యాప్తంగా చర్చించుకుంటున్నారు. ‘న్నాయిగూడెం మండల గ్రామలతోపాటు జిల్లాలో పలు మండలల్లో అసరాపెన్షన్ భాధితుల నుండి వసూల్ చేస్తున్నాడనేది బహిరంగా రహస్యమే ఈవ్యవహారం గత పది సంవత్సరాలనుండి చాపకిందనీరుల కొనసాగిస్తు లక్షల్లో వసూల్ చేసినట్టు విశ్వసనియా సమాచరం.అత్యంతకడుపేదరికంలో తినడానికి తిండిలేని పరిస్థిలో ఉన్నా ఆధివాసి,గిరిజన,గోట్టికొయ,దళిత వెనకబడిన గూడెల కుటుంబలలోని వికలాంగులు ,వితంతువులు, కడువృద్దుల వారి పేదరిక అవసరాను అతడు టార్గెట్‌గా చేసుకొని వారికి ఆసరా పెన్షన్స్, సదరం సర్టిఫికెట్ ఇప్పిస్తానని మాయమాటాలు చెప్పి, నమ్మించి తొటి భాదితులు అనేది కనికరించకుండా ఈ వసూల్లాకు పాల్పడుతున్నాడని మండలంలో బలమైన వాదన ఉంది.ఇధి ఇలాఉండగా వసూల్‌రాజా వసూల్ తీరును అసరా పెన్షన్ భాధితులు నమ్మొలాగా వసూల్‌రాజా సంబంధిత ఐకెపి,మండలంలో కొందరి ఆధికారులతో అంటకాగుతూ వ్యవహరించడం మరో బలమైన అంశం ఈ వ్యవహారం అంత చూస్తుంటే అతనే ఈ వ్యవహారం నడిపిస్తున్నాడా లేదా తెరా వెనుక ఎవరైనా సంబంధిత అధికారుల కనుసైగల్లో ఈ వసూల్ దందాకు తెరాలేపరా అనేఅనుమానం ప్రజల్లో బలంగా ఉంది.దీనికి తోడు మండలంలో సంబందిత ఓ ప్రభుత్వశాఖలో పదిసంవత్సరాలపైనుండి తిష్టవేసి కుర్చున్నా ఉద్యోగుల ప్రోద్బులంఏమైనాఉందవేసిచూడాలి.అదేవిధంగా అసరాపెన్షన్ భాధితుల నుండి వసూల్‌కు పాల్పడ్డ వ్యక్తిని గుర్తించి జిల్లా పాలనా అధికారులు,మండల అధికారులు చట్టరిత్యా చర్యలు తీసుకుంటారా,అసరా పెన్షన్ వసూల్ బాధితులకు అసరాగా అండగా ఉంటారా వేసిచూడాలి.

# సెంట్రలైజ్డ్ కిచెన్ విధానం విరమించుకోవాలి

**ఏఐటియుసి మండల నాయకురాలు సామల. రమ**

గోవిందరావుపేట, సెప్టెంబర్ 09, ప్రభాతవార్త :

సెంట్రలైజ్డ్ కిచెన్ విధానం ద్వారా పాఠశాల వంట కార్యక్రమాన్ని ప్రైవేటు సంస్థలకు అప్పగించే విధానాన్ని ప్రభుత్వం విరమించుకోవాలని, మధ్యాహ్నం భోజన పథకం వర్క్ యూనియన్ ఏఐటీయూసీ గోవిందరావుపేట మండల కమిటీ నాయకురాలు సామల రమ, కమిటీ సభ్యులతో కలిసి సోమవారం గోవిందరావుపేట మండల విద్యాశాఖ అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సామల రమ, సమ్మక్కలు మాట్లాడుతూ, సెంట్రలైజ్డ్ కిచెన్ విధానాన్ని విరమించుకోవాలని, హరే రామ, హరికృష్ణ ప్రతినిధులతో చర్చించి అమలు చేయనున్న సెంట్రల్ లైజ్‌డ్ కిచెన్ విధానం వల్ల వంట కార్మికులు వీధిన పడే ప్రమాదం ఉందని అన్నారు. గత 22 సంవత్సరాలుగా మధ్యాహ్న భోజన పథకం ద్వారా నా తోటి కార్మికులు వంటలు చేస్తూ మనీ, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తున్నామన్నారు. వంట కార్మికులకు ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన పదివేల వేతనాన్ని వెంటనే అందించాలని, మార్కెట్ ధరలకు అనుగుణంగా మెనూ చార్జీలు తరగతితో సంబంధం లేకుండా ప్రతి విద్యార్థికి, 25 రూపాయల చొప్పున చెల్లించాలని, ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ గోవిందరావుపేట మండల కమిటీ నాయకులు, సామల రమ, సమ్మక్క, సరోజన, నిర్మల లలిత, పుష్పలత, మణెమ్మ, స్వరూప, కొమురమ్మ తదితరులు పాల్గొన్నారు.



# ములుగు వార్త

## పీఆర్టీయుటీఎస్ మండల కార్యవర్గం ఎంపిక

**అధ్యక్షునిగా అడిచర్ల రాజయ్య**

**ప్రధానకార్యదర్శిగా కమలాకర్**



**వెంకటాపూర్, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త :** పీఆర్టీయుటీఎస్ వెంకటాపూర్ మండల కార్యవర్గం సమావేశం సోమవారం కోకిల శ్రీరంగం అధ్యక్షతన జరిగింది. ములుగు జిల్లా అధ్యక్షులు కాసర్ల రమేష్, ప్రధాన కార్యదర్శిగా వేం యాకూబ్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు దేవుల పల్లి సత్యనారాయణలు హాజరుకాగా, మొదట కార్యదర్శి నివేదిక చదివి వినిపించారు. అనంతరం నామినేషన్‌లు స్వీకరించారు. అధ్యక్షుడిగా అడిచర్ల రాజయ్య, ప్రధాన కార్యదర్శిగా బొంతల కమలాకర్, అసోసియేట్ అధ్యక్షులుగా వేల్పుల రమేష్, మహిళా ఉపాధ్యక్షులు పూర్ణిమ, కార్యదర్శిగా పోతునూరి రమేష్‌లు ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. ఈ కార్యక్రమానికి ఎలక్షన్ ఆఫీసర్స్‌గా కణతల నాగేశ్వర్ రావు, పాద్య తులసీరాం, జిలాలన బాధునయలు సూత్రాల రవి, రాష్ట్ర బాధ్యులు పెండ్యాల సలేంద్రం, వేల్పుగొండ రవీందర్, బండి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో కాళోజీ నారాయణరావు జయంతి

*ములుగు, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త :*



శ్రీకాళోజీ నారాయణ రావు జయంతిని పురస్కరించుకొని టీఎన్జీవోస్ యునియన్ ములుగు జిల్లా ఆధ్యక్షులు పోలు రాజు ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాళోజీ నారాయణ రావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన గురించి, తెలంగాణ రాష్ట్రానికి చేసిన సేవలను వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ ములుగు జిల్లా సెక్రటరీ మేడి చైతన్య, నాయకులు యుగెందర్ రెడ్డి, స్నేహ, రాంగోపాల్, అనిల్, సునిల్, మేఘన, ప్రత్యుషా, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు అండగా కాంగ్రెస్ పార్టీ

**గుర్రేవుల గ్రామ అధ్యక్ష్యుడు మంగళవారపు సత్యం**

*ప్రభాతవార్త కన్నాయిగూడెం*

గుర్రేవుల గ్రామనికి చెందిన కాంగ్రేపార్టి కార్యకర్త కోవ్వూరి రోశయ్య తల్లి పోషక్క పెద్దకర్మ సందర్బంగా కాంగ్రెస్ మండల నాయకుల అద్వర్యంలో 50కేజిల బియ్యం సహాయంగా అందజేసారు.ఈ సందర్భంగా గ్రామ అద్యక్షుడు మంగళవాపు సత్యం మాట్లాడుతూ కాంగ్రేస్‌పార్టి కార్యకర్తలకు అండగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రేస్‌పార్టి మండల అద్యక్షుడు అప్సర్‌పాషా,సినియర్ నాయకుడు పూజరి సత్యనారాయణ, యూత్ అధ్యక్ష్యులు అకుతోట సత్యనారయణ,తడకల మధుకర్, కొంచర్ల ముత్తయ్య,పోడెం భాబు, శ్రీధర్,లక్కాకుల రామరావు,కృష్ణరావు,తడకత రవివర్మ,కుందరాపుమల్లికార్జున్,కాంగ్రేస్‌పార్టి కార్యకర్తలు పాల్గోన్నారు.

## వంట పథకాన్ని ప్రైవేటుపరం చేయవద్దు

ఏఐటియుసి జంపాల రవీందర్



**ములుగు, ఆగస్టు 9, ప్రభాతవార్త :** మధ్యాహ్న భోజనం కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఏఐటియుసి జిల్లా నాయకులు జంపాల రవీందర్ అన్నారు. వంట కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం ములుగు ఎంఈఓ సామల శ్రీనివాస్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జంపాల రవీందర్ మాట్లాడుతూ వంట కార్మికులను తొలగించరాదని, ప్రైవేటుపరం చేసే విధానం విరమించుకోవాలని వినతి పత్రం లో కోరారు. ఎన్నికల ముందు ప్రకటించిన మ్యానిఫెస్టోలో ప్రకటించిన విధంగా రూ. 10 వేలు వేతనం వెంటనే చెల్లించాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా మెనూ చార్జీలు తరగతి తో సంబంధం లేకుండా ప్రతీ విద్యార్థికి రూ. 25 చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజకుమారి, లక్ష్మీ, కమలక్క, భాగ్య, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## హసన్ పర్తి గాంధీనగర్‌లో ఘనంగా గణనాథుని పూజలు

హసన్ పర్తి, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త:



గ్రేటర్ వరంగల్ పరిధిలోని 66వ డివిజన్ హసన్ పర్తి బస్టాండ్ సమీపంలో గాంధీ నగర్ యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన గణనాథునికి డివిజన్ ప్రజలు పెద్ద ఎత్తున పూజలు నిర్వహిస్తున్నారు. సుమారు పది అడుగుల ఎత్తులో ఎంతో ఆకర్షణీయంగా ఉన్న వినాయకుడి ప్రతిమ ఎంతో ఆకర్షణీయంగా ఉండడంతో ప్రజలు పెద్ద ఎత్తున హాజరై ప్రతిరోజు పూజలు నిర్వహిస్తున్నారు. మూడవ రోజైన సోమవారం హసన్ పర్తి మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎలుకరాజు సదానందం కుటుంబ సమేతంగా పూజలు నిర్వహించి గణనాథుని తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నో ఏళ్లుగా, ఎంతో వైభవంగా వినాయక నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తున్న గాంధీనగర్ యూత్ సభ్యులను, నిర్వాహకులైన దీకొండ బిక్షపతి, అరెల్లి వెంకటస్వామి, చెన్నూరి శ్రీనివాస్, శ్రీకాంత్, పోరండ్ల వెంకటేష్, కిరణ్, పోరండ్ల శ్రీకాంత్, కుంభాకర్ సాయి, గౌరవ అధ్యక్షుడైన వల్లాల గణేష్‌లను అభినందించారు. గ్రామంలో ఉన్న యువత తొమ్మిది రోజులపాటు ఎంతో భక్తి శ్రద్ధలతో పండుగను నిర్వహించుకోవడం, నిమజ్జనం సైతం ప్రశాంత వాతావరణంలో జరుపుకోని గ్రామ పేరు ప్రతిష్ఠలను ఇనుమడింప జేయాలని ఆయన కోరారు.

## దైవభక్తిని చాటుకున్న ముస్లిం యువకుడు

ప్రభాతవార్త, ఎల్కతుర్తి:



హసన్ పర్తి మండల కేంద్రంలోని గాంధీ నగర్ సమీపంలో నెలకొల్పి వినాయకుడి విగ్రహానికి 12 కిలోల లడ్డును తయారు చేపించి తమ దైవభక్తిని చాటుకున్న మహమ్మద్ పాషాను పలువురు అభినందించారు. దైవభక్తికి కులాలతో, మతాలతో సంబంధం ఉండదని నిరూపించిన ఆ యువకుడి మనిషి తత్వాన్ని అందరూ ఆదర్శంగా తీసుకొని మెలగాలని చెప్పకనే చెప్పాడు. మనిషిగా పుట్టిన మనమందరము తోటి మనుషులను ప్రేమించుటకు దేవుళ్ళు అడ్డురారని, దేవుళ్ళ పేరుతో మనుషుల మధ్య విభేదాలు సృష్టించడం ఏ దేవుడికి ఉండదని ప్రజలు గ్రహించి, ఒకరినొకరు గౌరవించుకొని మానవత్వాన్ని చాటుకోవాలని నిర్వాహకులు తెలిపారు. వినాయకుడి విగ్రహ కమిటీ సభ్యులైన దీకొండ బిక్షపతి, అరెల్లి వెంకటస్వామి, చెన్నూరి శ్రీకాంత్, ఇన్సూరెన్స్ వెంకన్న, పోరండ్ల వెంకటేశ్వర్లు తదితరులు మహమ్మద్ పాషాను ప్రత్యేకంగా అభినందించారు.

## మిత్రుడు అకాల మృతి బాధాకరం : ప్రెస్ క్లబ్

ప్రభాతవార్త, ఎల్కతుర్తి:



ఎల్కతుర్తి మండల కేంద్రంలో జర్నలిస్టుగా విధులు నిర్వహిస్తున్న హింగె అశోక్ అనారోగ్యంతో(హార్ట్ ఎటాక్‌తో) మృతి చెందడం బాధాకరమని ఎల్కతుర్తి మండల ప్రెస్ క్లబ్ నుంచి సంతాపం తెలియజేసినట్లు మండల అధ్యక్షులు బాణాల ధనరెడ్డితో పాటు ఉపాధ్యక్షులు సాతురి కిష్టయ్య ప్రెస్ క్లబ్ నుంచి సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ధన రెడ్డి మాట్లాడుతూ.. అశోక్ మృతి చెందడం బాధాకరమని వారి కుటుంబ పిల్లలు ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని భగవంతుని వేడుకున్నట్లు ప్రెస్ క్లబ్ నుండి సంతాపం వ్యక్తం చేస్తున్నట్లు వారు ఈ సందర్భంగా తెలియజేశారు. అలాగే ప్రెస్ క్లబ్ నుండి ప్రభుత్వం నుండి వచ్చే సహాయ సహకారాలు సాధ్యమైనంతవరకు కుటుంబానికి అందిస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు.

## యువకుల భవిష్యతే నా భవిష్యత్తు

-క్యారం బోర్డు వితరణలో అంబాల రాజు



**ప్రభాతవార్త, ఎల్కతుర్తి:** మండలంలోని ఇందిరనగర్ గ్రామానికి చెందిన యూత్ యువజన సంఘానికి బొడ్రాయి దగ్గరలో ఉన్న గణేష్ విగ్రహం ఆవరణలో ఆడుకోవడానికి అంబాల రాజు క్యారం బోర్డును యూత్‌కు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బొడ్రాయి దగ్గర గణపతి విగ్రహం యూత్ సభ్యులకు అంబాల రాజ్ కుమార్ తన సొంత ఖర్చులతో రూ.2700 విలువగల క్యారం బోర్డ్ అందజేయడం జరిగిందని, పిల్లల సంతృప్తిని అందించడం నాకు తృప్తికరమని, వారికి క్రికెట్ కిట్టుతో పాటు జిమ్ లాంటివి రానున్న రోజుల్లో అందిస్తామని, యువకుల భవిష్యతే నా భవిష్యత్తు అని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ అధ్యక్షులు సందెల నరేష్, ఉపాధ్యక్షులు గొర్రె శ్రీకాంత్, పాలకవర్గ సభ్యుడు మిట్టపల్లి దినేష్, మాజీ వార్డు సభ్యులు కడారి సందీప్, తాడూరు కుమారస్వామి, సందేల మధు, గద్దెల రాజు, అంబాల చరణ్, గొర్రె రజినీకాంత్, సాతూరి కిరణ్, కోరే ఐలుమల్లు, కడారి సురేందర్‌తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ మృతి బాధాకరం

రైతు రక్షణ సమితి అధ్యక్షులు భాస్కర్



**ప్రభాతవార్త, ఎల్కతుర్తి:** మండలంలోని చింతలపల్లి గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్టు అనారోగ్యంతో మృతి చెందడం బాధాకరమని తెలంగాణ రైతు రక్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఇండియా భాస్కర్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. హింగె అశోక్ పత్రిక రంగంలో గత 15 ఏళ్ల నుండి సుదీర్ఘంగా పనిచేసే ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉండి సేవలందించిన ఘనత ఉందని, అతను మృతి బాధాకరమని ఈ సందర్భంగా వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, మాజీ సర్పంచ్ అధ్యక్షులు బూర్గుల రామారావు, కుడితాడి రాజు, ఈర కృష్ణవేణి, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్‌ను కలిసిన సంఘాల నాయకులు

నల్లబెల్లి, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త

ఇటీవల నల్లబెల్లి మండల తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన ముప్పు కృష్ణను దళిత సంఘాల నాయకులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. అనంతరం మండల ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించాలని దళిత సంఘాల నాయకులు తహసీల్దార్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘాల నాయకులు పరికి కోర్నెల్ బట్టు సాంబయ్య, పరికి రత్నం, రవి తదితరుల పాల్గొన్నారు.

# ఏటూర్‌నాగారం వార్త

## డెంగ్యూ జ్వరంతో మహిళ మృతి

20రోజులుగా ఎంజీఎంలో వైద్యం

కొన్ని రోజులు కోమాలో





**మంగపేట సెప్టెంబర్9, ప్రభాతవార్త** మంగపేట మండలంలో జ్వరాలు విజృంభిస్తున్నాయి ఇప్పటికే అనేక మంది మృత్యువాత పడ్డారు. మంగపేట మండలం కమలాపురం గ్రామానికి చెందిన సుజాత గత 20రోజులుగా డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ జ్వరంతో బాధపడుతూ సోమవారం మృతి చెందింది. ఆమెకు భర్త ఇద్దరు కొడుకులు ఉన్నారు.మంగపేట మండలం లోని కమలాపురం ఎస్సీ కాలనీకి చెందిన వంకాయల వెంకటేష్ వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవనం గడుపు తున్నాడు. గత 20రోజుల క్రితం వెంకటేష్ భార్య సుజాతకు జ్వరం రావడంతో స్థానికంగా వైద్యం చేయించారు. అయినా జ్వరం తగ్గక పోవడంతో వరంగల్ ఎంజీఎంలో చేర్పించారు. అక్కడ పరీక్షలు చేసి సునీతకు డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, కామెర్లు, లివర్ వాపు ఉందని చెప్పడంతో ప్రైవేట్ వైద్యం చేయించుకునే స్తోమత లేక ఎంజీఎంలోనే వైద్యం చేయించారు ఆసమయంలో కొన్ని రోజులు కోమాలో ఉన్నట్లు ఆమె బ ంధువులు తెలిపారు. పెద్ద కుమారుడికి ప్రతీ నెల రక్తస్నీ కొని ఎక్కించాలి. అనేక ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న వెంకటేష్ తన స్తోమతకు మించి వైద్యం చేయించాడు. అతను ఒక రాజకీయ పార్టీలో సైతం తిరిగి పని చేశాడు వారు కూడా ఎటువంటి సహాయం చేసినట్లు లేదు. దీనితో అతని భార్యను కోల్పోయినట్లైంది, నిరుపేద కుటుంబం కావడంతో అతని కుటుంబాన్ని ఆదుకోవాలని అంబేద్కర్ కాలనీ వాసులు కోరుతున్నారు.

## ఘనంగా తెలంగాణా బాషా మాండలిక దినోత్సవం

ఆకట్టుకున్న తెలంగాణా సంస్కృతి

**మంగపేట సెప్టెంబర్9, ప్రభాతవార్త** మంగపేట మండలంలోని జెడ్‌పిహెచ్‌ఎస్ కమలాపురం లో ప్రజాకవి ఖాళోజీ నారాయణరావు జన్మదినం సందర్భంగా సోమవారం తెలంగాణా మా ండలిక బాషా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈకార్యక్రమంలో విద్యార్థులు తెలంగాణా సంస్కృతిని ప్రతిబింబించే విధంగా బతుకమ్మలు, భోనాలు, పీరీలు, తీజ్ బుట్టలు, ఆదివాసీ వేశాధారణ, క్రైస్తవ మేరీమాత వంటి వేశాధారణలతో అలరించారు. స్కూల్ విద్యార్థులు ఈకార్యక్రమంలో ఉత్సా హంగా పాల్గొన్నారు. ఇందులో పీరీలు, తీజ్‌బుట్టలు, బతుకమ్మలు ఆకర్ష నీయంగా పిలిచాయి, ఈసందర్భంగా హెచ్ఎం గడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణాలోని ప్రతీ సంస్కృతి గొప్ప దనాన్ని విద్యార్థులు తెలుసుకోవాలని ఈకార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు. ప్రతీ ఒక్కరూ ఇతర మతాల సంస్కృని గౌరవించడం నేర్చుకోవాలన్నారు. సంస్కృతి ప్రతిబింబించే విదంగా బతుకమ్మలు, భోనాలు, పీరీలు, తీజ్ పండుగలు సాంప్రదాయాన్ని తెలియజేశాయన్నారు. అనంతరం ఉత్తమ ప్రదర్శన కనబర్చిన విద్యార్థులకు మెమొంటోలు, సాంస్కృతిక విభాగం ఉపాధ్యాయురాలు నాగలక్ష్మీకి సన్మానం చేశారు. ఈకార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల ఛైర్మెన్ ఊరు అనిత, జ్వాలా ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి మునిగాల రాకేష్, సిఐటీయు వెంకట్‌రెడ్డి, ఉపాధ్యాయులు ప్రసాద్, సునీత, లావణ్య, నర్సింహారావు, నాగమ్మ, మౌలాలి, వేణుమాధవ్‌రెడ్డి, నాగలక్ష్మీ, రమేష్, రాజు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి



## ఎమ్మెల్యే భూక్య మురళినాయక్

**మహబూబాబాద్, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త:**

గత కొద్ది రోజుల నుండి కురుస్తున్న అకాల వర్షాలకు ప్రజలు తీవ్రంగా నష్టపోయారని అధికారులకు ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ సూచించారు. సోమవారం ఎంపిడివో కార్యాలయంలో ఏర్పాటు చేసిన అత్యవసర రివ్యూ మీటింగ్‌లో వారు మాట్లాడుతూ వర్షాలకు నష్టపోయిన రైతులందరిని ప్రత్యక్షంగా కలువాలని వారికి ప్రభుత్వం అండగా ఉంటుందనే భరోసా కల్పించాలన్నారు. ప్రతి ఒక్క అధికారి సెలవు తీసుకోకుండా ప్రజల సమస్యల పరిష్కారంలో దృష్టిపెట్టిలని నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదన్నారు. ఇటీవల కురిసిన అకాల వర్షాలకు ప్రజలు వారి జీవన గమనాన్ని కోల్పోయరన్నారు. ముఖ్యంగా ఆలేరు, రాజులకొత్తపల్లి, రావిరాల, వి.ఎస్ లక్ష్మిపురం, ముదుపుగల్, అయోధ్య, సితరాంపురం లాంటి గ్రామాల్లో చెరువు కట్టలు తెగిపోవడంతో రైతులు చాలా వరకు నష్టపోయారని వారిని ఆదుకునే విధంగా ఎఈ, డిఈలు రైతులతో మమేకమై రైతులకు జరిగిన నష్టాన్ని సర్వే చేసి నివేదిక అందించి రైతులకు నష్టపరిహారం అందేవిధంగా చూడాలన్నారు. అలాగే వరదలకు కొట్టుకపోయిన పశువులు, గొర్రెలు,మేకల వివరాలను తీసుకోవాలన్నారు. మహబూబాబాద్ జిల్లాను రెడ్ అలెర్ట్‌గా ప్రకటించినందున ఇంకా కొన్నిరోజులు భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున రైతుల శ్రేయస్సు కోసం పనిచేసి వారిని ఆదుకునే విధంగా సహాయక చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో వరద ప్రభావం వల్ల రైల్వే ట్రాక్ తెగిపోవడంతో పరిసర ప్రాంత రైతులు తీవ్రంగా నష్టపోయారని వారిని ఆదుకోవాలని రైల్వే డియంకు ఇటీవల విన్నవించగా సానుకూలంగా స్పందించి సహాయక చర్యలు చేపడుతామని తెలిపారన్నారు. ఈ సమావేశంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య పనులను నిర్విరామంగా కొనసాగించాలి

**నల్లబెల్లి, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త**

గ్రామాలలోని పంచాయతీ సిబ్బంది, పారిశుద్ధ్య కార్యక్రమాలను నిర్విరామంగా కొనసాగించాలని డీఎల్‌పివో రాజీవ్‌కుమార్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని సోమవారం పల్లె ప్రగతి పనులతో పాటు స్మశానవాటిక నర్సరీలు, పల్లె ప్రకృతి వనాలను ఆయన పరిశీలించారు. వాటి నిర్వాహణను సక్రమంగా జరిగేలా చూడాలని ఆయన సిబ్బందిని ఆదేశించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు ఆరోగ్య ఉపకేంద్రాలు, వీదుల్లో పరిసరాలను ఎప్పకటిప్పుడు పరిశుభ్రంగా ఉండేలా పారిశుద్ధ్య పనులను క్రమం తప్పకుండా నిర్విరామంగా జరిగేలా చూడాలని ఆయన పేర్కొన్నారు. జనావాసాల మధ్య బురద గుంటలు లేకుండా చేయడంతో పాటు పిచ్చి మొక్కలను తొలగించి దోమల నివారణ చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. సీజనల్ వ్యాదులు ప్రభలకుండా నిత్యం ఫాగింగ్ కార్యక్రమాలు చేపట్టి బ్లీచింగ్ పిచికారి చేస్తూ ప్రజా ఆరోగ్యాన్ని కాపాడాలన్నారు. అనంతరం మండల కేంద్రంలోని



గ్రామపంచాయతీ ఆవరణంలో కాళోజి నారాయణరావు జయంతి సందర్భంగా ఆ మహానుభావుడి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి పసరగొండ రవి, పంచాయతీ కార్యదర్శులు, ధర్మేందర్, సుధాకర్, పంచాయతీ సిబ్బంది రఘువరణ్, అఫ్రోజ్, మల్టీపర్పస్ వర్కర్లు చక్రపాణి, దిలీప్, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# విఫలమైన కాంగ్రెస్ : ఎర్రబెల్లి దయాకర్‌రావు

**అధికారంలోకి వచ్చి తొమ్మిదినెలలైనా మొదలుకాని పనులు.. రైతు రుణమాఫీలోను విఫలం**



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

బీఆర్ఎస్ ప్రభుత్వంలో రాష్ట్రమంత్రిగా పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యేగా ప్రజలకు సేవలు అందించాలనే ఉద్దేశంతో పలు అభివృద్ధి పనులను మంజూరు చేసి శంకుస్థాపన చేయడం జరిగిందని, కానీ రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చి తొమ్మిది నెలలైనా ఆ పనులను మొదలుపెట్టడంలో విఫలమైందని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. సోమవారం పాలకుర్తి నియోజకవర్గంలో నిలిచిన అభివృద్ధి పనులు కొనసాగించేలా, అదేవిధంగా పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయాలని డిమాండ్‌చేస్తూ బీఆర్ఎస్‌పార్టీ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌భాషాకు వినతిపత్రంను అందచేశారు. అనంతరం దయాకర్‌రావు మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలని ఉద్దేశంతో నియోజకవర్గంలో ఉన్న ప్రభుత్వ ఆస్పత్రికి 30పడకల నుంచి 50పడకలకు పెంచుతూ రూ.1750లక్షలతో మంజూరు చేసి శంకుస్థాపన చేయడం జరిగిందని కానీ రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చి తొమ్మిదినెలలు కావస్తున్నా నేటి వరకు కూడా పనులను మొదలుపెట్టలేదని, ప్రజల మెరుగైన ఆరోగ్య అవసరాలకోసం ఈవిషయం ప్రభుత్వం దృష్టికి తీసుకవెళ్లి సత్వరమే మొదలుపెట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా నియోకజవర్గంలోని శ్రీసోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం, వల్మిడి శ్రీసీతారామస్వామి దేవస్థానం, బమ్మెర పోతన ప్రాంగణాలను టూరిజం సర్క్యూట్‌గా ఏర్పాటు చేస్తూ దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు వసతి కల్పించాలనే సంకల్పంతో రూ.2500లక్షలతో టూరిజం హోటల్‌ను మంజూరు చేసి శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. మండలంలోని బమ్మెర గ్రామంలో మహాకవి బమ్మెరపోతన ప్రాంగణం అభివృద్ధికోసం రూ.1400లక్షలు మంజూరు చేయడం జరిగిందని, వల్మిడి గ్రామంలోని శ్రీసీతారామచంద్రస్వామ దేవస్థానం పునరుద్దరణ పనులు అత్యంత వైభవోపేతంగా నిర్మించడం జరిగిందని, సమయానుభావం వలన కొన్నిపనులు చేయలేకపోయామని, అలాగే కొడకండ్ల మండలకేంద్రంలోని పద్మశాలీల జీవనోపాధిని దృష్టిలో ఉంచుకొని రూ.6100లక్షలతో మినీ టెక్స్‌టైల్ పార్కు మంజూరు చేసి శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. కానీ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌పార్టీ తొమ్మిదినెలలైనా అభివృద్ధి పనులుకొనసాగించేందుకు చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటని, ఇప్పటికైనా నియోజకవర్గ అభివృద్ధి పనులను మొదలుపెట్టాలని కోరారు. అదేవిధంగా రాష్ట్రంలో అధికారంలోకి రాగానే రైతులకు రెండులక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి తొమ్మిది నెలలు కావస్తున్నా నేటి వరకు సుమారు నలభైశాతం మంది రైతులకు రుణమాఫీ జరిగిందని మిగతా రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు. నియోజకవర్గంలోని పాలకుర్తి, దేవరుప్పుల, కొడకండ్ల మండలాల్లో రైతులకు చాలావరకు రుణమాఫీ జరగక అయోమయ స్థితిలో ఉన్నారని, మిగతా రైతులకు రుణమాఫీ జరిగేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని తెలిపారు. అలాగే నియోకజవర్గంలోని పాలకుర్తి, దేవరుప్పుల, కొడకండ్ల మండలాల్లో ఇటీవల కురిసిన అకాల వర్షాలకు పంటలు దెబ్బతిన్నాయని, నష్టపరిహారం చెల్లిస్తూ కూలిపోయిన ఇండ్ల బాధితులకు డబుల్‌బెడ్‌రూం ఇండ్లు మంజూరు అయ్యేలా ప్రభుత్వం దృష్టికి తీసుకవెళ్లి సత్వరమే న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. నియోజకవర్గంలోని మండలాల్లో గత ప్రభుత్వ హయాంలో మంజూరైన ఎస్‌డీఎఫ్ సీఆర్‌ఆర్, యంఆర్‌ఆర్ ద్వారా పనులు మంజూరు చేయడం జరిగిందని, రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చి నెలలు గడుస్తున్నా నేటివరకు పనులు మొదలుపెట్టలేదని ఈవిషయమై ప్రభుత్వం దృష్టికి తీసుకవెళ్లి పనులు సత్వరమే జరిగేలా తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

# కలెక్టరేట్‌లో కాళోజి జయంతి వేడుకలు



**మహబూబాబాద్, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త**

మహాకవి కాళోజి నారాయణరావు 110వ జయంతి సందర్భంగా సోమవారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ కాళోజి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి వెంట జిల్లా అధనపు కలెక్టర్ లెనిన్‌వత్స వ్‌టోప్పో, డేవిడ్, ఆయా శాఖల అధికారులు నర్సింహరావు, వెంకటేశ్వర్లు, సురేష్, డిహెచ్‌వో మరియన్న, విజయ నిర్మల, హరిప్రసాద్, పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# యూడైస్ ప్లస్ పథకంపై సమీక్ష

**జిల్లా అధనపు కలెక్టర్ లెనిన్‌వత్స వ్‌టోప్పో**

**మహబూబాబాద్, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త**



యూడైస్ ప్లస్ పథకం ద్వారా పాఠశాలల బలోపేతం వివరాల సేకరణపై సోమవారం ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో జిల్లా అధనపు కలెక్టర్ లెనిన్‌వత్స వ్‌టోప్పో మాట్లాడుతూ జిల్లాలోని 1219 ప్రభుత్వ, ప్రైవేట్ ఎయిడెడ్, మహాత్మజ్యోతిబాపులే, మైనార్టీ, గిరిజన, గురుకుల పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థిని విద్యార్థుల పూర్తి వివరాలను నమోదు చేయాలని దాని ద్వారా ప్రతి విద్యార్థికి పర్మినెంట్ ఎడ్యుకేషన్ నెంబర్ వస్తుందన్నారు. ప్రతి పాఠశాలలో టాయిలెట్స్, త్రాగునీరు, విద్యుత్, బ్లాక్‌బోర్డు, ఫ్యాన్, టేబుల్స్, క్లాస్‌రూమ్స్ తదితర అన్ని వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని తద్వారా ప్రభుత్వం నుండి నిదులు మంజురయ్యే అవకాశం ఉందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాధికారి రాజేశ్వర్, అన్నివిభాగాల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# కాళోజి సాహిత్యం తెలంగాణ సమాజాన్ని ప్రభావితం చేసింది..

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



**ప్రభాతవార్త ప్రతినిధి – జయశంకర్ భూపాలపల్లి**

కాళోజి సాహిత్యం తెలంగాణ సమాజాన్ని ప్రభావితం చేశాయని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. కాళోజి జయంతిని పురస్కరించుకొని సోమవారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ కాళోజి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మీ, అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మండల పరిషత్‌లో నేడు ఎమ్మెల్యే సమీక్ష

**గూడూరు, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త**

మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ ఈనెల 10న నియోజకవర్గ మండలాల పర్యటనలో భాగంగా గూడూరు మండల కేంద్రాన్ని సందర్శించనున్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆరోజు మధ్యాహ్నం ఇటీవల కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో నెలకొని ఉన్న ఇబ్బందులు, వరద ప్రభావిత ప్రాంతాల్లో తీసుకుంటున్న జాగ్రత్తలపై అధికారులతో సమీక్షించనున్నట్లు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయ వర్గాలు ప్రకటించాయి. మండలానికి చెందిన రెవెన్యూ, ఆర్‌అండ్‌బి, వైద్యఆరోగ్యశాఖ, విద్యుత్, ఇరిగేషన్, పిఆర్ శాఖల అధికారులు ఈ సమీక్ష సమావేశానికి హాజరు కావాలని కోరారు.

# జిల్లా జాతీయ పోషణ మాసం కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేయాలి



## జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

**ములుగు జిల్లా, ప్రభాతవార్త :**

సోమవారం జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలత లెనినా అధ్యక్షన జాతీయ పోషణ మాసం ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. మినీ ఆడిటోరియంలో జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారిణి స్వర్ణలత లెనినా మాట్లాడుతూ సెప్టెంబర్ 1 నుండి 30వ తారీఖు వరకు నిర్వహించబోయే జాతీయ పోషణ మాసం ప్రత్యేక డ్రైవ్ ఉద్దేశ్యం, జిల్లాలో సాధించాల్సిన లక్ష్యాలను గురించి వివరించారు. అనంతరం ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లాకలెక్టర్ మాట్లాడుతూ పోషకాహారం అనేది మనిషి జీవితానికి ఆయువు లాంటిందని, సరైన పోషకాహారం తోనే చక్కని ఆరోగ్యం ఉంటుందని చక్కని ఆరోగ్య వంతమైన మనుషులున్న సమాజం అన్ని విధాలుగా అభివృద్ది చెందుతుందని తద్వారా దేశ ఆర్థిక ప్రగతి పురోగమిస్తుందని కావున పోషకాహారం లోపాన్ని నివారించడం అంటే ఏ విధమైన ఆటంకాలు లేని దేశ అభివృద్ధిని సాధించడమే అని అన్నారు. కావున అంగన్వాడీ కేంద్రాల ద్వారా లబ్దిదారులకు ఇస్తున్న పౌష్టికాహారం వారు మాత్రమే వినియోగించేలా దాని ప్రాముఖ్యతను క్షేత్రస్థాయి పర్యటనలో / లబ్దిదారుల గృహ సందర్శనలో వివరించాలని అన్నారు. జిల్లా అధికారులు ముఖ్యంగా మండల ప్రత్యేకాధికారులు తమ క్షేత్రస్థాయి పర్యటనలో తప్పకుండా మీ మండలాల పరిధిలోని సామ్ మరియు మామ్ పిల్లలు ఉన్న గ్రామాలలో సందర్శించి వారి గృహ సందర్శన చేయాలని ఆదేశించారు. అదేవిధంగా జిల్లాలో గర్భిణీ స్త్రీలు, బాలింతలు మరియు పిల్లల్లో రక్తహీనత, ముఖ్యంగా సామ్ పిల్లల సంఖ్య 248ను మరియు మామ్ పిల్లల సంఖ్య 609ను సాధారణ స్థాయికి తీసుకువచ్చేందుకు క్షేత్ర స్థాయి నుండి జిల్లా స్థాయి అధికార యంత్రాంగం వరకు అంగన్వాడీ కార్యకర్తలు, సూపర్వైజర్లు, సిడిపిఓలు కృషి చేయాలని ఆదేశించారు. సెప్టెంబర్ 1 నుండి 30వ తారీఖు వరకు నిర్వహించబోవు ఈ ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా జన్ ఆందోళన్ పోర్టల్ జాతీయ స్థాయిలో ముందు వరుసలో ఉంచేలా కృషి చేయాలని సూచించారు. అనంతరం జాతీయ పోషణ మాసం పోస్టర్‌ను ఆవిష్కరించారు. దేశంలో ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించేందుకు తనవంతు కృషి చేస్తానని అందరిచేత ప్రతిజ్ఞ చేయించారు. అదనపు కలెక్టర్ శ్రీ మహేందర్ జీ, వైద్య అధికారులు, జిల్లా అధికారులు, సిడిపిఓలు, పోషన్ అభియాన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎంజిఎంలో యూనియన్ లీడర్ రాజమ్మ హల్‌చల్

# సుమలత అనే మహిళపై దాడి

**పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, ప్రభాతవార్త**

ఎంజిఎం ఆసుపత్రిలో యూనియన్ లీడర్ రాజమ్మ అందరూ చూస్తుండగానే సుమలత అనే మహిళపై దాడి చేస్తున్న ఫోటోలు, వీడియోలు ప్రచార మాధ్యమాల్లో హల్‌చల్ చేశాయి. వివరాల్లోకి వెళ్లితే.. ఎంజిఎం ఆస్పత్రిలోని పేషంట్ కేర్ విభాగంలో పని చేస్తున్న సుమలత అనే మహిళపై అదే విభాగానికి చెందిన యూనియన్ లీడర్‌గా వ్యవహరిస్తున్న అలకుంట్ల రాజమ్మ అందరూ చూస్తుండగానే సుమలత అనే మహిళను గొలుసులతో కట్టేసి దాడికి పాల్పడిన రాజమ్మ ఎంజిఎంలో ఉద్యోగం పెట్టించింది తానే కాబట్టి తనకు నెలనెలా మాముళ్ల ఇవ్వాలంటూ దాడి చేసింది. సుమలత ఫోనును కూడా పగలగొట్టి తీవ్రంగా గాయపరిచిందని తెలుస్తోంది. సదరు గాయపడిన మహిళ వరంగల్ మట్టెవాడ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



# బల్దియాలో గ్రీవెన్స్‌కార్యక్రమం

## విజ్ఞప్తులు స్వీకరించిన అదనపు కమిషనర్, అధికారులు

**పోచమ్మ మైదాన్ కార్పొరేషన్,ప్రభాతవార్త**

ప్రజావాణి (గ్రీవెన్స్) కార్యక్రమాన్ని పురస్కరించుకుని సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో కౌన్సిల్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అదనపు కమిషనర్ రాజేందర్ రెడ్డితో పాటు వివిధ విభాగాలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించి పరిష్కార నిమిత్తం అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు విభాగాల వారీగా అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈలు ప్రవీణ్ చంద్ర, రాజయ్య, సిఎంహెచ్ఓ డా.రాజేష్, ఇన్‌ఛార్జి సిపి రవీంద్ర రాడేకర్ బయాలజిస్టు మాధవరెడ్డి, హెచ్ఓ రమేష్, డిఎఫ్ఓ శంకర్ లింగం, వెటర్నరీ వైద్యులు డా.గోపాలరావు, టిపిఆర్ఓ కోల రాజేష్ కుమార్ గౌడ్, డిప్యూటీ కమిషనర్ కృష్ణారెడ్డి, టిఓ బిర్రు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.





## తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పును స్పీకర్ వెంటనే విచారణ చేసి నిర్ణయం వెల్లడించాలి

**-బోయినపల్లి వినోద్‌కుమార్**

**ప్రభాతవార్త- బాలసముద్రం:**

బిఆర్ఎస్ బిఫామ్‌పై గెలిచి, పార్టీ మారిన నలుగురు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై స్పీకర్ విచారణ చేసి త్వరగా నిర్ణయం తీసుకోవాలని మాజీ పార్లమెంట్ సభ్యులు బోయినపల్లి వినోద్‌కుమార్ పేర్కొన్నారు. సోమవారం హనుమకొండలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరిన శాసన సభ్యులు కడియం శ్రీహరి, దానం నాగేందర్, తెల్లం వెంకట్రావులపై శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ వద్ద ఉన్న పిటిషన్లపై తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగిందని సుదీర్ఘమైన చర్చల అనంతరం తెలంగాణ అత్యున్నత న్యాయస్థానం నాలుగు వారాలలోపు ఈ పిటిషన్‌పై నిర్ణయం తీసుకోవాలని స్పీకర్‌ను ఆదేశించిందని అన్నారు. బీఆర్ఎస్ ఇచ్చిన పిటిషన్‌పై స్పీకర్ గడ్డం వెంటనే స్పందించి నాలుగు వారాల్లోపు చర్యలు తీసుకోవాలని... లేనిచో హైకోర్టు మళ్లీ జోక్యం చేసుకోవాల్సి వస్తుందని అన్నారు. 2004-09 తాను హనుమకొండ పార్లమెంట్ సభ్యుడుగా ఉన్న సమయంలో పార్టీ నిర్ణయానికి వ్యతిరేకంగా పనిచేసి అప్పటి ఎంపీ ఆలే నరేంద్రపై స్పీకర్ సోమనాథ్ చటర్జీ పిటిషన్ వేశామని గుర్తు చేశారు. పార్టీ మారిన సభ్యుల విషయంలో పార్టీల స్పీకర్లు నాన్చుడు ధోరణి తీరుతో తీర్పు ఆలస్యం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. సశాసన సభ్యులు గాని పార్లమెంట్ సభ్యులు గానీ పార్టీ నిర్ణయానికి వ్యతిరేకంగా ఓటు వేసిన పార్టీ మారిన అనర్హత వేటు వేయాలని 1985లో రాజీవ్‌గాంధీ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు ఇలాంటి స్పీకర్లు ఉంటారని అనుకోలేదని అన్నారు.

# వరంగల్ వార్త

## కాళోజి జయంతి వేడుకలు



**నడికూడ,ప్రభాతవార్త:**

నడికూడ మండలంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో కాళోజి నారాయణ రావు జయంతి వేడుకలు నిర్వహించారు.ఎంపిడిఓ సీహెచ్ శ్రీనివాస్ కాళోజి చిత్ర పటానికి పూలమాల ఘన నివాళి అర్పించారు.తెలంగాణ సాహిత్యాన్ని ప్రపంచానికి చాటిన ఆదర్శప్రాయుడు అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది గోవింద్ నవీన్‌కుమార్,మహ్మద్ ఆసిఫ్,సాగర్,రాధిక,స్వప్న,ప్రకాశ్ ఫీల్డ్ అసిస్టెంట్ రాములు,రాజేందర్‌లు ఉన్నారు.

**తహశీల్దార్ కార్యాలయంలో**

నడికూడ మండల తహశీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో నాగరాజు కాళోజి నారాయణ రావు చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన తాళ్లపల్లి ప్రకాశ్ గౌడ్



**పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, ప్రభాతవార్త**

హైదరాబాద్‌లోని వారి నివాసంలో జిటిపి వరంగల్ జిల్లా అధ్యక్షులు, జిటిపిఓ వరంగల్ జాయింట్ సెక్రటరీ తాళ్లపల్లి ప్రకాశ్ గౌడ్ వరంగల్ గోపా ప్రతినిధులతో కలిసి శాలువా, పూలబొకేతో సత్కరించారు. ఇందులో వరంగల్ గోపా అధ్యక్షులు డా.లక్ష్మీ నారాయణ, ప్రధాన కార్యదర్శి డా.బొమ్మెర కుమారస్వామి, రామగోని సుధాకర్, అనగాని సదానందం గౌడ్, కోల రాజేష్ గౌడ్, కల్లెపు కిరణ్ కుమార్ గౌడ్, హన్మకొండ గోపాఅధ్యక్షులు చిర్రా.రాజు గౌడ్,కుమార్‌గౌడ్, సూరజ్‌గౌడ్ పాల్గొన్నారు.

## నివాళ్లర్పించిన అదనపు కమిషనర్, అధికారులు

**పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, ప్రభాతవార్త**

ప్రముఖ కవి, పద్మభూషణ్ కాళోజీ నారాయణ రావు 110 జయంతి పురస్కరించుకుని సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అదనపు కమిషనర్ సిహెచ్.రాజేందర్ రెడ్డి వివిధ విభాగాలకు చెందిన ఉన్నతాధికారులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా నివాళ్లు అర్పించిన వారిలో ఎస్ఈలు ప్రవీణ్ చంద్ర, రాజయ్య, సిఎంహెచ్ఓ డా.రాజేష్, పిఆర్ఓ బయాలజిస్టు మాధవరెడ్డి, హెచ్ఓ రమేష్, డిఎఫ్ఓ శంకర్ లింగం, వెటర్నరీ వైద్యులు డా.గోపాలరావు, టిపిఆర్ఓ కోలా రాజేష్ కుమార్ గౌడ్, డిప్యూటీ కమిషనర్ కృష్ణారెడ్డి, టిఓ బిర్రు శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



# జాతీయస్థాయి క్రీడలకు ఎంపికైన కృష్ణవేణిని అభినందించిన కలెక్టర్

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : జిల్లాలోని స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గం విశ్వనాథపురానికి చెందిన మాచర్ల కృష్ణవేణి జాతీయస్థాయి క్రీడలకు ఎంపిక కావడంపట్ల జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్‌తో కలిసి అభినందించారు. స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గం విశ్వనాథపురానికి చెందిన మాచర్ల కృష్ణవేణి జనగామ డబ్ల్యుసీడీ అండ్ ఎస్‌సీలో అకౌంటెంట్‌గా పనిచేస్తున్నారు. ఈనెల 21 నుంచి 23వరకు ఝార్ఖండ్‌లోని రాంచీ



స్టేడియంలో ప్యారాత్రోబాల్ క్రీడలు జరుగనున్నాయని, కృష్ణవేణి క్రీడలపట్ల ఉన్న ఆసక్తితో జాతీయస్థాయి క్రీడలకు ఎంపికైంది. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా, అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ లు కృష్ణవేణి ని సోమవారం కలెక్టరేట్‌లో అభినందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయస్థాయిలో జిల్లాకు మంచి పేరు తీసుకరావాలని వారు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారిణి జయంతి, జిల్లా స్పోర్ట్స్ అధికారి వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఫోన్ పోయిందా.... ఐతే చింతించకండి

### - సీ.ఇ.ఐ.ఆర్ పోర్టల్ ఉందిగా..

### - సీఐ పి.దామోదర్‌రెడ్డి

జనగామ టౌన్, సెప్టెంబరు 9 ప్రభాతవార్త :



సెల్ ఫోన్ పోయిందా... యజమానులు తమ ఫోన్ పోగొట్టుకుంటే చింతించవద్దని, తక్షణమే సీ.ఇ.ఐ.ఆర్ పోర్టల్‌లో ఫిర్యాదుచేయాలని జనగామ సీఐ పి.దామోదర్‌రెడ్డి ప్రజలకు సూచించారు. జనగామ జిల్లా పరిధిలో సెల్‌ఫోన్ యజమానులు పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ల ఆచూకి కనుగొని పోలీసులు స్వాధీనం చేసుకున్న సెల్‌ఫోన్లను సోమవారం సీఐ దామోదర్‌రెడ్డి చేతుల మీదుగా సెల్‌ఫోన్ యజమానులకు అందచేశారు. అనంతరం సీఐ దామోదర్‌రెడ్డి మాట్లాడుతూ దొంగతనం కాని పోగొట్టుకున్న సెల్‌ఫోన్ల ఆచూకీ పోలీస్‌స్టేషన్‌పరిధిలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, సి.ఇ.ఐ.ఆర్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయగా ఫోన్లను గుర్తించి సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకోవడం జరిగిందని, సెల్‌ఫోన్ దొంగతనాల నుంచి విముక్తి కల్పించడంకోసం డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలీ కమ్యూనికేషన్ సీ.ఇ.ఐ.ఆర్. పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకరావడం జరిగిందని తెలియచేశారు. ఈ పోర్టల్ ద్వారా మంచి ఫలితాలు రాబట్టడం జరుదుతుందని, ఎవరైనా మొబైల్ పోగొట్టుకున్నా లేదా దొంగిలించబడినా వెంటనే సీ.ఇ.ఐ.ఆర్. పోర్టల్‌లో బ్లాక్‌చేసి సంబంధిత పోలీస్‌స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని సీఐ దామోదర్‌రెడ్డి ప్రజలకు సూచించారు. ఈకార్యక్రమంలో ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## చరిత్రను వక్రీకరిస్తున్న బీజేపీ

### - సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి.అబ్బాస్

జనగామ టౌన్, సెప్టెంబరు 9 ప్రభాతవార్త : భూములు పంచింది కమ్యూనిస్టులు, త్యాగాలు చేసింది కమ్యూనిస్టులు కానీ చరిత్రను బీజేపీ వక్రీకరిస్తుందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు ఎండి.అబ్బాస్ ఆరోపించారు. జనగామ సీపీఎం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ వ్యాప్తంగా ఈనెల 1నుంచి 17వరకు వక్షోత్స వాల కార్యక్రమాలు నిర్వహిస్తున్నందున ఇందులో భాగంగా జనగామ పట్టణంలోని నెహ్రూపార్కు వద్ద సోమవారం అమరుల యాదిలో శౌర్యయాత్ర సభను పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ అధ్యక్షతన నిర్వహించగా సభకు సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు ఎండి.అబ్బాస్ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ప్రాణాలను కమ్యునిస్టులు బలిదానం చేసి తెలంగాణ ప్రాంతంలో జాగిర్దారులు భూస్వాముల నుంచి గుంజి పేదలకు పంచడం జరిగిందన్నారు. పోరాటాలతో సంబంధం లేని బీజేపీ పార్టీ సాయుధ పోరాటాన్ని వక్రీకరించే దుర్మార్గమైన పద్ధతికి ఒడిగట్టిందనానరు. సాయుధ పోరాటం హిందూ ముస్లింల మధ్య జరిగిన పోరాటంగా చిత్రీకరిస్తూ చరిత్రను వక్రీకరిస్తున్నారని, సాయుధ పోరాటంలో అనేకమంది ముస్లింలు కూడా నైజాంకు వ్యతిరేకంగా పోరాడి అమరులైనారన్నారు. చరిత్రను వక్రీకరిస్తున్న తప్పుడు పద్ధతులను ప్రజలు ఎండగట్టాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో సీపీఎం జిల్లాకార్యదర్శి కనకారెడ్డినడ, కార్యదర్శి వర్గసభ్యులు రాపర్తిరాజు, సాంబరాజు యాదగిరి, ఈ.అహల్య, శేఖర్, జిల్లాకమిటీసభ్యులు గోపి, ఉపేందర్, చందు, దస్తగిరి, కృష్ణమూరినత, వెంకటమల్లయ్య, నాయక్, కళ్యాణి, లలిత, బీరయ్య తదితరులు పాల్గొన్నారు.



## సేవాలాల్‌సేన ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

తరిగొప్పుల, సెప్టెంబరు 9 ప్రభాతవార్త :



సేవాలాల్ సేన మండల కమిటీ అధ్యక్షుడు సభావత్ అల్వతి నాయక్ ఆధ్వర్యంలో పదవ ఆవిర్భావ దినోత్స వాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలో సోమవారం జెండా ఆవిష్కరించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా సేవాలాల్‌సేన జిల్లా రైతుసేన అధ్యక్షుడు ముడావత్ రాజునాయక్ హాజరై మాట్లాడుతూ కల్పించిన హక్కులు, జాతి మనుగడతోపాటు రాజ్యాధికార సాధనే లక్ష్యంగా సేవాలాల్ సేన పనిచేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గిరిజనులకు ఇచ్చిన ప్రతీ హామీలను వెంటనే అమలు చేయాలని కోరుతూ గిరిజన లంబాడీలకు అన్నిరంగాలలో సముచిత స్థానం కల్పించాలని, గిరిజన రిజర్వేషన్‌పెంపు పంచాయతీ పరిధిలో అన్నిశాఖల ఉద్యోగాలు గిరిజనులచే భర్తీ చేయాలని, మైదాన ప్రాంత గిరిజనులకోసం ప్రతీ జిల్లాకేంద్రంలో ఐటీడీఏ ఏర్పాటుచేయాలని, ప్రత్యేక ఎస్టీ కమిషన్, ట్రైబల్ అడ్వయిజర్ కమిటీని వెంటనే ఏర్పాటు చేయాలని, బంజారాలను గౌరవించి మంత్రి పదవి కేటాయించి నామినేటెడ్ పదవులలో సముచిత స్థానం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు అజ్మీర కిషన్‌నాయక్, మండల ప్రధాన కార్యదర్శులు గుగులోతు ప్రవీణ్‌నాయక్, బానోతు సుమన్‌నాయక్, సలహాదారులు భూక్య ధనుష్‌నాయక్, జానునాయక్, మాజీ ఎంపీటీసీ జూంలాల్‌నాయక్, బానోతు యాదయ్య, పూల్‌సింగ్, లావుడ్య తిరుపతి, రవి, టోలియా, రాంధాస్, రమేష్, తిరుపతి, రాజేందర్ పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపట్ల ప్రతీ ఒక్కరు అప్రమత్తంగా ఉండాలి

రఘునాథపల్లి, సెప్టెంబరు 9 ప్రభాతవార్త :



సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రతీ ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతను పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్యాధికారి డాక్టర్ కమలహాసన్ అన్నారు. సోమవారం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి డాక్టర్ కమల్‌హాసన్ ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధులపట్ల మెడికల్ క్యాంప్ నిర్వహణలో భాగంగా మండలంలోని వెల్ది మోడల్‌స్కూల్ చదువుకునే 245మంది విద్యార్థులకు అదేవిధంగా ఖిలాషాపురం గ్రామంవద్ద గల కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో చదువుకునే 170మంది విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి సాయిబాబా, సీహెచ్‌ఓ రామ్‌కిషన్, మోడల్‌స్కూల్ ప్రిన్సిపాల్ వాసం వెంకటేశ్వర్లు, ఎస్‌ఓ సునీత, హెల్త్ అసిస్టెంట్స్ పాండరీ, విష్ణువర్ధన్‌రెడ్డినడ, ఏఎన్‌ఎంలు యశోద, కల్పనాదేవి, రేణుక, యమున, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## పాల ఉత్పత్తి దారుల సంఘం మండల అధ్యక్షులుగా అంజయ్య

రఘునాథపల్లి, సెప్టెంబరు 9 ప్రభాతవార్త : మండలకేంద్రంలో విజయడైరీ పాల ఉత్పత్తి దారుల సంఘం మండల సమావేశంలో మండల అధ్యక్షునిగా ఖిలాషాపురం గ్రామానికి చెందిన గద్దం అంజయ్యగౌడ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా నూతనంగా ఎన్నికైన అంజయ్యగౌడ్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి మండల అధ్యక్షులుగా పదవి అప్పగించడంతో తనపై బాధ్యత మరింత పెరిగిందన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో విజయడైరీని అభివృద్ధి చేసేందుకు తనవంతు కృషిచేస్తానని అన్నారు. ఈ ఎన్నికకు సహకరించిన నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి, దేవరుప్పుల, తరిగొప్పుల, లింగాలఘణపురం

## మాజీసర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీమంత్రి

దేవరుప్పుల, సెప్టెంబరు 9 ప్రభాతవార్త :



దేవరుప్పుల మండలం కడవెండి గ్రామానికిచెందిన మాజీ సర్పంచ్ కొమ్మగల్ల ఎల్లయ్య గత కొన్నిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మరణించగా సోమవారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు వారి ఇంటికి వెళ్లి ఎల్లయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులనుకలిసి పరామర్శించారు. కష్టపడ్డ ప్రతీ కార్యకర్తకు వారి కుటుంబాలకు అన్నివిధాల అండగా ఉంటానని కోరారు. వారి వెంట బీఆర్ఎస్‌నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## యువత సాయుధ రైతాంగ పోరాట పటిమను అలవర్చుకోవాలి

దేవరుప్పుల, సెప్టెంబరు 9 ప్రభాతవార్త :



యువత సాయుధ రైతాంగ పోరాట పటిమను అలవర్చుకోవాలని సీపీఐ జిల్లాకార్యదర్శి మోకు కనకారెడ్డి అన్నారు. రాష్ట్ర సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 1నుంచి 17వ తేదీవరకు జరిగేసాయుధ పోరాట వక్షోత్స వాల్లో భాగంగా సోమవారం ప్రజానాట్యమండలి కళాకారులతో శౌర్యయాత్రను దేవరుప్పుల మండలంలో ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మొదట కామారెడ్డిగూడెం గ్రామానికి చెందిన షేక్‌బందగీ తనవ్యవసాయ భూమిపై విస్నూరు దేశ్‌ముఖ్ రామచంద్రారెడ్డిపై కోర్టుకేసు గెలిచి ఇంటికి వస్తుందగా స్వగ్రామంలోదేశ్‌ముఖ్ గుండాలు హతమార్చారు. ఈసందర్భంగా ఆయన స్మారక స్థూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కడవెండి గ్రామంలో వీధులలో డప్పుచప్పుళ్లతో కళాకారులు అమరుల త్యాగాలను స్మరించారు. అనంతరం గ్రామంలోని దొడ్డికొమురయ్య స్మారక స్థూపానికి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పార్టీ జిల్లాకార్యదర్శివర్గ సభ్యుడు సింగారపు రమేష్ అధ్యక్షతన సభను ఏర్పాటుచేయగా జిల్లాకార్యదర్శి మోకు కనకారెడ్డి మాట్లాడారు. ఈనెల 17న జిల్లాకేంద్రంలోజరిగే భారీ బహిరంగ సభకు సీపీఐ(ఎం) కేంద్రకమిటీ సభ్యుడు రాజస్థాన్ సికార్‌ఎంపీ అమ్రారాం ముఖ్య అతిథిగా పాల్గొంటారని ప్రజలు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో గద్దం యాదగిరి, గొడిశాల రాములు, బత్తిని వెంకన్న, బెజగం ఎల్లయ్య, వేల్పుల వెంకన్న, వినోద్, బూర్గుల ప్రభాకర్, నాంపల్లిచంద్రమౌళి, పిడమర్తి అశోక్, చింతల విజయ, చాముండేశ్వరి, మానస, హరిత, అంజమ్మ పాల్గొన్నారు.

## మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి

దేవరుప్పుల, సెప్టెంబరు 9 ప్రభాతవార్త :



దేవరుప్పుల మండలకేంద్రంలో సోమవారం బస్టాండ్ చౌరస్తాలో ఆర్‌టీసీ యూత్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు హాజరై వడ్డించారు. కార్యక్రమంలో తీగల దయాకర్, పల్లాసుందర్‌రాంరెడ్డి, కారుపోతుల భిక్షపతి, బబ్బూరి యాదగిరి, గొడిశాల మల్లేష్, జోగు సోమనర్సయ్య, తోటకూరి దశరథ, చింత రవి, అలకుంట్ల యాదగిరి, చింత యాదగిరి, కారుపోతుల సందీప్, కారుపోతుల సారంగపాణి, సిహెచ్.రమేష్, మార్గం జగదీష్, నిమ్మల యాదగిరి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఆర్ఎంపి, పీఎంపీలపై దాడులు ఆపివేయాలి

**-అంబేద్కర్ సెంటర్ నుండి ఆర్డీవో కార్యాలయం వరకు భారీగా శాంతియుత ర్యాలీ**

*నర్సంపేట, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆర్ఎంపి, పీఎంపీలపై వైద్య ఆరోగ్యశాఖ మెడికల్ కౌన్సిల్ దాడులు ఆపివేయాలని గ్రామీణ వైద్యుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు హరిబాబు, నర్సంపేట డివిజన్ అధ్యక్షుడు స్వామినాథన్ కోరారు. ఇటీవల కొన్ని నెలలుగా రాష్ట్ర వ్యాప్తంగా ఆర్ఎంపి, పీఎంపీలపై అధికారులు దాడులు చేసి కేసులు నమోదు చేశారు. అందుకు నిరసనగా నర్సంపేట డివిజన్ పరిధిలోని అన్ని గ్రామాల ఆర్ఎంపీ, పీఎంపీలు, నర్సంపేట పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ నుండి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం మీదుగా ఆర్డీవో కార్యాలయం వరకు శాంతియుత ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ ప్రథమ చికిత్స చేస్తూ ఆపదలో ఆదుకుంటున్న ఆర్ఎంపి, పీఎంపీలపై ప్రభుత్వ అధికారులు దాడులు చేయడం సమంజసమని ప్రశ్నించారు. గత



ఉమ్మడి రాష్ట్రంలో నర్సంపేట సివిల్ ఆసుపత్రిలో తెలంగాణ పరిధి జిల్లాల ఆర్ఎంపి, పీఎంపీలకు శిక్షణ ఇచ్చారని పేర్కొన్నారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం గ్రామీణ వైద్యులకు శిక్షణ ఇస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని కోరారు. దాడులకు నిరసనగా ఈ నెల 9 నుండి 12 వరకు గ్రామీణ వైద్య సేవలు నిలుపుదల చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ అధ్యక్షులు రమేష్, మండల అధ్యక్షుడు హనుమంతు, నల్లబెల్లి మండల అధ్యక్షుడు చక్రపాణి, చెన్నారావుపేట మండల అధ్యక్షులు నార్లపురి ఐలయ్య, ఖానాపురం మండల అధ్యక్షులు శంకరయ్య, రమేష్, నెక్కొండ మండల అధ్యక్షులు కుమారస్వామి, దుగ్గొండి మండల అధ్యక్షులు పుప్పాల శ్రీనివాస్, జిల్లా వైస్ ప్రెసిడెంట్లు పెండ్యాల మధు, సదానందం, నరేష్, జీవన్, సుధాకర్, దామోదర్, రఘుపతి, స్వామిగౌడ్, రహీమోద్దిన్, సాంబశివుడు, అనిల్, పాషా, సిరారుద్దిన్, శ్రీను, కిరణ్, శ్రీధర్, పలువురు గ్రామీణ వైద్యులు పాల్గొన్నారు.

**నల్లబెల్లిలో....:**గత నాలుగు నెలలుగా తెలంగాణ మెడికల్ కౌన్సిల్ నేషనల్ మెడికల్ కౌన్సిల్ జిల్లా వైద్యాధికారి ఆధ్వర్యంలో ఆర్ఎంపి, పీఎంపీ ప్రథమ చికిత్స వైద్యులపై దాడులు నిర్వహించి కేసులు నమోదు చేసి భయబ్రాంతులకు గురిచేస్తున్న సంఘటనలను నిరసిస్తూ నల్లబెల్లి మండల కేంద్రంలో ఆ సంఘం మండల అధ్యక్షుడు ఊట్కూరి చక్రపాణి అధ్యక్షతన నర్సంపేట పట్టణంలో జరిగిన శాంతియుత నిరసన ర్యాలికి మండలంలోని అన్ని గ్రామాల ఆర్ఎంపి, పీఎంపీ వైద్యులు భారీగా తరలివెళ్లారు. ముందుగా మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలిలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు చక్రపాణి మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే జిల్లా వైద్యాధికారితో పాటు ఎన్ఎంసి, టీజీఎంసి అధికారుల దాడులను ఆపివేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామీణ వైద్యులు పాల్గొన్నారు.

## నర్సంపేట వార్త

**నర్సంపేట, నల్లబెల్లి, చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం**

## పెండింగ్ స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలి

*నల్లబెల్లి, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త*



రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఓబీసీ విద్యార్థుల ఫీజు రియంబర్స్ మెంట్‌ను, పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్‌లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని కోరుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి పోస్టు కార్డు ద్వారా వినతిపత్రాన్ని అందజేసినట్లు తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్‌లను, ఫీజు రియంబర్స్మెంట్‌లను ప్రభుత్వం వెంటనే విడుదల చేసి పేద విద్యార్థులందరిని ఆదుకోవాలని ఆయన కోరారు. రాభోయే బడ్జెట్‌లో విద్యారంగానికి అధిక నిధులు కేటాయించాలని మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌ను వెంటనే విడుదల చేయాలని ఆయన పేర్కొన్నారు. ఉన్నత విద్యను అభ్యసించడానికి నిరుపేద విద్యార్థులందరిని ఆర్థికంగా ఆదుకోవాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. దీనికి సంబందించిన వినతిపత్రాన్ని స్థానిక పోస్టాఫిస్‌లోని లేఖ ద్వారా ప్రభుత్వానికి పంపించినట్లు బట్టు సాంబయ్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్త యాదగిరి, ఇనుగాల రవి తదితరులు పాల్గొన్నారు.

## మావో పోరాటా స్ఫూర్తితో ఉద్యమించండి

*నర్సంపేట, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త*



తాడిత, పీడిత ప్రజలంతా మావో పోరాట స్ఫూర్తితో ఉద్యమించి దేశంలో నూతన ప్రజాతంత్ర విప్లవాన్ని సాధించుకోవాలని సిపిఐఎంఎల్ మాస్ లైన్ నర్సంపేట డివిజన్ కార్యదర్శి అడ్డూరి రాజు పిలుపునిచ్చారు. సోమవారం నర్సంపేట డివిజన్ కేంద్రంలో మార్క్సిస్టు మహోపాధ్యాయులు చైనా విప్లవ రథ సారథి మావో 48వ వర్థంతి సంధర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అడ్డూరి రాజు మాట్లాడుతూ దేశంలోని ఏడు దశాబ్దాల పార్లమెంటరీ పాలనలో ప్రభుత్వాలు ప్రజలకు కనీసం ఉచితంగా నాణ్యమైన విద్య, వైద్య అందించడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలోని నరేంద్రమోడి రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వాలు ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయకుండా ఆదాని, అంబాని, టాటా, బిర్లా, లాంటి పెట్టుబడి దారుల ఆర్థిక దోపిడికి వత్తాసు పలుకుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎంఎల్ మాస్‌లైన్, ప్రజా సంఘాల డివిజన్ నాయకులు ధార లింగన్న, జవహర్‌లాల్, మనోహర చారి, రైతుసంఘం డివిజన్ నాయకులు శ్రీరామోజీ భద్రన్న, ఐఎఫ్టియు జిల్లా నాయకులు మోతే వీరారెడ్డి, రాజేందర్, ఆలీ, విలాస్ రెడ్డి, సుధాకర్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్యమకారుడికి ఘన నివాళి

*నెక్కొండ, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త*



మండల కేంద్రానికి చెందిన సీనియర్ ఉద్యమకారుడు కొమ్మారెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి అనారోగ్యంతో మృతిచెందగా ఆయన మృతదేహాన్ని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సతీమణి, మాజీ జడ్పిఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న సందర్శించి ఘన నివాళ్లర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతిని వ్యక్తం చేశారు. వారితో పాటు నెక్కొండ మండల బీఆర్ఎస్ నాయకులు నెక్కొండ పిఎసిఎస్ చైర్మన్ మారం రాము, మాజీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్‌రెడ్డి, కొమ్ము రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టీ కళాశాల వసతి గృహానికి సిసి రోడ్ ఏర్పాటు చేయాలని వినతి

*నర్సంపేట, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త*



ఎస్టీ కళాశాల వసతి గృహానికి సిసి రోడ్ ఏర్పాటు చేయాలని ఏబిఎస్ ఎఫ్, ఏఐఎఫ్‌డిఎస్, డివైఎఫ్ఐ సంఘాల ఆధ్వర్యంలో సోమవారం నర్సంపేట ఎంపీడీవో శ్రీనివాస్‌కి వినతిపత్రం అందించారు. అనంతరం విద్యార్థి నాయకులు ఏబిఎస్ఎఫ్, జిల్లా కార్యదర్శి బోట్ల నరేష్, ఏఐఎఫ్‌డిఎస్ జిల్లా కార్యదర్శి జన్ను రమేష్, డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి గడ్డమీది బాలకృష్ణ మాట్లాడుతూ నర్సంపేట మండలంలోని రాజుపేట గ్రామ శివారులోని ఉన్న గిరిజన సంక్షేమ కళాశాలలో 140 మంది గిరిజన విద్యార్థులు విద్యను అభ్యసించేందుకు వివిధ ప్రాంతాల నుండి కళాశాల వసతి గృహంలో అడ్మిషన్ పొంది పట్టణంలోని ఉన్న వివిధ ప్రభుత్వ ప్రైవేట్ కళాశాలకు వెళ్తున్న క్రమంలో కళాశాల వసతి గృహం నుండి మెయిన్ రోడ్ వరకు రోడ్డు మొత్తం బురుద కావడం వలన విద్యార్థులకు మరియు హాస్టల్‌కు వచ్చే సామాగ్రి తరలించే క్రమంలో వాహనాలు బురదలో దిగబడడం వలన విద్యార్థులకు ఇబ్బంది కలుగుతుందని కావున సంబంధిత అధికారులు స్పందించి ఎస్టీ కళాశాల హాస్టల్‌కు సిసి రోడ్ నిర్మాణం ఏర్పాటు చేయాల్సిందిగా ఎంపీడీవోని కోరారు. ఈ కార్యక్రమంలో వినయ్ కుమార్, రఘుపతి, ప్రశాంత్, శివ మల్లికార్జున్, సంపత్, హరిబాబు, గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## సిద్దార్ధ నగర్‌లో ప్రత్యేక పూజలు

*నర్సంపేట, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త*

పట్టణంలోని సిద్దార్థ నగర్‌లోని వినాయక విగ్రహం వద్ద ఏసీపీ కిరణ్‌కుమార్, డిప్యూటి ఎమ్మార్వో ఆకుల రవిలు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల్లో పిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు ఈదునూరి రవీందర్‌రెడ్డి, అబ్బు వెంకట్‌రెడ్డి, బిజెపి నియోజకవర్గ ఇంచార్జి వడ్డెపల్లి నరసింహారావులు, వెలర్నరి డాక్టర్ శ్రీకాంత్, మట్ట మధుసూదన్‌రెడ్డి, సిద్దార్థ విద్యాసంస్థల చైర్మన్ గోగుల ప్రభాకర్‌రెడ్డి సృజన, కేతిడి సంపత్‌రెడ్డి స్వర్ణలత, హైమావతి, శోభారాణి, వినోద, సునీత, రజిత, సోనబోయిన సారంగపాణి, రవిచందర్, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.



## మతోన్మాద దోపిడి వ్యతిరేక ఉద్యమాలకు రైతాంగ సాయుధ పోరాటం దిక్సూచి

*నర్సంపేట, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త*



మతోన్మాద అవినీతి అవకాశవాద దోపిడి విధానాలకు వ్యతిరేకంగా జరిగే ఉద్యమాలకు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం దిక్సూచి లాంటిదని ఎంసిపిఐయు జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తిని నింపేందుకు సెప్టెంబర్ 10 నుంచి సెప్టెంబర్ 17 వరకు గ్రామ గ్రామాన కార్యక్రమాలె చేపట్టాలని పిలుపునిచ్చారు. సోమవారం భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ వరంగల్ జిల్లా కమిటీ సమావేశం నర్సంపేటలోని ఓంకార్ భవన్‌లో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొత్తకొండ రాజమౌళి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ ఆనాడు తెలంగాణ ప్రాంతాన్ని తమ కబంధహస్తాల్లో బంధించుకొని ప్రజలను పీల్చి పిప్పి చేస్తున్న నైజాం రజాకార్లకు పటేల్ పట్వారి వ్యవస్థకు వ్యతిరేకంగా భూమి, వెట్టిచాకిరి విముక్తి కావాలని కుల మతాలకతీతంగా యావత్తు ప్రజానీకానికి కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో పోరాడి నైజాంను తరిమికొట్టి భారత దేశంలో అంతర్భాగంగా కలిపి చరిత్రలో నిలిపితే ప్రస్తుత మతోన్మాద బిజెపి పాలకులు చారిత్రాత్మక తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట ఉద్యమానికి మతం రంగు పులుముతూ చరిత్రను వక్రీకరిస్తూ ప్రజల్లో విషం చిమ్ముతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు గోనె కుమారస్వామి, జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కుసుంబ బాబురావు, వంగల రాగసుధ, నాగెల్లి కొంరయ్య, వెంకన్న, సంధ్య, జగదీశ్వర్, రాజా సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

## కుమారస్వామి గౌడ్‌కు మోకుదెబ్బ నాయకులు నివాళులు

*నర్సంపేట, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త*

నర్సంపేట మండలం ఇటుకాలపల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో బోడిగే కుమారస్వామి గౌడ్ స్వర్గస్తులయ్యారు. విషయం తెలిసిన గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ ఆయన స్వగృహంలో కీ.శే.కుమారస్వామిగౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుమారస్వామి గౌడ్ కుమారులు కిరణ్‌గౌడ్, అశోక్ గౌడ్, ప్రవీణ్ గౌడ్‌లను పరామర్శించారు. మోకుదెబ్బ జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకట్ గౌడ్, రాష్ట్ర కార్యదర్శి మద్దెల సాంబయ్య గౌడ్, నర్సంపేట పట్టణ అధ్యక్షులు గండి గిరిగౌడ్, ఇటుకాలపల్లి గౌడ సంఘం అధ్యక్షులు బుర్ర ఆనందం గౌడ్, కక్కెర్ల కుమార్ గౌడ్, సుధాకర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, మల్లయ్య గౌడ్, కనుకయ్య గౌడ్, రవీందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాతినిధ్య హోదాను పొందిన ఐఎన్‌టియుసి



భూపాలపల్లి, సెప్టెంబర్09, (ప్రభాతవార్త) సింగరేణిలో ప్రాతినిధ్య హోదా పత్రాను సోమవారం హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్‌ప్రసాద్ ఆధ్వర్యంలో భూపాలపల్లి ఏరియా బ్రాంచీ వైస్ ప్రెసిడెంట్ జోగ బుచ్చయ్య, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ వసునూటి రాజేందర్‌లు అందుకున్నారు. గత ఏడాది డిసెంబర్ 27న సింగరేణిలో సీక్రెట్ బ్యాలెట్ ద్వారా సింగరేణిలో గుర్తింపు, ప్రాతినిధ్య హోదా కోసం ఎన్నికలు కార్మిక మంత్రిత్వ శాఖ నిర్వహించింది. ఈఎన్నికల్లో సింగరేణి వ్యాప్తంగా గుర్తింపు సంఘంగా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) గెలుపొందింది. సింగరేణి వ్యాప్తంగా 11 ఏరియాల్లో 14178 ఓట్లతో ఆరు ఏరియాల్లో ప్రాతినిధ్య సంఘంగా ఐఎన్‌టియుసి నిలిచింది. రెండు ఏళ్ల కాలపరిమితి కలిగిన ప్రాతినిధ్య హోదా పత్రాను అందుకోవటం జరిగింది. ఈ సందర్భంగా జోగ బుచ్చయ్య మాట్లాడుతూ కార్మికుల సంక్షేమంతో పాటు సింగరేణి మనుగడ ఉత్పత్తి ఉత్పాదకతల కోసం దృష్టి సారించటం జరుగుతుందని వెల్లడించారు. త్వరలోనే ప్రాతినిధ్య హోదాను దక్కించుకున్న ఐఎన్‌టియుసి నాయకులుకు శిక్షణ కార్యక్రమం నిర్వహించను న్నారు. ఈకార్యక్రమంలో సెంట్రల్ కమిటీ నాయకులు రఘుపతిరెడ్డి, బి మధుకర్‌రెడ్డి, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## జయశంకర్ వార్త

జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హర్‌రావు, రేగొండ

## మత్తడి పోసేందుకు సిద్ధంగా గణపసముద్రం సరస్సు

**-29అడుగులకు చేరిన సరస్సు నీటిమట్టం**

**-నిండుకుండలా మారిన సరస్సు**

గణపురం, సెప్టెంబర్ 9, (ప్రభాతవార్త)



గత కొద్ది రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు గణప సముద్రం సరస్సుకు భారీగా వరద నీరు చేరింది. గత వారం రోజుల నుండి కురిసిన వర్షాలకు బుద్దారం, మైలారం, బాగిర్తిపేట పైనుండి వర్షపునీరు సరస్సులోకి చేరింది. దీంతో సరస్సు పూర్తి నీటిమట్టం 30అడుగులు ఉండగా సోమవారం నాటికి 29అడుగులకు చేరుకుంది. బుద్దారం, బాగిర్తిపేట చెరువులో నుండి నీటి ప్రవాహం రావడంతో సరస్సు నిండుకుండలా మారింది. మరో రెండు రోజుల్లో వర్షం కురిస్తే మత్తడి పోసేందుకు సరస్సు నిండుకుండలా ఉండడంతో మండలంలోని ప్రజలు సంతోష్ వ్యక్తం చేస్తున్నారు. సరస్సు ఆయకట్టు శివారులోని రైతులు పంట పొలాలకు సరిపడా నీరు అందుతుందని ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## కాంట్రాక్ట్ పద్దతిలో ఉద్యోగ నియామకాలు

భూపాలపల్లి, సెప్టెంబర్09, (ప్రభాతవార్త)

భూపాలపల్లి ప్రభుత్వ వైద్య కాలేజిలో కాంట్రాక్టు పద్దతిలో ఉద్యోగ నియామకాలు చేపట్టినట్లు మెడికల్ కాలేజి ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ సోమవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. కాంట్రాక్ట్ పద్దతిలో పనిచేసేందుకు ప్రొఫేసర్‌లు 14, అసోసియేట్ ప్రొఫేసర్‌లు 16, అసిస్టెంట్ ప్రొఫేసర్‌లు 29, సీనియర్ రెసిడెంట్‌లు 35, అనాటమి, ఫైద్రాలజి, బయోకెమిస్ట్రి, ఫార్మ కాలేజ, పథాలజి, మైక్రోబయాలజి, ఫోరెన్సిక్, మెడిసిన్, కమ్యూనిటి మెడిసిన్, జనరల్ మెడిసిన్, పిడియాట్రిక్, డెర్మటాలజి, వెనేరాలజి, జనరల్ సర్జరీ తదితర విభాగాల్లో అర్హులైన అభ్యర్థుల నుండి ధరఖాస్తులను ఆహ్వానించటం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులు స్వీయ ధృవీకరించిన సర్టిఫైడ్ కాపీలను జతపరచాలని కోరారు. ఈనెల 12న ఉదయం 10.30 గంటలకు నుండి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించే ఇంటర్వ్యూకు హాజరు కావాలని కోరారు.

## సేవల్లో ప్రజల మన్ననలు పొందాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహూల్ శర్మ**

**-మంజూర్‌నగర్‌లో ఐడిబిఐ కార్యాలయం ప్రారంభం**

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి



సేవల్లో ప్రజల మన్ననలు పొందాలని జయ శంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహూల్ శర్మ అన్నారు. సోమవారం భూపాలపల్లి మెయిన్ రోడ్ మంజూర్ నగర్‌లో ఐడిబిఐ భూపాలపల్లి బ్రాంచి కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈసందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ..రోజురోజుకు బ్యాంకుల ద్వారా లావాదేవీలు పెరిగిపోతున్న నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా సేవలు అందించాలని తెలిపారు. ప్రజల సౌకర్యార్థం 112వ బ్యాంక్ బ్రాంచి కార్యాలయం ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. వివిధ రకాల సేవల కొరకు బ్యాంకుకు వచ్చే ప్రజలను మన అతిథులుగా భావించి ఎలాంటి అసౌకర్యానికి గురికాకుండా మెరుగైన సేవలందించి సేవల్లో ప్రజల మన్ననలు పొందాలని ఆయన ఆకాంక్షించారు. ప్రభుత్వం నిర్దేశించిన విధంగా వివిధ రంగాలకు రుణాలు మంజూరు చేయాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో కేటీపీపి సీఈ ఎం.సిద్దయ్య, ఐడిబిఐ జోనల్ సిజిఎం శరత్ కామత్, జోనల్ డిప్యూటీ జిఎం వాసుదేవన్, రీజినల్ మేనేజర్ వెంకటేష్, బ్రాంచ్ మేనేజర్ జాటోత్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## 3వ రోజు ఘనంగా పూజలందుకున్న గణనాధుడు

మరిపెడ, సెప్టెంబర్9, (ప్రభాతవార్త)

మున్సిపాలిటి కేంద్రంలో సోమవారం ఆర్ఎస్‌ప్లాజా గణేష్ ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో మూడవ రోజు గణనాధునికి ఘనంగా పూజలు చేశారు. గణేష్ మండపం వద్ద గణేష్ మహారాజ్‌కి జై, గణపతి బొప్పా మోరియా అంటూ యువకులు, చిన్నారుల కేరింతలతో ఆధ్యాత్మికతను సంతరించుకుంది. గణనాధునికి నిర్వహించే నవరాత్రుల్లో ఆటలు, కథలు, భజనలు, భక్తిపాటలు, సంగీత కీర్తనలతో పలు రకాల కళలను ప్రదర్శించబడుతాయని ఆర్ఎస్‌ప్లాజా వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.

## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహూల్ శర్మ**

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి



సమస్య పరిష్కారానికి ప్రజావాణిలో ఇచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహూల్ శర్మ అన్నారు. సోమవారం సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని సమావేశపు హాలులో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల వినతులు స్వీకరించి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..జిల్లా వ్యాప్తంగా పలు సమస్యలతో కూడిన 25దరఖాస్తులు ప్రజావాణిలో వచ్చాయని తెలిపారు. వచ్చిన ప్రతి దరఖాస్తును పరిష్కారానికి చర్యలు తీసుకునేందుకు సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయి నుండి జిల్లాకి సంబంధించి వచ్చిన ప్రజావాణి దరఖాస్తులు అలాగే జిల్లా స్థాయిలో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. దరఖాస్తుల పరిష్కారానికి ప్రతి శాఖలో ప్రత్యేకంగా నోడల్ అధికారులను నియమించాలని, దరఖాస్తు పరిష్కార వివరాలు వెబ్‌సైట్‌లో అప్లోడ్ చేయాలని సూచించారు. మండల స్థాయిలో ప్రతి తహశీల్దార్ కార్యాలయంలో ప్రజావాణి నిర్వహిస్తున్నామని, మండల పరిధిలోని సమస్య అయితే సంబంధిత తహశీల్దార్ కార్యాలయంలో దరఖాస్తులు చేయాలని ఆయన స్పష్టం చేశారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మీ, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కరాటే పోటీలలో జిల్లాకు పతకాలు

భూపాలపల్లి రూరల్, సెప్టెంబర్ 9, (ప్రభాతవార్త)



సెప్టెంబర్ 8 ఆదివారం మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో రాజేంద్రప్రసాద్ కరాటే దూ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి కరాటే, కుంగ్ ఫూ ఛాంపియన్ షిప్ 2024 పోటీలలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రానికి చెందిన షావలిన్ డ్రాగనన మార్షల్ ఆర్ట్స్ అకాడమీ విద్యార్థులు పాల్గొని పలు విభాగాలలో పాల్గొని పతకాలు సాధించినట్లు సీనియర్ మాస్టర్ కరాటే శ్రీనివాస్(మాదాసి) సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు. ఈసందర్భంగా మాస్టర్ శ్రీనివాసన మాట్లాడుతూ..కటాస్ విభాగంలో ఎం.విధీష దేవి, టి.హారిణి బంగారు పతకాలు, స్పారింగ్ విభాగంలో ఎం.విద్విన్, ఆరాధ్య బంగారు పతకాలు, శ్రీవైష్ణవి వెండి, శ్రీనిత్య, మదీహా ఆనం రజత పతకాలు అదేవిధంగా వెపన్ కటాస్‌లో శ్రీనిత్య బంగారు, నితిన్, హరిణి వెండి పతకాలు, సాధించినట్లు పేర్కొన్నారు. పోటీలలో ప్రతిభ కనబరిచి పతకాలు సాధించిన విద్యార్థులను, సీనియర్ ఇన్స్‌పెక్టర్ గోనిక అశోక్‌లను సీనియర్ మాస్టర్‌లు పులిపాక మోహన్, సంతోష్, రవి, నాగలక్ష్మీలు ప్రత్యేకంగా అభినందించి పతకాలు అందజేసినట్లు ఈసందర్భంగా మాస్టర్ శ్రీనివాస్ తెలిపారు.

## ఎంజీఎం పాఠశాలలో తెలంగాణ భాష దినోత్సవ వేడుకలు

గణపురం, సెప్టెంబర్ 9, (ప్రభాతవార్త)



మండలంలోని ఎంజీఎం పాఠశాలలో ప్రజాకవి, నవయుగ వైతాళికుడు, పద్మ విభూషన్ శ్రీ కాళోజి నారాయణ రావు జయంతిని పురస్కరించుకొని తెలుగు భాష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గ్యాదంగి సతీష్ మాట్లాడుతూ..తెలంగాణ ప్రజా చైతన్య కవి శ్రీ కాళోజి నారాయణ రావు జయంతిని తెలంగాణ తెలుగు భాషా దినోత్సవంగా జరుపుకోవడం గర్వకారణమని కాళోజీ తన గళాన్ని కలం ద్వారా ఎలుగెత్తిన వెలుగు అని కవిత్వాన్ని ఖడ్గంగా మార్చి నిజాం ప్రభుత్వంపై తిరుగుబాటు చూపించిన మహనీయుడు ప్రజాస్వామ్యం అంటే అమ్మఒడి అని అర్థంలేని తడి అని కాపాడవలసిన బాధ్యత మనందరిదని తెలియజేసిన కాళోజి ఆదర్శాలను, సిద్ధాంతాలను కొనియాడారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్‌లు గ్యాదంగి తిరుపతి, గ్యాదంగి రమాదేవి, సిలువేరు శ్రీనివాస్, ప్రిన్సిపాల్ పెండ్యాల మధూకర్, తెలుగు భాష ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు ఏకు రవి కుమార్, గౌతమి, శ్రీలత, మౌనిక, స్వర్ణలత, తదితర ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## మావో ఆలోచన విధానంకై పోరాడుదాం

భూపాలపల్లి, సెప్టెంబర్09, (ప్రభాతవార్త)



కామ్రేడ్ మావో ఆలోచన విధానంకై పోరాడుదామని తెలంగాణ గోదావరిలోయ కార్మిక సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చంద్రగిరి శంకర్ అన్నారు. కామ్రేడ్ మావో చైనా భౌతిక పరిస్థితిని అంచనా వేసి విప్లవ పోరాటాలకు దోహదపడే అంశాలను కేవలం చైనాకే పరిమితం కాకుండా అనేక దేశాలకు ఉపయోగపడేట్లుగా మావో కృషి చేశాదని అన్నారు. ఆయన ఆలోచన విధానంలో భాగంగా తెలంగాణ సాయుధ పోరాటం నక్సల్స్ శ్రీకాకుళం, గోదావరిలోయ పోరాటాలు కొనసాగాయని అన్నారు. పెట్టుబడిదారులకు కోసం వస్తున్న చట్టాలను వ్యతిరేకిస్తూ కామ్రేడ్ మావో ఆశయ సాధన కోసం మనమంతా పనిచేయాలని కోరారు.

## పర్వతగిరి పాఠశాలలో కాళోజి జయంతి వేడుకలు

మహబూబాబాద్ రూరల్,సెప్టెంబర్9,ప్రభాతవార్త:



ప్రజాకవి కాలోజి నారాయణరావు జయంతి సందర్భంగా సోమవారం మండలంలోని పర్వతగిరి జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ప్రధానోపాద్యాయులు మందుల శ్రీరాములు కాళోజి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులందరు క్రమశిక్షణతో చదువుకొని పాఠశాలకు, కన్న తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు తీసుకరావాలన్నారు. కాళోజి నారాయణరావును స్పూర్తిగా తీసుకొని ముందుకు వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు రవికుమార్, ఉమారాణి, శ్రీనివాసులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎన్ఎంఎంఎస్ పుస్తకాల అందజేత

మహబూబాబాద్ రూరల్,సెప్టెంబర్9,ప్రభాతవార్త



తెలుగు సమితి ఆఫ్ నెబ్రస్కా, స్పూర్తి ఎడ్యుకేషన్ సొసైటి సమితి ఆధ్వర్యంలో సోమవారం కంబాలపల్లి జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో 8వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ఎన్ఎంఎంఎస్ పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాద్యాయులు శ్రీరాం రామేష్‌బాబు మాట్లాడుతూ స్పూర్తి ఫౌండేషన్ వారు ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద పిల్లలపై చూపించే ఔదర్యానికి కృతజ్ఞతలు తెలిపారు. స్పూర్తి ఎడ్యుకేషన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు రామసహాయం శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు ఎటువంటి లోటు లేకుండా అన్ని అవకాశాలు కల్పించాలనే ఉద్దేశ్యంతో పుస్తకాలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ పరీక్షల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు ఇంటర్మీడియెట్ వరకు ప్రతి సంవత్సరం రూ.12వేల చొప్పున స్కాలర్‌షిప్ వస్తుందని తెలిపారు. విద్యార్థిని విద్యార్థులు బాగా చదివి పరీక్షల్లో ఉత్తీర్ణత సాదించాలని అన్నారు. ఉపాద్యాయులు విష్ణువర్దన్, ఉప్పలయ్య, సోహెన్‌బీ, శ్రీనివాసరావు, శోభారాణి, తిరుపతి , సతీష్‌కుమార్, ఝాన్సీ, సోమేశ్వర్, వెంకటేశ్వర్లు, మల్లారెడ్డి, కృష్ణమూర్తి, వీరభద్రం, వెంకటేశ్వర్లు, యుగేందర్, కవిత, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాదుల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలి

మరిపెడ,సెప్టెంబర్9,ప్రభాతవార్త

ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు సీజనల్ వ్యాదులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ రవి ప్రజలకు సూచించారు. సోమవారం మండలంలోని సీతారంతండా, బాలినె ధర్మారం, ఉల్లెపల్లి, వీరారం, బాల్యతండా, రాంపురం, ఎల్లంపేట గ్రామాలతో పాటు ట్రైబల్ వెల్ఫేర్ డిగ్రీ కాలేజి, ట్రైబల్ గురుకులాల్లో వైద్య శిభిరాలు నిర్వహించారు. ఈ శిభిరాల్లో మొత్తం 230మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రతతోనే వ్యాదులు దూరమవుతాయన్నారు. భోజనానికి ముందు కాళ్లు, చేతులు శుభ్రం చేసుకోవాలని, కాచి చల్లార్చిన నీటిని మాత్రమే త్రాగాలన్నారు. కాగా ఈ క్యాంపులను జిల్లా వైద్యఆరోగ్యశాఖ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ నాగేశ్వర్‌రావు, డాక్టర్ సుధీర్‌రెడ్డి, డాక్టర్ లక్ష్మీనారాయణలు సందర్శించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ స్వామి, డాక్టర్ సౌజన్య, పల్లెదవాఖాన సిబ్బంది అఖిల, సిరి, ఉపేంద్ర, సతీష్, సూపర్‌వైజర్ కృష్ణ, సుదర్శన్, ఆచార్యులు, నర్సయ్య, ఏఎన్ఎంలు మోహినమ్మ, పద్మ, తులసి, శ్రీలత, స్వప్న, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.



## వరధ బాధితులకు చేయూత

మరిపెడ,సెప్టెంబర్9,ప్రభాతవార్త :



వరద బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని బోట్యతండా గ్రామపంచాయతీ పరిధిలోని జమ్మికుంట బాధితులకు విద్య హెర్బ్స్ కంపెనీ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులను మరిపెడ పట్టణ అధ్యక్షుడు షేక్.తాజుద్దిన్‌తో కలసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే రామచంద్రునాయక్ పిలుపు మేరకు సంస్థ స్పందించి బాధితులకు సాయం అందించడం సంతోషకరం అన్నారు. అదేవిధంగా మండలంలోని ఉల్లెపల్లి గ్రామంలో మరిపెడ డివిజన్ ఫెర్టిలైజర్స్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు కాలం శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో వరద బాధితులకు సుమారు లక్ష విలువ చేసే నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విజయచంద్ర, ఎవో వీరాసింగ్, గుగులోతు రవి, కృష్ణ, నాయకులు అప్జల్, విద్యా హెర్బ్ జియం రాజేష్‌కుమార్, ప్రమోద్, అక్బర్, మంగిలాల్, బిక్షపతి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## సూదనపల్లి పాఠశాలలో తెలంగాణ భాషా దినోత్సవం

కురవి,సెప్టెంబర్9,ప్రభాతవార్త



తెలంగాణ భాషా దినోత్సవం సందర్భంగా సోమవారం మండలంలోని సూదనపల్లి పాఠశాలలో ప్రధానోపాద్యాయులు ధరావత్ వెంకన్న కాళోజి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 9న కాళోజి నారాయణరావు జయంతి సందర్భంగా తెలంగాణ భాషా దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు. కాళోజి రాసిన రచనల్లో 'ఒక్క సిరా చుక్క లక్ష మెదళ్లకు కదలిక', 'బడి పలకుల భాష కాదు-పలుకుబడుల భాష', పుట్టుక నాది, చావు నాది బ్రతుకంతా దేశానిది, అని ఎలుగెత్తి చాటాడన్నారు. నిజాం నవాబుకు వ్యతిరేకంగా కలంతో సందించాడన్నారు. ఉపాద్యాయులు చిన్నం ప్రదీప్‌కుమార్, అంజి, పాషా, బాలరాజు, సరోజ, శోభ, సారంగం, ప్రగతి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పంటపొలాల పరిశీలన

కురవి,సెప్టెంబర్9,ప్రభాతవార్త:



ఇటీవల కురిసిన అకాల వర్షాలకు నష్టపోయిన పంటపొలాలను సోమవారం వ్యవసాయ అధికారి నర్సింహరావు పరిశీలించారు. పంట నష్టాన్ని అంచనా వేయుటకు క్షేత్రపర్యటన చేస్తున్నట్లు తెలిపారు. పంటనష్టాన్ని నమోదు చేసుకొని నివేదికలను ప్రభుత్వానికి అందజేస్తామ న్నారు. కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నారాయణ రాజేంద్రకుమార్, రైతులు రామన్న, రాము, ప్రకాష్, రాజన్న, శంకర్, నాయకులు లక్ష్మయ్య, నాగరాజు, వీరన్న, వీరయ్య, పాల్గొన్నారు.

## వరద బాధితులను ఆదుకోవాలి

కురవి,సెప్టెంబర్9,ప్రభాతవార్త:

గత వారం రోజుల నుండి కురుస్తున్న వర్షాలతో తీవ్రంగా నష్టపోయిన ప్రజలను ఆదుకోవాలని సిపియం మండల నాయకులు మాలోతు కిషన్‌నాయక్ కోరారు. సోమవారం లింగ్యతండా(బి) పంచాయతీ కార్యదర్శికి సంబందిత వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అకాల వర్షాలకు అనేక మంది ఇల్లు దెబ్బతిన్నాయని, రైతుల పోలాలు నీట మునిగాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సర్వే నిర్వహించి ప్రతి ఒక్క బాధితునికి నష్టపరిహారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కిషన్, సక్రాం, వీరన్న, కౌసల్య తదితరులు పాల్గొన్నారు.




**మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల**

## ఘనంగా సేవాలాల్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

మహబూబాబాద్,సెప్టెంబర్9,ప్రభాతవార్త



సేవాలాల్ సేన ఆవిర్భవించి 10సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సోమవారం మున్సిపాలిటి పరిధిలోని శనిగపురం సేవాలాల్ గుడి వద్ద సేవాలాల్ సేన ఆధ్వర్యంలో ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సేవాలాల్ వెంకన్న జెండా ఆవిష్కరించారు. అనంతరం సంఘం జిల్లా అధ్యక్షుడు నందులాల్ నాయక్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సేవాలాల్ సేన ఆవిర్భవం నుండి నేటి వరకు సాదించిన విజయాలు, కొనసాగించిన కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. నవంబర్ 9న సేవాలాల్ సింహగర్జన సభ నిర్వహిస్తున్నామని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ నాయకులు మోతిలాల్‌నాయక్, మాలోతు సురేష్‌నాయక్, రాంబాబునాయక్, నరేందర్, రెడ్య, మంగిలాల్, సుమన్, రాంబాబు, దిలీప్, లింగ్య, పూజాబాయి, రవినాయక్ పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### సబ్‌యూనిట్ ఆఫీసర్ వడ్డెబోయిన శ్రీనివాస్

మహబూబాబాద్ నెహ్రూసెంటర్,సెప్టెంబర్9,ప్రభాతవార్త:



ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సబ్‌యూనిట్ ఆఫీసర్ వడ్డెబోయిన శ్రీనివాస్ అన్నారు. సోమవారం మున్సిపాలిటి పరిధిలోని కంకరబోడ్, ఇందిరానగర్ కాలనీ, ఫ్లైఓవర్‌బ్రిడ్జ్, పాత రైల్వేగేటు ప్రాంతాల్లో ఇంటింటి సర్వే నిర్వహించి జ్వరం ఉన్న వారికి మందులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాదులు ప్రబలుతున్న నేపథ్యంలో ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత తప్పనిసరిగా పాటించాలన్నారు. నీరు నిల్వ ఉన్నచోట తిమోపాస్, బ్లీచింగ్ ఫౌడర్, ఆయిల్‌బాల్స్ వేయాలని సూచించారు. గుడిసెవాసులకు వర్షాల వల్ల జాగ్రత్తగా ఉండాలని కోరినట్లు తెలిపారు. ఎంఎల్‌హెచ్‌పి నితిన్, ఏఎన్ఎంలు లలిత, అశ్విని, ఆశలు రమ, మాధవి, మహేశ్వరి, మమత తదితరులు పాల్గొన్నారు.

## కాళోజి స్పూర్తితో ముందుకెళ్లాలి

### -మున్సిపల్ వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న

మహబూబాబాద్ నెహ్రూసెంటర్,సెప్టెంబర్9,ప్రభాతవార్త



కాళోజి నారాయణరావును స్పూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని మున్సిపల్ వైస్‌చైర్మన్ మార్నేని వెంకన్న అన్నారు. మహాకవి కాళోజి నారాయణరావు జయంతి సందర్భంగా సోమవారం 24వ వార్డు పరిధిలోని ట్రైబల్ స్కూల్‌లో కాళోజి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాళోజి ఎందరికో ఆదర్శప్రాయుడన్నారు. నేటి యువత అలాంటి మహాత్ముని జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను అదిరోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ అశోక్‌కుమార్, మార్నేని కిరణ్, వెంకన్న, రఘు, రవికుమార్, భాస్కర్, రాజు, నాగరాజు, సుమన్, మురళి, ఉపేందర్, ఉపాద్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రావిరాలలో కలెక్టర్ సందర్శన

**బాధితులను నిత్యవసర సరులకు పంపిణీ**



నెల్లికుదురు, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త

మండలంలోని రావిరాల గ్రామానికి సోమవారం జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ గ్రామాన్ని సందర్శించి, బారీ వర్షాలకు దెబ్బతిన్న గృహాలను ఇంటింటికి తిరిగి వారికి అందుతున్న సేవలపై బాదితులను అడిగి తెలుసుకున్నారు. గ్రామ ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా నిరంతర విద్యుత్ సౌకర్యం, త్రాగునీరు, శానిటేషన్, వైద్య శిభిరాలు నిర్వహించి ముందస్తు జాగ్రత్తలు తీసుకుకొవాలని అధికారులను అదేశించి గ్రామంలో నిర్వహిస్తున్న వైద్య శిభిరాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. గ్రామంలో 479 గృహాలు ఉన్నాయని, ప్రతి ఇంటిని అధికారులు సర్వే చేసి వరదల వలన నష్టపోయిన వివరాలను సేకరించడం జరిగిందన్నారు. గ్రామం పూర్తిస్థాయిలో మాములు స్థితికి చేరేకునేంత వరకు అధికారులు పర్యవేక్షిస్తు ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని హుకుం జారీచేశారు. అనంతరం డిఎన్ఆర్ గ్రూపు స్వచ్ఛంధ సంస్థ వరుదల్లో చిక్కుకుని మృతిచెందిన డా. నునావత్ అశ్విని స్మారకార్థం నిత్యవసర వస్తువులను మండల ప్రత్యేక అధికారి మరియన్న, కంపెణి ప్రతినిధులు రవీందర్‌రావులు పంపిణీ చేశారు. తొర్రూరు అర్డీఓ నరసింహారావు, తహశీల్దార్ రాజు, ఎంపిడిఓ బాలరాజు, డా, నందన, గ్రామ కార్యదర్శి అరుణతోపాటు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రాజకీయ, సాంఘిక చైతన్యాల సమహారం కాళోజీ కవిత్వం

నెల్లికుదురు, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త



కాళోజీ కవిత్వం రాజకీయ, సాంఘిక, చైతన్యాల సమహారమని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ బండి శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి మర్సకట్ల అనీల్‌కుమార్ ఆధ్వర్యంలో కవి కాళోజీ నారాయణరావు జయంతి వేడుకను ఘనంగా నిర్వహించి, చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళ్ళుర్పించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ ప్రిన్సిపాల్ తోపాటు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి మర్సకట్ల అనీల్‌కుమార్ మాట్లాడుతూ...కాళోజీ నారాయణరావు ప్రజాకవిగా, అక్కులడిగిన ప్రజల మనిషి, ఉద్యమం నడిపిన ప్రజావాది, మొత్తంగా తెలంగాణ జీవిత చలనశీలి, చావు పట్టుకలు కాకుండా బతుకంతా తెలంగాణకు ఇచ్చిన మహానీయుడు, స్వాతంత్ర్య సమరయోదుడు కాళోజీ నారాయణరావు అని కొనియాడారు. ఆయన పుట్టినరోజు సెప్టెంబర్ 9న తెలంగాణ బాష దినోత్సవం నిర్వహించుకోవడంతోపాటు వరంగల్‌లో ఆయన జ్ఞాపకార్ధంగా కాళోజీ ఆరోగ్య విశ్వవిద్యాలయం, హన్మకొండ కాళోజీ కళాక్షేత్రం నిర్మిస్తున్నారన్నారు. కాళోజీని నేటి విద్యార్ధులు ఆదర్శంగా తీసుకొవల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అద్యాపకులు కవిరాజు, ప్రకాష్ బాబు, నాగేశ్వర్‌రావు, సుధాకర్, రాంమ్మూర్తి, వెంకటేశ్వర్లు, మహేందర్, శ్రీనివాస్, యాకన్న, సుభాష్, అద్యాపకేత బృందం ప్రదీఫ్, కెక్కర్ల లక్ష్మన్, బొనగిరి గౌరిశంకర్, అరుణ, రమలతోపాటు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

**ఇనుగుర్తి** : మండల కేంద్రంలోని పెద్దభస్టాండ్ ఆవరణలో అంబేడ్కర్ యువజన సంఘం అధ్యక్షులు పప్పుల వెంకన్న ఆధ్వర్యంలో, జడ్పిఎచ్ఎస్, గురుకుల పాఠశాలల్లో కాళోజీ జయంతిని సోమవారం ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి, చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళుర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దార్ల రాంమూర్తి, మాజీ ఎంపిటీసి పింగిలి రజిత శ్రీనివాస్, మంజుల మంగ్యానాయక్, బేతుమల్ల చంద్రయ్య, వెంకన్న, అమీర్, మనోజ్, సురేష్, రవి, సంజీవ, వెంకటేశ్వర్లు, రవి, అంజి, ప్రభాకర్, రాజేష్, రంగన్న, మదు, కోటి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణేష్ నిమజ్జనం

చిన్నగూడూరు, సెప్టెంబర్9, ప్రభాతవార్త

గత మూడు రోజుల నుండి విశిష్ట పూజలందుకున్న గణనాధున్ని సోమవారం నిమజ్జనం చేశారు. మండలకేంద్రంలో ప్రతిష్టించిన గణపతి విగ్రహానికి విశిష్ట పూజా కార్యక్రమాలు నిర్వహించి మూడవ రోజు గణేష్ మహరాజ్‌కి జై అంటూ నినదిస్తూ చిన్నారుల, పెద్దల కేరింతల మద్య అంగరంగ వైభవంగా నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ నిమజ్జన కార్యక్రమంలో గ్రామస్థులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## లీఫ్‌కళతో గణపతి ప్రతిమ

తొర్రూరు, సెప్టెంబర్ 09, ప్రభాతవార్త



గత రెండు రోజులుగా గణపతి నవరాత్రులు ఘనంగా కొనసాగుతున్నాయి. అందరు కూడా విఘ్నులు తొలిగి విజయ పదాన నడవాలని గణపతిని పూజిస్తుంటారు. ఈ నవరాత్రులు గణేష్ భక్తులు విభిన్న రూపల్లో కొలుస్తు, పూజిస్తుంటారు. అలాగే విద్యబుద్ధులు నేర్పే ఆర్ట్ టీచర్ చిగురు మాలతీ విద్యార్థులకు లీఫ్ ఆర్ట్‌పై గణపతి బొమ్మను నేర్పిస్తూ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆర్ట్ టీచర్ చిగురు మాలతీని పాఠశాల ప్రిన్సిపాల్ పి వనజ, తోటి ఉపాధ్యాయులు అభినందించారు. లీఫ్ ఆర్ట్ అనేది అరుదైన విద్య ఆ విద్యను విద్యార్థులకు అందించడం గొప్ప ఆలోచన అన్నారు. అందులో విద్యార్థులకు విద్య, బుద్ధి, జ్ఞానం ప్రసాదించే గణపతి బొమ్మతో ప్రారంభించి నేర్పించడం అందురు స్వాగతిస్తున్నారు. మిగత ఆర్ట్ టీచర్స్ సైతం లీఫ్ ఆర్ట్‌లో మేల్ ఆర్టిస్టులు (పురుషులు) ఎక్కువగా రాష్టంలో ఉన్నారని, ఫిమేల్ లీఫ్ ఆర్టిస్టులు (మహిళ) దేశంలోనే చాల అరుధుగా ఉన్నారని తెలిపారు. హన్మకొండకు చెందిన చిగురు మాలతీ ప్రస్తుతం తొర్రూరులోని మైనార్టీ గురుకులంలో విధులు నిర్వహిస్తున్నారు.

## ఎమ్మెల్సీ రవీందర్‌రావు జన్మదిన వేడుక

నెల్లికుదురు, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త



మండల కేంద్రంలో బిఅర్ఎస్ పార్టీ వర్కింగ్ అధ్యక్షులు యాసం రమేష్ ఆధ్వర్యంలో సోమవారం ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్‌రావు జన్మధిన వేడుకను నిర్వహించగా, బిఅర్ఎస్ జిల్లా నాయకులు భూక్య బాలాజీ నాయక్ హాజరై జన్మధిన కేక్‌ను కట్‌చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రాథమిక అస్పత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మదనతుర్తి గ్రామాల అద్యక్షులు మంద అశోక్, బొబ్బల ముత్తయ్య, తూళ్ళ వివేక్, యాకయ్య, కొమురయ్య, అజయ్, సాయి. వెంకటేశ్వర్లు, నవీన్, సాయిలు, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

## వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలి

నర్సింహులపేట, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త



వైద్య సిబ్బంది ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండాలని తహశీల్దార్ నాగరాజు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో ఏర్పాటు చేసిన వైద్యశిభిరం కార్యక్రమానికి ముఖ్య అతిదిగా హాజరై మాట్లాడుతూ...ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న రీత్య గ్రామానికి చెందిన అన్ని శాఖల అధికారులు అందుబాటులో ఉండి ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. అనంతరం డా. చైతన్య మాట్లాడుతూ నేడు నిర్వహించిన వైద్య శిభిరంలో 76మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ప్రసన్న, అన్వేష్, ప్రసన్న కుమారి, కృష్ణవేణి, ఆశ వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## ట్రాఫిక్ నిబందనలు పాటించాలి

నర్సింహులపేట, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త



వాహాన దారులు ట్రాపిక్ నిబంధనలు పాటించాలని స్థానిక ఎస్సై సురేష్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో వాహాన తనిఖీ నిర్వహించిన అనంతరం మాట్లాడుతూ...వాహనదారులు మద్యం సేవించి వాహానాలను నడుపరాదని, లైసెన్సు తోపాటు వాహాన పత్రాలు వాహానం వెంట ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసులు విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్టపోయిన రైతులను గుర్తిస్తాం

నర్సింహులపేట, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త



మండలంలో కురుస్తున్న వర్షాలకు పంటనష్టపోయిన గుర్తిస్తున్నామని, మండలంలో ఎక్కువగా పత్తిపంట నష్టజరిగినట్లు మండల వ్యవసాయ అధికారి వినయ్ కుమార్ తెలిపారు. సోమవారం మండలంలోని కౌంసల్యదేవిపల్లిలో పంటలను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ...పంటనష్టపోయిన రైతులు ఎవ్వరుకూడ అదైర్యపడొద్దని, ప్రతి ఒక్క పంటను ప్రతి రైతు పంటను గుర్తించి తుది నివేదికను జిల్లా అధికారులకు పంపి రైతులకు న్యాయం జరిగేలా చూస్తామన్నారు.

## రైతులకు నష్టపరిహారం అందించాలి

**మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్**

చిన్నగూడూరు, సెప్టెంబర్9, ప్రభాతవార్త



ఇటీవల కురిసిన అకాల వర్షాలకు పంటనష్టపోయిన ప్రతి ఒక్క రైతులు రాష్ట ప్రభుత్వం ఆదుకోవాలని మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ డిమాండ్ చేశారు. సోమవారం ఆకేరు వరద ఉధృతికి కొట్టుకపోయిన రోడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రానికి వెళ్లాలంటే ప్రజలు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే రోడ్డు మరామత్తు పనులు చేపట్టాలన్నారు. అదేవిధంగా ఆకేరు వరద ఉధృతికి కొ ట్టుకపోయిన పంట పొలాల్లో సర్వే నిర్వహించి రైతులకు నష్టపరిహారం అందించాలన్నారు. ఆయన వెంట భర్తపురం కొమురెల్లి, యాకి, రాజబాబు, పుల్లయ్య, వీరన్న, వెంకన్న, సుందర్ ఉన్నారు.

## పంటనష్టంపై క్షేత్ర పరిశీలన

చిన్నగూడురు, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త



మండల కేంద్రంతోపాటు మండలంలోని వివిద గ్రామాల్లో సోమవారం మండల వ్యవసాయ అధికారి బాస్కర్ పంటనష్టపోయిన రైతుల వివరాలు సేకరిస్తూ గ్రామంలోని ప్రతి రైతు పంటక్షేత్రాలను క్షేత్రస్థాయిలో అయా రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రభుత్వ ఆదేశాల మేరకు పంట నష్టాన్ని తయారు చేసిన ప్రాథమిన నివేదికను జిల్లా అధికారులకు పంపివ్వనున్నట్లు తెలిపారు.

## సాయం చేస్తామంటూ భరోసా ఇచ్చిన సిఐ

గూడూరు, సెప్టెంబర్ 9, (ప్రభాతవార్త)

ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో జలదిగ్బంధంలో ఉండిపోయిన మండలంలోని మారుమూల అటవీ ప్రాంతంలో ఉన్న దొరవారితిమ్మాపురం గ్రామస్తులకు గూడూరు పోలీసులు అండగా నిలిచారు. చుట్టూ పొంగి ప్రవహిస్తున్న వాగులు దాటి రాలేక బయటి ప్రపంచంతో సంబంధాలు తెగిపోయిన ఆ గ్రామ ఆదివాసీ కుటుంబాలకు మేమున్నామంటూ భరోసానిస్తూ గూడూరు సిఐ బాబురావు ఆధ్వర్యంలో పోలీసులు నిత్యావసర సరుకులు అందజేసారు. ఎంతో ప్రయాసకోర్చి ట్రాక్టర్ల సాయంతో ఆ గ్రామానికి చేరుకున్న పోలీసులు గ్రామస్తులతో మాట్లాడి వారి ఇబ్బందులు తెలుసుకున్నారు. వర్షం కారణంగా తాము ఎదుర్కొంటున్న పరిస్థితులను గ్రామస్తులు పోలీసులకు ఏకరవు పెట్టారు. కష్ట సమయంలో తమకు అండగా నిలిచేందుకు ప్రయాస పడుతూ తమ గ్రామానికి విచ్చేసిన పోలీసులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలోని 25 కుటుంబాలకు 15 రోజులకు సరిపడా నిత్యావసర సరుకులను అందజేసారు. ఈ సందర్భంగా సిఐ బాబురావు మాట్లాడుతూ మారుమూల ఏజెన్సీ



గ్రామాల్లో ప్రజలకు ఎటువంటి ఆపద వచ్చినా వెంటనే పోలీసు వారికి తెలియపరచాలని, ఎల్లవేళలా వారికి సహాయ సహకారాలు అందించేందుకు పోలీసులు అందుబాటులో ఉంటారని అన్నారు. ఏజెన్సీలోని గూడూరు, కొత్తగూడ, గంగారం మండలాల్లో ప్రస్తుత వర్షాల కారణంగా ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు గిరిధర్‌రెడ్డి, కుశకుమార్, రవికుమార్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.




## ఐసిడిఎస్ ఆధ్వర్యంలోపోషణ్‌అభియాన్

గూడూరు, సెప్టెంబర్ 9, (ప్రభాతవార్త)



పోషకాహార మాసోత్సవాల్లో భాగంగా మండలంలోని గుండెంగ, భూపతిపేట, వెంగంపేట గ్రామాల్లో సోమవారం పోషణ్‌అభియాన్ కార్యక్రమాలు నిర్వహించారు. ఆయా గ్రామపంచాయతీల పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలకు చెందిన అంగన్వాడీ టీచర్లందరూ కలిసి ఈ కార్యక్రమాలు కొనసాగించారు. పంచాయతి కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రాల్లో నిర్వహించిన ఈ కార్యక్రమాల్లో భాగంగా పోషకాహార వినియోగం ఆవశ్యకతపై అవగాహన కలిగించే విధంగా ప్రదర్శనలు చేపట్టారు. గర్భిణీలనవ శ్రీమంతాలు, చిన్నారులకు అన్నప్రాశన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఏసిడిపిఓ విజయలక్ష్మి, సూపర్‌వైజర్లు మంజుల, శ్యామలదేవి, రాజేశ్వరి, కళావతి, కోఆర్డినేటర్ చైతన్య పాల్గొన్నారు.

## రైల్వే ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు

## ప్రమాదాన్ని గుర్తించిన సిబ్బందికి సత్కారాలు

కేసముద్రం, సెప్టెంబర్ 9, (ప్రభాతవార్త)



ఇటీవల కురిసిన భారీ వర్షాలకు సంభవించిన వరద ఉధృతికి కేసముద్రం మండలంలో రెండు చోట్ల రైల్వే ట్రాక్ ధ్వంసమైన విషయాన్ని గుర్తించి రైల్వే అధికారులు అప్రమత్తం చేయడం ద్వారా పెను ప్రమాదాన్ని తప్పించిన ఈ ప్రాంత ట్రాక్‌మ్యాన్లు, బ్రిడ్జిమ్యాన్లు, జెఇలకు దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ ప్రశంసాపత్రాలు అందించడంతో పాటు వారిని ఘనంగా సన్మానించారు. భారీ వర్షాలకు సంభవించిన వరద ఉధృతికి కేసముద్రం మండలంలోని ఇంటికన్నె, తాళ్లపూసపల్లి గ్రామాల వద్ద రైల్వే ట్రాక్ ధ్వంసమై ట్రాక్ గాలిలో వేలాడిన విషయం విదితమే. ఈ పరిస్థితి గురించి ఆ సమయంలో విధి నిర్వహణలో ఉన్న సిబ్బంది అప్రమత్తమై అధికారులకు సమాచారం ఇవ్వడంతో వెంటనే ఆమార్గంలో అప్, డౌన్ మార్గల్లో ప్రయాణిస్తున్న పలు రైళ్లను ఎక్కడికక్కడే నిలిపివేసిన విషయం కూడా తెలిసిందే. దీంతో వేలాది మంది ప్రయాణీకులు పెను ప్రమాదం నుండి బయటపడ్డారు. అప్రమత్తంగా వ్యవహరించి విధి నిర్వహణలో తమ అంకితభావం ప్రదర్శించిన ట్రాక్‌మన్‌లు జి మోహన్, బి జగదీష్, కె కృష్ణ, బ్రిడ్జిమ్యాన్ బి జైలెసింగ్, జెఇ సైదానాయక్, ఎస్ఎస్ఇ పిడబ్ల్యు పి రాజమౌళిలకు మెరిట్ సర్టిఫికెట్లను సికింద్రాబాద్ రైల్ నిలయంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో జనరల్ మేనేజర్ చేతుల మీదుగా ప్రధానం చేసారు. ఈ కార్యక్రమంలో పలువురు రైల్వే అధికారులు పాల్గొన్నారు.

## ఎంపిడిఓ ఆధ్వర్యంలో కాళోజి జయంతి

గూడూరు, సెప్టెంబర్ 9, (ప్రభాతవార్త)



ప్రజాకవి కాళోజి నారాయణరావు జయంతిని గూడూరు మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం జరుపుకున్నారు. ఎంపిడిఓ వీరస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ సమాజానికి కాళోజీ తన రచనల ద్వారా ఇచ్చిన స్పూర్తిని గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో ఎంపిఓ సత్యనారాయణ, టైపిస్టు గీత, కార్యాలయ సిబ్బంది, ఇజిఎస్ సిబ్బంది, పంచాయతి కార్యదర్శులు పాల్గొన్నారు.

## నిత్యావసర సరుకులు పంపిణీ చేసిన మాజీ సర్పంచ్

కేసముద్రం, సెప్టెంబర్ 9, (ప్రభాతవార్త)



ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ముంపుకు గురైన పట్టణంలోని వివిధ ప్రాంతాలను స్థానిక మాజీ సర్పంచ్ జాటోతు సుజాతహరీష్‌నాయక్ సందర్శించి భాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా సంతోష్‌నగర్ కట్ట వీధిలో 110 కుటుంబాలకు బియ్యంతో పాటు నిత్యావసర సరుకులు అందజేసారు. వరద ప్రభావిత ప్రాంత భాధిత కుటుంబాలకు నిత్యావసరాలు అందజేయడం అభినందనీయమని తహసిల్దార్ దామోదర్, ఎస్ఐ మురళీధర్‌రాజులు అభినందించారు. కార్యక్రమంలో శివకుమార్, నాగరాజు, వెంకన్న, జలంధర్, దేవేందర్‌నాయక్, శోభన్, బధ్య, మదార్, రమేష్, శ్రీధర్, అశోక్, మంగీలాల్, జగన్, బ్రహ్మచారి, అనిల్‌రాథోడ్, సాయి, స్వరూప పాల్గొన్నారు.


## IIన గంగారంలో విద్యుత్ కన్స్యూమర్ ఫోరం

గూడూరు, సెప్టెంబర్ 9, (ప్రభాతవార్త)

గంగారం మండల కేంద్రంలో ఈనెల 11న విద్యుత్ కన్స్యూమర్ ఫోరం నిర్వహించనున్నట్లు గూడూరు ఏడిఇ కవిత ప్రకటించారు. గంగారంలోని రైతు వేదిక భవనంలో ఆరోజు ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఈ కన్స్యూమర్ ఫోరం నిర్వహించడం జరుగుతుందన్నారు. గూడూరు, కొత్తగూడ, గంగారం మండలాలకు చెందిన విద్యుత్ వినియోగదారులు తమ విద్యుత్ కనెక్షన్లకు సంబంధించి ఏమైనా సమస్యలుంటే ఫోరం దృష్టికి తేవచ్చని, ఈ అవకాశాన్ని మూడు మండలాల గృహ, వ్యవసాయ, వాణిజ్య, పరిశ్రమల విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## బిఆర్ఎస్ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు పంపిణీ

గూడూరు, సెప్టెంబర్ 9, (ప్రభాతవార్త)



మానుకోటకు చెందిన బిఆర్ఎస్ ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు పుట్టినరోజు సందర్భంగా బిఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం సంపత్‌రావు, సీనియర్ నాయకుడు కాగితోజు దేవేంద్రాచారిల ఆధ్వర్యంలో సోమవారం గూడూరు సిహెచ్‌సిలో రోగులకు పండ్లు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా రవీందర్‌రావుకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు రహీం, సైదులు, విజయ్, రవి, వీరస్వామి, వెంకన్న, ప్రేమ్‌కుమార్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## హోంగార్డుల సమస్యలు పరిష్కరించాలి

కేసముద్రం, సెప్టెంబర్ 9, (ప్రభాతవార్త)

రాష్ట్రంలోని హోంగార్డుల సవ స్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కేసముద్రం ప్రా ంతానికి చెందిన రాష్ట్ర హోంగార్డు సంఘ నాయకులు విజ్ఞప్తి చేసారు. ప్రభుత్వ సలహాదారు వేం నరే ందర్‌రెడ్డిని సోమవారం మండ లానికి చెందిన టిపిసిసి మాజీ సభ్యుడు దస్రునాయక్ ఆధ్వర్యంలో వారు కలిసి తమ సమస్యలపై వినతిపత్రం అందజేసారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన నరేందర్‌రెడ్డి హోంగార్డుల సమస్యల పరిష్కారం గురించి సిఎం దృష్టికి తీసుకువెళ్లి అవి అమలు జరిగేటట్లుగా చూస్తామని హామీ ఇచ్చినట్లు హోంగార్డుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అశోక్, జిల్లా అధ్యక్షుడు జంపయ్యలు తెలిపారు. వీరి వెంట శంకర్, మోహన్ పాల్గొన్నారు.



## ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం

చెన్నారావుపేట, సెప్టెంబర్ 9, (ప్రభాతవార్త)

తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(టిపియుఎస్) వరంగల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఇద్దరు ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించినట్లు ఆ సంఘం బాధ్యులు పిన్నింటి బాలాజీ రావు, తంగళ్ళపల్లి రమణయ్యలు తెలిపారు. గురుపూజోత్సవం సందర్భంగా మండలంలోని ఉప్పరపల్లి ఉన్నత పాఠశాల బయాలజీ స్కూల్ అసిస్టెంట్ గజవెల్లి సుందర్, లింగాపురం ప్రాథమిక పాఠశాల ఎస్‌జిటి గంగాధర్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఈ ఇద్దరు ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేస్తూ ఎంతోమందిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్ది ఆదర్శంగా నిలిచారన్నారు. కాగా ఉపాధ్యాయుడు గజవెల్లి సుందర్‌ను హెచ్‌ఎం తేజావత్ జయతో పాటు ఉపాధ్యాయులు సునీత, శశిధర్, సంతోష్ కుమార్, పిన్నింటి బాలాజీ రావు, సిహెచ్ మాధవి, ఉదయ్ కుమార్, మొగిలి, కె.మాధవి సన్మానించారు. అలాగే మరో ఉపాధ్యాయుడు గంగాధర్‌ను లింగాపురం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు హెచ్‌ఎం భాస్కర్, కిషన్ సింగ్, శ్రీహరి, హైస్కూల్ ఉపాధ్యాయులు అబ్దుల్ సలీం, జయశ్రీ, రమణయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## నారాయణపురంలో వైద్యశిబిరం

కేసముద్రం, సెప్టెంబర్ 9, (ప్రభాతవార్త)

మండలంలోని నారాయణపురం గ్రామంలో సోమవారం ప్రత్యేక వైద్యశిబిరం నిర్వహించారు. సీజనల్ వ్యాధుల నివారణ లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో వ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల పట్ల అవగాహన కలిగించారు. శిబిరంలో గ్రామానికి చెందిన 82 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పి ఆర్ సుహాసిని, ఎఎన్ఎం మాధవి, ఆశ వర్కర్లు కనకలక్ష్మి,



# అర్హత కలిగిన రైతులు ఎవరూ కూడా అధైర్యపడవద్దు..

## సాంకేతిక సమస్యలను ఆసరగా చేసుకొని రాజకీయం చేస్తున్న ప్రతిపక్షాలు..

## విపత్తు సమయంలో సహకరించాలే గానీ రాజకీయాలు చేయొద్దు..

## జిల్లా యంత్రాంగంతో సర్వే చేపించి నష్టపరిహారం చెల్లిస్తాం..

### రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు



కాటారం, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అర్హత ఉన్న రైతులందరికీ రుణమాఫీ అవుతుందని తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తెలిపారు. మంత్రి శ్రీధర్‌బాబు కాటారం మండలంలో పర్యటించి విలేకరుల సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు. కొంతమంది ప్రతిపక్ష నాయకులు సాంకేతిక వరంగా బ్యాంక్‌లలో ఏర్పడిన సమస్యలను అనువుగా చేసుకొని రాజకీయం చేసు ప్రయత్నం చేస్తుందన్నారు. ఒకవైపు ప్రకృతి వైపరీత్యంతో ఏర్పడి అధిక వర్షాలతో వరదలు వచ్చి రాష్ట్రానికి సంబంధించిన కొన్ని ప్రాంతాలలో పెద్ద ఎత్తున నష్టం జరిగిందన్నారు. స్వయాన ముఖ్యమంత్రి, మంత్రులు, ఎంఎల్ఏలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలకు చేరువలో ఉంటూ సహాయక చర్యలు చేపట్టి వారిని ఆదుకునే కార్యక్రమం చేస్తున్నారన్నారు. ఎప్పుడూ లేని విధంగా వరద సహాయక చర్యలకు సంబంధించి పెద్ద ఎత్తున ప్రాణనష్టం కానీ ఆస్తినష్టం కాకుండా అధికార యంత్రాంగం అప్రమత్తమై ప్రభుత్వ సూచనల మేరకు ప్రస్తుతం ప్రాణ, ఆస్తి నష్టం పెద్ద ఎత్తున జరుగకుండా ప్రయత్నం చేశామన్నారు. ప్రాణ నష్టం జరిగిన కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. వారి ప్రభుత్వ హయాంలో గత పది సంవత్సరాలలో వరదలు వచ్చిన, పంట నష్టం జరిగిన, ఇండ్లు కూలి పోయిన ఒక్కసారి కూడా నష్ట పరిహారం అందించలేదని మంత్రి శ్రీధర్‌బాబు విమర్శించారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడైనా పంట నష్టం వచ్చిన జిల్లా యంత్రాంగంతో పూర్తి స్థాయిలో సర్వే చేపించి పంట నష్టం పరిహారం చెల్లిస్తామని అన్నారు. రాబోయే కాలంలో ప్రతి రైతుకి అండగా ఉంటామని తెలిపారు. అదేవిధంగా ఇలాంటి విపత్తు సమయంలో సహాయక చర్యల్లో పాల్గొనక బదులు ఇలాంటి రాజకీయాలు చేయొద్దని మంత్రి శ్రీధర్‌బాబు హితవు పలికారు. సమావేశంలో వారితో పాటు కాంగ్రెస్ పార్టీ కాటారం మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపిపి పంతకాని సమ్మయ్య, యూత్ కాంగ్రెస్ మంథని డివిజన్ అధ్యక్ష అభ్యర్థి చీమల సందీప్, గంగారం మాజీ సర్పంచ్ తెప్పెల దేవేందర్ రెడ్డి, నాయకులు కుంభం రమేష్ రెడ్డి, తెప్పెల ప్రభాకర్ రెడ్డి, ముల్కల రమేష్ రెడ్డి, కడారి విక్రమ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో పకడ్బందీ చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్



మహబూబాబాద్, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త

రానున్న రోజుల్లో భారీ వర్షాలు పడే సూచనలు ఉన్నందున ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని మహబూబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం మండలంలోని కంబాలపల్లి చెరువు మత్తడి వద్ద జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా చెరువు నీటిమట్టం వివరాలు, జరుగుతున్న పనుల గురించి అధికారులు కలెక్టర్‌కు వివరించారు. కలెక్టర్ వెంట సాగునీటి పారుదల శాఖ డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కోటయ్య, తహశీల్దారు భగవాన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి..

### రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

### ప్రభుత్వం విద్యకు సంబంధించి అన్ని విధాల అండగా ఉంటుంది..

### సబ్ కలెక్టర్‌తో కలిసి గంగారం మోడల్ స్కూల్ ఆకస్మిక సందర్శన

కాటారం, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త

విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకోవాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. సోమవారం కాటారం మండలంలోని గంగారం గ్రామంలో గల మోడల్ స్కూల్‌ని ఆకస్మాత్తుగా కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్‌తో కలిసి మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సందర్శించారు. అనంతరం ఉపాధ్యాయులతో సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేసి మౌళిక వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని, మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని సూచించారు. పాఠశాలలకు సంబంధించిన ఏచిన్న సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకువస్తే తక్షణమే సమస్య పరిష్కారం అయ్యేలా కృషి చేస్తానని తెలిపారు. అదేవిధంగా మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడుతూ..అందరూ క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలిపారు. విద్యార్థులకు ఉన్నటువంటి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రివర్యులు శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ విద్యాసంస్థలను ప్రయివేటు విద్యాసంస్థల కంటే మెరుగ్గా తీర్చిదిద్దేలా ప్రభుత్వం అడుగులు వేస్తుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో మౌళిక వసతులు మెరుగుపరిచి ఉన్నతమైన విద్య అందించేందుకు ఉపాధ్యాయులకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. సమావేశంలో వారితో పాటు కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, కాటారం తహశీల్దార్ ఏ.నాగరాజు, కాటారం ఎంపిడిఓ అడ్డూరి బాబు, కాటారం ఎస్ఐ మ్యాక అభినవ్, మోడల్ స్కూల్ సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపిపి పంతకాని సమ్మయ్య, గంగారం మాజీ సర్పంచ్ తెప్పెల దేవేందర్ రెడ్డి, ఆయా శాఖ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ యంత్రాంగం వరద పరిస్థితులను పర్యవేక్షణ చేయాలి..

### జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి

ప్రభుత్వ యంత్రాంగం లోతట్టు ప్రాంతాల్లో పర్యటిస్తూ వరద పరిస్థితులను పర్యవేక్షణ చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయం నుండి మండల ప్రత్యేక అధికారులు, తహశీల్దార్లు, ఎంపిడిఓలు, ఇరిగేషన్ అధికారులతో భారీ వర్షాలు, వరద సహాయక చర్యలపై టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..వాతావరణ శాఖ సూచన మేరకు జిల్లాకు భారీ వర్ష సూచన ఉన్న నేపథ్యంలో గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ప్రభుత్వ యంత్రాంగం వరద సహాయక చర్యలను పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. గడిచిన కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు యంత్రాంగం అప్రమత్తంగా ఉందని, ఎలాంటి సంఘటనలు జరుగకుండా పటిష్ట పర్యవేక్షణ చేశారని అభినందిస్తూ వర్షాలు పూర్తిగా తగ్గే వరకు చర్యలు కొనసాగించాలని అన్నారు. పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టి మురుగునీటి నిల్వలు లేకుండా పరిశుభ్రం చేయాలని మున్సిపల్, పంచాయతీ అధికారులను ఆదేశించారు. కాళేశ్వరానికి ఎగువ నుండి వరద వచ్చే అవకాశం ఉన్నందున లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని తెలిపారు. వర్షాలకు చెరువులు, అలుగులు పోస్తున్నాయని చెరువుల పటిష్టతకు చర్యలు చేపట్టాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. టెలికాన్ఫరెన్స్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మీ, అన్ని మండలాల మండల ప్రత్యేకాధికారులు, తహశీల్దార్లు, ఎంపిడిఓలు, ఎంపిఓలు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల సత్వర పరిష్కారానికి అధికారులు కృషిచేయాలి

### జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

ప్రజావాణిలో అర్జీదారుల నుంచి వచ్చిన వివిధ సమస్యలను సత్వర పరిష్కారానికి అధికారులు కృషిచేయాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా ఆదేశించారు. సోమవారం జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో భాగంగా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్‌తో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా అర్జీదారుల సమస్యలగురించి తెలుసుకొని సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈసందర్భంగా 49మంది అర్జీదారులు వారివారి సమస్యలపై కలెక్టర్‌కు వినతిపత్రాలు సమర్పించగా స్వీకరించారు. అదేవిధంగా పెండింగ్‌లో ఉన్న అర్జీల గురించి కలెక్టర్ ఆరా తీశారు. అనంతరం ప్రజలనుంచి స్వీకరించిన ఫిర్యాదుల పరిష్కారంకోసం అన్ని మండలాల సంబంధిత తహసీల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్‌ద్వారా కలెక్టర్ సమీక్షించి అర్జీల పరిష్కారానికి సత్వరమే చర్యలు తీసుకోవాలని దిశానిర్దేశం చేశారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతీ సోమవారం అన్ని మండలాల తహసీల్దార్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని తప్పనిసరిగా నిర్వహించాలని, రెవెన్యూకు చెందిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని, సంబంధిత దరఖాస్తుల రికార్డులను కూడా సరిచూసుకోవాలని, అదేవిధంగా అర్జీదారులకు సరిగ్గా మార్గనిర్దేశం చేయాలని అధికారులను ఆదేశించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో బచ్చన్నపేట మండలం, నర్మెట మండలం బొమ్మకూరు, దేవరుప్పుల మండలం సింగరాజుపల్లి గ్రామం, జనగామ మండలం పెంబర్తి గ్రామంతోపాటు యశ్వంతాపూర్ గ్రామాలకు చెందిన పలువురు అర్జీదారులు వారి వారి సమస్యలపై కలెక్టర్‌కు వినతిపత్రాలు సమర్పించారు. ప్రజావాణి కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, ఆర్డీవోలు కొమురయ్య, వెంకన్న, జడ్పీ సీఈవో సరిత, డీఆర్డీఓ వసంత, సీపీఓ ఎల్.శ్రీనివాస్, డీఈవో కె.రాము, డీపీవో స్వరూప, జిల్లా పౌరసరఫరాల అధికారిణి సరస్వతి, డీడబ్ల్యుఓ జయంతి, డీఏవో రామారావు నాయక్, వివిధ శాఖల సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.





# టీపీసీసీ అధ్యక్షుడిని కలిసిన ఎమ్మెల్యే నాయిని

ప్రభాతవార్త- సుబేదారి:



నూతనంగా టిపిసిసి అధ్యక్షులు గా నియమించబడిన బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్‌ను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, టిపిసిసి కార్యదర్శి ఈ.వి. శ్రీనివాసరావు, ఏఐసిసి ఎస్.వి.డిపార్టెంట్ నేషనల్ డెలిగేట్‌లు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## మహేష్‌గౌడ్ నియామకం పట్ల గౌడసంఘం హర్షం

గార్ల, సెప్టెంబర్9 (ప్రభాతవార్త):



తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులుగా బొమ్మ మహేష్‌కుమార్ గౌడ్ నియామకం పట్ల గార్లమండల గౌడసంఘం ఆధ్వర్యంలో హర్షం వ్యక్తం చేశారు. నియామకం పట్ల సోమవారం సంఘం అధ్యక్షులు తోడేటి శ్రీనివాస్‌గౌడ్, సమ్మయ్యగౌడ్.ల ఆధ్వర్యంలో స్థానిక నెహ్రూసెంటర్‌లో సీట్లుపంచిపెట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు బిసి సామాజిక వర్గానికి పెద్దపీటవేయడం అభినందనీయమన్నారు. త్వరలో నూతనంగా టిపిసిసి అధ్యక్ష పదవీబాధ్యతలు చేపట్టి ఏజన్సీప్రాంతంలో నివసిస్తున్న గౌడకులస్తులను గుర్తించి ఎస్టి సర్టిఫికెట్స్ వచ్చేవిధంగా కృషి చేయాలని కోరనున్నట్లు తెలిపారు. సంఘం నాయకులు తాళ్ళపల్లి కృష్ణగౌడ్, మండారవిగౌడ్, తోడేటి విజయరాముడు గౌడ్, మోత్కూరి వెంకట్రాజ్యం గౌడ్, రాంబాబుగౌడ్, బూర్ల రాముగౌడ్, రంజిత్‌గౌడ్, గన్నేబోయిన కుమార్‌గౌడ్, తోడేటి రవిగౌడ్, తదితరులున్నారు.

## ఎటువంటి నిబంధనలు లేకుండా విద్యుత్ మీటర్లు అందించాలి

గార్ల, సెప్టెంబర్9 (ప్రభాతవార్త):



రేషన్‌కార్డులతో సంబంధం లేకుండా ఎటువంటి నిబంధనలు పెట్టకుండా అర్హులైన లబ్దిదారులకు సబ్సిడీపై విద్యుత్ మీటర్లు మంజూరు చేయాలని సిపిఐ రాష్ట్రసమితి సభ్యులు, మాజీ వైస్‌ఎంపిపి కట్టెబోయిన శ్రీనివాస్ డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కొత్తరేషన్‌కార్డులు అందిస్తామని ఊరించి, నమ్మించి 10యేండ్ల పాలనలో గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం రేషన్‌కార్డుల మాట ఊసేలేకుండా ప్రజలను మోసం చేసిందన్నారు. కొత్తగా వివాహం చేసుకున్న వారిని ఉమ్మడి కుటుంబం రేషన్‌కార్డుల నుండి తొలగించడంతో కొత్తరేషన్ కార్డులు రాక ఇబ్బందుల్లో ఉన్నారని విద్యుత్ శాఖ అధికారులు ఎటువంటి షరతులు లేకుండా సబ్సిడీపై కొత్తవిద్యుత్ మీటర్లు అందించాలని డిమాండ్ చేశారు.

## ఘనంగా మాతృబాష దినోత్సవం

గార్ల, సెప్టెంబర్9 (ప్రభాతవార్త):

ప్రజాకవి, పద్మవిభూషణ్ కాళోజీ నారాయణ జయంతిని పురస్కరించుకొని సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ మాతృబాష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఐవి రాజకుమారి అధ్యాపకులతో కలిసి ప్రజాకవి కాళోజీ నారాయణ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాలలు వేసి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆమే మాట్లాడుతు కాళోజీనారాయణ రచించిన కవితల ద్వారా నిజాంసర్కారును గడగడలాడించిన విధానం తెలంగాణ మాండలికం తెలుగుబాష మన ప్రాంతానికి జరుగుతున్న అన్యాయాన్ని ఆంధ్రప్రభుత్వం మన తెలుగుబాషను అంటరాని బాషగా చూసిన సందర్బం సినిమాలలో విలన్‌బాషగా హేళన చేశారని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమం రూపుదాల్చి తెలంగాణ యువచైతన్యం విద్యావంతులు కావాలని ప్రతిఊరిలో గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయడానికి కృషి చేశారన్నారు. కవులను, రచయితలను, మన సంస్కృతిని మరిచిపోకూడదని, భవిష్యత్ తరాలకు అందించేందుకు యువత ముందుకు రావాలని సూచించారు. అనంతరం తెలుగు అద్యాపకులు వేముల రవీందర్‌ను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అడపాల ప్రసాదరావు, అధ్యాపకులు చాంప్లా, లక్ష్మాలాల్, ఆనంద్‌కుమార్, తోట నాగేశ్వరావు, డాక్టర్ యు.శ్రీనివాస్, సుజాత, స్రవంతి, సంధ్య, నాన్‌టీచింగ్ విమల, అంబేద్కర్, సత్యనారాయణ, ముత్తయ్య, సిద్దు, విద్యార్థులు, తదితరులున్నారు.




## విద్యుత్ మీటర్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

గార్ల, సెప్టెంబర్9 (ప్రభాతవార్త):

మండలంలో ఇంటికి విద్యుత్ మీటర్లు లేనివారు ప్రభుత్వం అందిస్తున్న కొత్తవిద్యుత్ మీటర్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యుత్ ఏఈ మహేంద్రబాబు సోమవారం ఒకప్రకటనలో పేర్కొన్నారు. విద్యుత్ కొత్తమీటరు కావాల్సిన వారు తెల్లరేషన్‌కార్డు ఉండి ఇంటిపన్ను రసీదు, ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు జీరాక్సులతో పాటు 938రూపాయలను మీ గ్రామానికి వచ్చిన సంబందిత లైన్‌ఇన్‌స్పెక్టర్, లైన్‌మెన్, అసిస్టెంట్ లైన్‌మెన్.లకు చెల్లించితే విద్యుత్ మీటరు అమర్చడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈనెల17న జరుగనున్న ప్రజాపాలనలో అర్హులైన వినియోగదారులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. 200యూనిట్ల గృహజ్యోతి పథకాన్ని వినియోగించుకోవాలని పేర్కొన్నారు.

## ఏకేవీఆర్ లో భాషా దినోత్సవం

**కాళోజి జయంతి**

భీమదేవరపల్లి, సెప్టెంబర్ 09, (ప్రభాతవార్త) :




ఏకెవిఆర్ కళాశాలలో తెలుగు భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. సోమవారం రోజున ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన తెలుగు భాష దినోత్సవంతో పాటు కాళోజి నారాయణరావు జయంతి కార్యక్రమంలో అధ్యాపకులు మాట్లాడుతూ వ్యక్తి వికాసానికి మాతృభాష తోడ్పడుతుందని మాతృభాష పై పట్టు సాధిస్తే ఏ ఇతర భాషనైనా సులువుగా పట్టు సాధించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ గుంటి ఓదెలు, సుప్రియ అధ్యాపక బృందం కళాశాల సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి ఉత్సవాలు

ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 9 (ప్రభాతవార్త :




తెలంగాణ వైతాళికుడు, కవి, విమర్శకుడు పద్మ విభూషణ్ కాళోజీ నారాయణరావు జయంతి ఉత్సవాలు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించినట్లు ప్రోగ్రాం అధికారి డా.కె.కవిత తెలిపారు. ఈసందర్భంగా కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డా.జి.మధుశ్రీ మాట్లాడుతూ కాళోజీ నారాయణరావు గొప్ప ప్రజాకవి విమర్శకుడు, తెలంగాణ వైతాళికుడిగా పేరుగాంచారన్నారు. తెలంగాణ భాష ఆయనకు ఎంతో ఇష్టం ఎవరి వాడుక భాషలో వారు రాయలని ఆయన సిద్దాంతం అని, ఆయన నిరాడంబర జీవితం తెలంగాణ ప్రజలకు ఆదర్శం అన్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ ఎ.రవీందర్, డా.కుమారస్వామి, డా.గుగులోతు కవిత, డా.సోమలింగం, రజనీకుమార్, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## మానవత్వమే కాళోజీ కవిత్వం

ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 9 (ప్రభాతవార్త :



యూనివర్శిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో కాళోజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సుంకరి జ్యోతి మాట్లాడుతూ కాళోజీ కవిత్వం నేటి తరానికి ఆదర్శం అని, ప్రశ్నించడమే కాళోజీ కవిత్వం యొక్క లక్ష్యం అని, నడుస్తున్న చరిత్రను కవిత్వంలో నిక్షిప్తంచేసిన ప్రజా కవి కాళోజీ నేటి తరానికి ఆదర్శం అన్నారు. కార్యక్రమంలో డా.కర్రె సదాశివ్, డా.మామిడి లింగయ్య, చింతం ప్రవీణ్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## వ్యవస్థ ఉన్నతికి మానవ వనరులే కీలకం

**-ఆచార్య పెదమళ్ల శ్రీనివాసరావు**

ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 9 (ప్రభాతవార్త :




కేయూ విశ్వవిద్యాలయంలోని ప్రభుత్వ పాలన, మానవ వనరుల విభాగంలో విభాగం అధిపతి ప్రొ.పెదమళ్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సోమవారం మానవ వనరుల ఫైనల్ ఇయర్ విద్యార్థుల వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా విభాగం అధిపతి శ్రీనివాసరావు మాట్లాడుతూ వ్యవస్థ నిర్మాణానికి, పటిష్టతకు, వ్యవస్థ ఉన్నతికి మానవ వనరులే క్రియాశీలక పాత్ర పోషిస్తారని, ప్రస్తుతం మానవ వనరుల విద్యార్థులకు మంచి ఉద్యోగ ఉపాధి అవకాశాలు ఉన్నాయని, వృత్తినైపుణ్యాలను పెంపొందించుకోవడం ద్వారాఉన్నత అవకాశాలను అందిపుచ్చుకోవాలని తెలియచేశారు. ఈసందర్భంగా సీనియర్ ప్రొ.చైర్మన్ బోర్డ్ ఆఫ్ స్టడీస్ ప్రొ.తోపుచర్ల యాదగిరిరావు మాట్లాడుతూ విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానంతో పాటు కమ్యునికేషన్ స్కిల్స్ మెరుగుపర్చుకోవడం ద్వారా మానవ వనరుల రంగంలో ఉన్నత స్థానాలకు ఎదగడానికి దోహదపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో ప్రభుత్వ పాలన విభాగం అధ్యాపకులు డా.వీకటి శ్రీను, డా.బుర్రి ఉమాశంకర్, డా.మోహన్, డా.ప్రవీణ్‌కుమార్, డా.తేజావత్ బాబు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉద్యమ స్ఫూర్తి కాళోజీ

**- కేయూ రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి**

ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 9 (ప్రభాతవార్త :



ఉద్యమ స్ఫూర్తి కాళోజీ అని కేయూ రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి అన్నారు. విశ్వవిద్యాలయ పరిపాలన భవన ప్రాంగణంలో ప్రజాకవి పద్మ విభూషణ్ కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని బోధన బోధనేతర ఉద్యోగులను, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఆయన స్ఫూర్తిని నేటితరం కొనసాగించాలన్నారు. కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు క్యాంపస్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బి.సురేష్‌లాల్, దూరవిద్య కేంద్ర సంచాలకులు ఆచార్య వి.రామచంద్రం, ఆర్ట్స్ విభాగాల డీన్ ఆచార్య ఏటూరు జ్యోతి, డా.బి.దీపాజ్యోతి, డా.మేఘనారావు, ఆడిట్ ఆఫీసర్ లింగంపల్లి రాము, సహాయ రిజిస్ట్రార్ ప్రణయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

నెక్కొండ, సెప్టెంబర్ 9, (ప్రభాతవార్త



ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికైన ఖానాపురం కస్తూర్బాగాంధీ పాఠశాల ప్రిన్సిపాల్ వసుల మేనక, చంద్రుగొండ జడ్జిహైస్ స్కూల్ అసిస్టెంట్ కనకం పున్నంచందర్, నెక్కొండ కేంద్రంలోని ప్రజ్ఞ కోచింగ్ సెంటర్‌లో వరంగల్ జిల్లా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు మాంకాల యాదగిరి ముఖ్య అతిథిగా విచ్చేసి శాలువాతో సన్మానించారు. సృష్టిలో ఉపాధ్యాయులకు ప్రత్యేకమైన గౌరవప్రదమైన విద్యార్థులను ఉన్నతమైన స్థాయిలో తీర్చిదిద్ది అభివృద్ధి చేయడంలో ఉపాధ్యాయుల కృషి చాలా గొప్పదని తల్లిదండ్రులు జన్మనిస్తే ఉపాధ్యాయులు విద్యార్థుల యొక్క జీవిత ఎదుగుదలకు కృషి చేయడం జరుగుతుందని దేశాభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర చాలా గొప్పదన్నారు. ఈ కార్యక్రమంలో డా.ఈదునూరి వెంకటేశ్వర్లు, దళిత సీనియర్ నాయకులు కొంగర సూర్యారావు, ప్రముఖ కవి మందుల పరమాత్మ, ఎమ్మార్పిఎస్ టీఎస్ నెక్కొండ మండల అధ్యక్షులు తడుగుల జనార్దన్, మనుమోతుల మల్లయ్య, కనకం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బాలాజీ టెక్నో స్కూల్లో ఘనంగా తెలంగాణ భాషా దినోత్సవం

నర్సంపేట, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త

బాలాజీ టెక్నో స్కూల్లో తెలంగాణ భాషా దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. కాళోజీ నారాయణరావు ఒక వ్యక్తి కాదు మహాశక్తి అని, తెలుగు మాతృభాస కాని కుటుంబంలో జన్మించిన కాళోజి హనమకొండలో స్థిరపడడం, అచ్చమైన యాసను తన జీవితంలో భాగం చేసుకొని తెలంగాణ మాండలికానికి అపూర్వమైన గౌరవాన్ని తీసుకొచ్చిన వ్యక్తి కాళోజి నారాయణ రావు ఇటువంటి వ్యక్తులు మనకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తారని బాలాజీ టెక్నో స్కూల్ ప్రిన్సిపాల్ పెరుమాండ్ల రాజేంద్రప్రసాద్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. లక్నేపల్లి శివారులోని బాలాజీ టెక్నో స్కూల్లో సోమవారం తెలంగాణ భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా కాళోజి చిత్రపటానికి ప్రిన్సిపల్ మరియు ఉపాధ్యాయుల బృందం పూలమాలవేసి వారి కృషిని స్మరించుకున్నారు. విద్యార్థిని విద్యార్థులు తమ స్వీయ కవితలను వినిపించారు. కాళోజి చిత్రాలను అద్భుతంగా గీసి ప్రదర్శించారు. ఉపన్యాసాలు ఇచ్చారు. తెలుగు భాష గొప్పదనాన్ని వివరించే పాటలు పాడారు. ఈ కార్యక్రమంలో యాకుబ్ రెడ్డి,



రియాజుద్దీన్, క్రాంతి కుమార్, ప్రదీప్, రాజేష్, ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

**నర్సంపేట మున్సిపాలిటీ కార్యాలయంలో...**

నర్సంపేట మున్సిపాలిటీ కార్యాలయంలో కాళోజి నారాయణరావు జయంతి వేడుకలు ఇంచార్జ్ కమిషనర్ ఆధ్వర్యంలో నిర్వహించగా నర్సంపేట మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్ పాల్గొని మాట్లాడుతూ కాలోజి నారాయణరావు నిరంతరం పేద ప్రజల పక్షాన గలమెత్తి అణిజీవితం గుర్రైనా తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేరాలని తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కాంక్ష కోసం పాటుపాడ్డాడని తెలంగాణప్రత్యేక దేశం కావాలని 50 సంవత్సరాల క్రితమే కోరుకున్న మహానీయుడని నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా గలమెత్తిన కలం కదిపిన మహాకవి డాక్టర్ కాలోజి నారాయణ రావు అని కొనియాడారు. వారి జన్మదిన సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ ఏఈ రాజేష్ కుమార్, శానిటరీ ఇన్స్పెక్టర్ నాగరాజు, ఆర్ఐ జూలూరు కావ్య, అకౌంటెంట్ రజిని, సీనియర్ అసిస్టెంట్ కొట్టే భారతి, మేనేజర్ ఎర్రం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

**చెన్నారావుపేటలో....**

మండల కేంద్రంలోని సిద్దార్థ హైస్కూల్లో ప్రజా కవి కాళోజి నారాయణ రావు 110వ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్దార్థ విద్యాసంస్థల చైర్మన్ కంది గోపాల్ రెడ్డి కాళోజి నారాయణ రావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజా కవిగా పౌర హక్కుల ఉద్యమ నేతగా సమాజానికి నిత్యం చైతన్య పరిచిన మహోన్నతమైన వ్యక్తి కాళోజి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిద్దార్థ హెచ్ఎం అండెం కరుణాకర్ రెడ్డి, జక్కుల జగదీశ్వర్, మేడి రమేష్ గౌడ్, ఆలుగోజూ వీరాచారి, నవీన్, శ్రీనివాసు, విష్ణు, జున్నుతుల కవిత, రజిత, పద్మ, దివ్య, జ్యోతి, స్రవంతి, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు బాషా దినోత్సవం

నర్సంపేట, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త



నర్సంపేట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు బాషా దినోత్సవం కాళోజి నారాయణరావు జయంతి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కాళోజి నారాయణరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రొ.మల్లం నవీన్ మాట్లాడుతూ తన అధ్యక్షోపన్యాసంలో ఇతర బాషల వెక్కిరింతల నుండి తెలంగాణ బాష ఆత్మగౌరవ రక్షణఖు, తెలంగాణ సంస్కృతీ మన్ననకు, అన్యాయానికి గురైన వాళ్లకు, గొంతులేని వాళ్లకు గొంతు నిచ్చి, కాళోజి చేసిన వెలకట్టలేని నిరంతర కృషికి గుర్తింపుగా నేడు మనం ఈ రోజును జ్ఞాపకం చేసుకుంటున్నామన్నారు. కాళోజీ ఒక ప్రశ్నించే గొంతు, తిరుగుబాటు బావుటా, నేటి విద్యార్థులు కాళోజి జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని సామాజిక దురాగతాలపైన పోరాడాలన్నారు ఈ కార్యక్రమంలో తెలుగు విభాగపు అధ్యాపకులు ఎన్.రజిత, భౌతిక శాస్త్ర అధ్యాపకులు బైరి సత్యనారాయణ, ఆంగ్ల అధ్యాపకులు ఎం.ఎం.కె రహీముద్దీన్, హిందీ అధ్యాపకులు డా.గాయత్రిలు పాల్గొన్నారు.

**నల్లబెల్లిలో....**

తెలంగాణ గుండె చప్పుడు ప్రజాకవి రచయిత కాళోజి నారాయణరావు జయంతి ఉత్సవాలను మండలంలోని అన్ని గ్రామాలలో ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల్లో సోమవారం నిర్వహించారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ముప్పు కృష్ణ, ఎంపిడివో కార్యాలయంలో ఎంపిడివో నర్సింహమూర్తి వివిధ పాఠశాలల్లోని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వివిధ సంఘాలలోని సంఘాల నాయకులు, వివిధ పార్టీలలోని మండల పార్టీ అధ్యక్షులు గ్రామ పార్టీల అధ్యక్షులు నారాయణరావు చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళ్లర్పించారు. మొత్తంగా మండలంలోని అన్ని గ్రామాల్లో కాళోజి నారాయణరావు జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.

**దుగ్గొండిలో....**

ప్రజాకవి కాళోజి నారాయణరావు సేవలు ఎప్పుడు మరిచిపోమని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎలగొండ రామస్వామికాళిదాస్ అన్నారు. మండలంలోని మహ్మదాపురం హైస్కూల్, దుగ్గొండి హైస్కూల్లో సోమవారం తెలంగాణ బాషాదినోత్సవం ప్రజాకవి కాళోజి నారాయణరావు జయంతి వేడుకల సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాళోజి నారాయణరావు తెలంగాణ బాష అంటే ఆయనకు ఎంతో ఇష్టమన్నారు. కాళోజి గొప్పతనాన్ని వివరించారు. కాగా పీఈటీ సీహెచ్ రాందాస్ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు టిపియూఎస్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో అందజేశారు. అనంతరం ఉపాధ్యాయున్ని శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. కాగా కాళోజి నారాయణరావు జయంతి వేడుకల సందర్భంగా తెలుగు ఉపాధ్యాయుడు తెలంగాణ బాషా దినోత్సవం సందర్భంగా మన్నెం బాబు తన కళంతో చిత్రపటాన్ని బోర్డుపై వేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్, ఊర్మిళ మురళీధర్, మహేష్, సంధ్యారాణి, సుశీల, అజీజ్, రజిని, జుమ్మిలాల్, కిరణ్‌కుమార్, నిజామోద్దిన్, ఐలయ్యలు పాల్గొన్నారు.

# 10వ వార్డులో మూడవరోజు విఘ్నేశ్వరుని పూజా కార్యక్రమం

నర్సంపేట, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త



నర్సంపేట నియోజకవర్గం మున్సిపాలిటీ పరిధిలో గల 10వ వార్డులోని పోచమ్మ ఆలయంలో విఘ్నేశ్వరుని పూజా కార్యక్రమం మూడవరోజు అత్యంత వైభవంగా జరిగింది. సోమవారం శివుడికి ఇష్టమైనటువంటి రోజు అయినందున గణపతి పూజ మారేడు బిల్వ దళం మాలలతో తన తండ్రికి ఇష్టమైనటువంటి సోమవారం రోజున ఈశ్వరుడికి అర్చన ఏ విధంగా గావిస్తామో అదేవిధంగా తన కుమారుడైనటువంటి గణపతికి మారేడు దళాలతో బిల్వ మాలలతో స్వామికి అర్చనలు పూజలు గావించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్ పోచమ్మ యూత్ గణేష్ ఉత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో వేద పండితులు నిశాంత్ శర్మ అయ్యగారిచే జరిపించారు. కౌన్సిలర్ మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గం వార్డులోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో పాడిపంటలతో సుఖసంతోషాలతో వుండాలని కోరుకున్నారు. కళ్యాణి సతీష్ దంపతులు నాగిశెట్టి ప్రణీత ప్రవీణ్ దంపతులు రావిల్ల ప్రభాకర్ పద్మజ దంపతులు ఎదురబోయిన మౌనిక నవీన్ దంపతులు కంప సునీత సమ్మయ్య దంపతులు అదర్ సండె రమరాజు దంపతులు రాళ్ల బండి రాజేందర్ కుటుంబ సభ్యులు వార్డులోని ప్రజలు మహిళలు పిల్లలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# యువజన కాంగ్రెస్ ఎన్నికలను విజయవంతం చేయాలి

నల్లబెల్లి, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త

రాభోయే యువజన కాంగ్రెస్ ఎన్నికలలో యువత అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఎన్ఎస్‌యుఐ నియోజకవర్గ అధ్యక్షులు బేతి భరత్ పేర్కొన్నారు. యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో భాగంగా సోమవారం రామతీర్థం రుద్రగూడెం గ్రామంలో విత్ ఐవైసి యాప్ ద్వారా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆ సంఘం మండల అధ్యక్షుడు పురుషోత్తమ సురేష్ అధ్యక్షతన నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న భరత్ మాట్లాడుతూ నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశానుసారం ఈ యువజన కాంగ్రెస్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మండలంలోని గ్రామ గ్రామాన చేపట్టినట్లు ఆయన తెలిపారు. అనంతరం ఓటింగ్ విధానంపై అవగాహన కల్పించి ప్రచారం నిర్వహించడం జరిగిందన్నారు. గ్రామ పార్టీ అధ్యక్షులు అజ్మీర తిరుపతి, క్లస్టర్ ఇంచార్జి మామిండ్ల రాజిరెడ్డి, శవకోటి, గడ్డల సురేష్, సందీప్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో నాణ్యమైన వైద్యం

దుగ్గొండి, సెప్టెంబర్ 9, ప్రభాతవా



ప్రభుత్వ ఆసుపత్రిలో నాణ్యమైన వైద్యం అందేవిధంగా చేస్తామని ప్రాథమిక వైద్యాధికారి కిరణ్‌రాజ్ అన్నారు. మండల కేంద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం గర్భిణీ స్త్రీలకు వైద్య పరీక్షలు చేశారు. బీపీ, షుగర్, రక్తపూత పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులు పడకుండా దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకుంటే జన్మనిచ్చే శిశువులు ఆరోగ్యవంతంగా ఉంటారన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయితే ఉచిత వైద్యం, రవాణా సౌకర్యం, పారితోషికం మందులు అందుతాయన్నారు. గ్రామాల్లో వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి అనునిత్యం సేవలందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీజనల్ వ్యాదులపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. సిహెచ్‌వో సలోమి, హెచ్ఈవో సాంబయ్య, పిహెచ్ఎన్ మనోజ, సూపర్‌వైజర్ సంధ్యారాణి, స్టాఫ్ నర్సు సబిత, మంజుల, ఏఎన్ఎంలు, బుజ్జమ్మ, సరస్వతి, రజిత, ఆశాలు పాల్గొన్నారు. కాగా మండలంలోని వెంకటాపురం గ్రామంలో మంగళవారం వరంగల్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నర్సంపేట మెడికల్ కళాశాల ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం ఉంటుందని డాక్టర్ కిరణ్ రాజ్ అన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు అధిక సంఖ్యలో తరళిరావాలన్నారు. అన్ని రకాల వ్యాదుల స్పెషల్ వైద్యాధికారుల బృందం వస్తారన్నారు. వారి సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.


# పౌష్టికాహారమే బాలలకు బలం

నల్లబెల్లి, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త

బాల్యం నుండి పౌష్టికాహారంతో పాటు రకరకాల పండ్లను ఆహారంగా తీసుకుంటేనే బాలబాలికలకు సంపూర్ణ బలం చేకూరి మేదోసంపత్తి పెరుగుతుందని రాబిన్‌హుడ్ ఆర్మీ స్వచ్ఛంద సంస్థ సభ్యుడు అనుముల నితీష్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సోమవారం విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవీందర్ ఆధ్వర్యంలో ప్రతి వారం నిర్వహిస్తున్న పౌష్టికాహారంతో పాటు బిస్కెట్లు పండ్ల పంపిణి కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నితీష్ మాట్లాడుతూ నేటి బాలబాలికలే రేపటి భావిభారత పౌరులని అలాంటి బాలబాలికలు బాల్యం నుండి పౌష్టికాహారం తీసుకుంటనే ఇటు చదువుల్లో, అటు క్రీడల్లో రాణిస్తారని ఆయన గుర్తు చేశారు. అనంతరం పండ్ల పంపిణి కార్యక్రమం చేపట్టారు. ఉపాధ్యాయులు బద్రీనాథ్, శోభారాణి, రాబిన్‌హుడ్ ఆర్మీ సేవా సంస్థ సభ్యులు రాజేష్, రవి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# భౌతిక శాస్త్రంలో పీహెచ్‌డి పొందిన తోటకూరి రాంబాబు

దుగ్గొండి, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త



మండలంలోని తిమ్మంపేట గ్రామానికి చెందిన తోటకూరి రాంబాబు భౌతిక శాస్త్రంలో పీహెచ్‌డీ పొందాడన్నారు. మండల కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ ఉస్మానియా విశ్వవిద్యాలయంలో భౌతికశాస్త్ర విభాగం నుండి యాంటీ బ్యాక్టీరియల్ అయస్కాంత కార్బన్‌డైక్సైడ్‌ను బందించుట అరుదైన మూలకాలైన డిస్ప్రోసియం, సమోరియంలను మెగ్నిషియం పెరైటోలో సంయోగం చెందిన నానో పదార్థాలు అనే అంశంపై పరిశోదన పత్రాలను ప్రొఫేసర్ వినతానియల్ మార్గదర్శనంలో సమర్పించి పీహెచ్‌డి పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భౌతిక శాస్త్రంలో పీహెచ్‌డి పొందడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. తోటి మిత్రులు, బందువులు, గ్రామస్తులు అభినందనలు తెలిపారు.